తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

19-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 291 పేజీలు: 10+4 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు 5లో

రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన గెహ్లోత్



సోమవారం రియోడిజెనీరోలో జరిగిన జి-20 సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ ప్రభృతులు

# పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

## జి-20 ప్రారంభ సదస్సులో ప్రధాని మోడీ

**రియోడిజెనీరో, నవంబరు 18:** పేదరికం, ఆకలిదప్పులనుంచి ప్రజలను విముక్తిచేసే కార్యాచరణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జి20 దేశాలకు ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. >>2

# ఏడు కీలక బిల్లులు ఆమోదం

## 'స్థానిక' పోటీకి సంతానం నిబంధన ఇకలేదు..

## ఆరోగ్యవర్సిటీ, పంచాయితీరాజ్ సవరణ, లాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లులు ఆమోదం

## మెడికల్ ప్రాక్టీషనర్ల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించిన అసెంబ్లీ



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టారు,వీటిని అసెంబ్లీ నిశితంగా చర్చించి ఆమోదించారు.అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ వార్షిక ఆడిట్ రిపోర్ట్స్, 2017-18, 2018-19, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ. ప్రవేశ పెట్టారు. డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎంఎల్ఏలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.తీసుకు వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ.. ఓటింగ్ నిర్వహించాలనుకున్నారు.అయితే సభ బిల్లును ఆమోదించింది.

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తరపున పంచాయితీరాజ్ డిమాండ్‌కింద 11,846.92 కోట్ల గ్రాంట్, గ్రామీణాభివృద్ధి గ్రాంట్ కింద 7949.87కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్స్ సభలో ప్రవేశపెట్టా

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్.. నైపుణ్యాభివృద్ధి,శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్.. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద500.51 కోట్ల గ్రాంట్ పెట్టపెట్టారు. **ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్.** వైద్యం ఆరోగ్యం కింద 18421.04 కోట్ల గ్రాంట్. **ఎస్సీసంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి..** సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్ **స్త్రీ.శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి** మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్.. ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్.. లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ **ఎన్ఎండీ ఫరూఖ్** మైనారిటీల సంక్షేమం కింద 2808.75 కోట్ల గ్రాంట్.. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ 1227 కోట్లు గ్రాంట్ సభ ముందు పెట్టారు, శాసనసభలో ముందుగా ప్రశ్నోత్తరాలు. అనుసరణగా జీరో అవర్ జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున ఏపీ పంచాయతీరాజ్ సవరణ 2024 బిల్లు ప్రవేశ పెట్టారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఏపీ మునిసిపల్ లా సవరణబిల్లు 2024 ప్రవేశ పెట్టారు,వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సవరణ బిల్లు 2024, ఏపీ ఆయుర్వేదిక్, హోమియోపతిక్ మెడికల్ >>2

# 3గంటలలోపే వెంకన్న దర్శనం!

## శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుతో అమలు

## టిటిడి ఉద్యోగుల బ్రహ్మోత్సవ బహుమానం పెంపు

## అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్, లేదా ప్రభుత్వశాఖలకు బదిలీ

## టిటిడి బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు



**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు సర్వదర్శనంలో రెండు, మూడు గంటల్లోపే దర్శనభాగ్యం కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశంలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్దంచేసేందుకు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి, నివేదిక ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు చూస్తామని వెల్లడించింది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు. ఉద్యోగులను వీఆర్ఎస్‌లో పంపడమా లేక ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయించారు. శ్రీవారిని దగ్గరగా దర్శించుకునే అవకాశం ఉన్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పు చేసి ప్రత్యామ్నాయంగా అదేవిధానంలో భక్తులకు దర్శనం కల్పించడం >>2

# కేబినెట్ భేటీ వాయిదా

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. సీఎం సోదరుడు నారా రామ్మూర్తి రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహానికి కుటుంబసభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం సాయంత్రంవరకు సీఎం అక్కడే ఉంటారు. ఈకారణంగా మంత్రివర్గ సమావేశాన్ని వాయిదావేశారు.ఈ సమావేశం ఈ నెల 20వ తేదీసాయంత్రం 4 గంటలకు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది.

# ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తు రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నిర్దిష్ట కాలవ్యవధితో ప్రణాళికలు రూపొందించి విద్యుత్తు రంగంతో పాటు రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచుతామన్నారు.ఎక్స్ వేదిక సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ట్విట్‌లో ప్రజలకు పలు విషయాలు వెల్లడించారు.రాష్ట్రాభ్యున్నతి కోసం అసెంబ్లీలో ఏడు కీలక బిల్లులు పెట్టి ఆమోదం పొందామన్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది. ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు >>2






సోమవారం టిటిడి బోర్డు తొలి సమావేశ దృశ్యం

# 3గంటలలోపే వెంకన్న దర్శనం!

>>తొజాటు ఆదాయవనరులను ఇబ్బంది లేకుండా నేరుగా నిధులు టిటిడికి జమఅయ్యేలా చూడనున్నారు. రోజువారీగా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల కోటా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీలతోపాటు వివిధ రాష్ట్రాల పర్యాటకశాఖలకు ఇచ్చే 4వేలస్పెషల్ దర్శన టిక్కెట్ల కోటాను పూర్తిగా రద్దుచేయాలని నిర్ణయించారు. టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశం సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా ఎనిమిదిగంటలపాటు జరిగింది. టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తీసుకున్న నిర్ణయాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ముఖ్యంగా 2019వ సంవత్సరం నుండి ప్రస్తుతం కొనసాగుతున్న శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేసి ప్రత్యామ్నాయంగా మరో విధానంలో ఇదే దర్శనాలు అమలుచేయాలని, నిధులను నేరుగా టిటిడిలో జమఅయ్యేలా చూడాలని నిర్ణయించారు. తిరుమలకొండకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా వడ్డిస్తున్న అన్నప్రసాదాల మెనూలో అదనంగా కొత్త ఆహారపదార్థాన్ని చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో గోగర్భం డ్యామ్ వద్ద విశాఖ శారదాపీఠానికి చెందిన మఠం నిర్మాణంలో అవకతవకలు, అక్రమాలు జరిగినట్లు టిటిడి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా భవనం లీజును రద్దుచేయాలని తీర్మానించారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అంకితభావసేవలందించిన ఉద్యోగులకు ఇచ్చే బ్రహ్మోత్సవ బహుమానాన్ని 10శాతం పెంచాలని నిర్ణయించారు. తద్వారా శాశ్వత ఉద్యోగులకు 15,400 రూపాయలు, కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 7,535 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించేందుకు ఆమోదించారు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి సంబంధించిన కానుకల డిపాజిట్లను ప్రైవేట్ బ్యాంకుల్లో నుండి వెనక్కుతీసుకుని ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిర్ణయించారు. ఈ అంశంపై వచ్చే సమావేశంలో మరింత కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఇక తిరుమలలో రాజకీయాలు మాట్లాడేవారిని, ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. తిరుపతి అలిపిరి వద్ద పర్యాటక కార్పొరేషన్ ద్వారా దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని వెనక్కుతీసుకుని టిటిడికి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు. తిరుమలలోని డంపింగ్‌యార్డులో ఉన్న చెత్తను మూడు నెలల్లోపే తరలించాలని నిర్ణయం. తిరుపతిలోని శ్రీనివాససేతు వారధికి గరుడవారధిగా పేరు మార్చడానికి నిర్ణయం తీసుకున్నారు.తిరుపతి అలిపిరి మార్గంలో ముంతాజ్ హోటల్‌కు గత ప్రభుత్వం ఇచ్చినలీజును రద్దుచేస్తున్నట్లు ఛైర్మన్ నాయుడు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ధర్మకర్తలమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఎక్స్ ఖాతాలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావోద్వేగంతో పోస్ట్ చేశారు. పాకిస్థాన్‌లో హిందూ సోదరీమణులు ఇలాంటి దారుణాలకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి ఇలాంటి వార్తలు చూసిన ప్రతిసారీ నాకు చాలా బాధ కలుగుతుందన్నారు. హేమ, వెంటిల ఆత్మహత్యల ఘటన నన్ను కలచి వేసింది" అని పవన్ కల్యాణ్ భావోద్వేగం వ్యక్తం చేశారు.

# ఏడు కీలక బిల్లులు ఆమోదం

>>ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు 2024, ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు 2024, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లు 2024, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెం నాయుడు ఏపీ కోఆపరేటివ్ సొసైటీస్ సవరణ బిల్లు 2024 బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అదే విధంగా అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 201718, 201819, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎమ్మెల్యేలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి తీసుకుని వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ చేపట్టనున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ డిమాండ్ కింద 11,846.92 కోట్ల గ్రాంట్ గ్రామీణాభివృద్ధి డిమాండ్ కింద 7949.87 కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్ చర్చ జరిగింది.

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్, నైపుణ్యా భివృద్ధి, శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద 500.51 కోట్ల గ్రాంట్, మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్యం ఆరోగ్యం కింద 18421.04కోట్ల గ్రాంట్, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్, ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్, లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ ఎన్.ఎండి.ఫరూఖ్ మైనారిటీల సంక్షేమం కింద రూ.2808.75 కోట్ల గ్రాంట్, అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ రూ.1227 కోట్లు గ్రాంట్ పై చర్చ చేపట్టారు.మొత్తం నేటి ఉదయం పలు బిల్లుపై చర్చ జరిగింది.కీలంశాలపై సభలో చర్చ జరిగింది.సభలో జీరో అవర్ లో బీజెపీ ఎం.ఎల్.ఏ విష్ణుకుమార్ రాజు " జగన్ అవినీతిపై ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు" చేయాలని డిమాండ్ చేసారు.ఆ సమయంలో సభాపతి స్థానంలో కనుమూరి రామకృష్ణరాజు ఉన్నారు.లంచ్‌బ్రేక్ అనంతరం సభలో కొద్ది సేపు ఆయా అంశాలపై చర్చ జరిగింది. నేటికి శాసనసభను వాయిదా స్పీకర్ అయ్యన్న పాత్రుడు వేసారు. ఏపీలో నేటిఅసెంబ్లీ సమావేశాలను స్పీకర్ అయ్యన్న హుందాగా నడిపించారు. ప్రశ్నోత్తరాలు,జీరో అవర్లలో ఆయన ఎంఎల్ఏలు,మంత్రులను సున్నితంగా మందలిస్తూ సభ కొనసాగించారు.

# పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

>>బ్రెజిల్ రాజధాని రియోడిజెనీరోలో జరిగిన జి20 అగ్రదేశాల సమావేశంలో పాల్గొన్న ప్రధానిమోడీ ప్రారంభోపన్యాసంచేసారు. ఈ ఏడాదిజి20 అధ్యక్ష దేశం ఒకే పుడమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు అన్న నినాదంతో సదస్సును నిర్వహిస్తోంది. వేదికపై ఇతర అగ్రరాజ్యాధినేతలతో కలిసి పాల్గొన్న మోడీ మాట్లాడుతూ భారత్‌లోపేదరిక నిర్మూలనకు చేపట్టిన కార్యాచరణను వివరించారు. గడచిన పదేళ్లలో భారత్‌లో 25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తిపొందారని అన్నారు. 80 కోట్లమందికి ఉచిత ఆహారధాన్యాలను పంపిణీచేస్తున్నామని భారత్ ఆహారభద్రతకు అత్యధికప్రాధాననయతనిస్తోందని పేర్కొన్నారు. ప్రాథమిక అవసరాలనుంచి భవిష్యత్తువైపునకు దూసుకుపోయే విధంగా అమలుచేసిన కార్యాచరణకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత అభివృద్ధికి భారత్ ఇతోధిక కృషిచేస్తోందన్నారు. కేవలం భారత్‌కే పరిమితం కాకుండా ఆఫ్రికా ఖండంలోని మరికొన్ని దేశాలకు కూడా ఆహారభద్రతను పటిష్టంచేసే కార్యాచరణను వర్తింపచేసామన్నారు. బ్రెజిల్ ఈసందర్భంగా సదస్సునుంచే ప్రపంచ వ్యాప్తంగా పేదరికం, ఆకలిదప్పులకు వ్యతిరేకంగా గ్లోబల్ అలయెన్స్ ఏర్పాటుకు ముందుకురావడం ముదావహమని అన్నారు. ప్రస్తుతం దక్షిణాదిప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువులు సంక్షోభాలను ఎదుర్కొంటున్నదని ప్రస్తుతభౌగోళిక వివాదాలే ఇందుకు దోహదంచేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. దక్షిణాదిదేశాల మౌలికకీలక అవసరాలకు ముందు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అంతకుముందు జి20 సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోడీకి బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా నేతృత్వంలో ఘనస్వాగతం పలికారు. ప్రధానిమోడీని ఆలింగనంచేసుకుని భుజంపై చేయివేసి మరీ లులాడిసిల్వా అభినందనలు తెలిపారు. బ్రెజిల్, దక్షిణాఫ్రికాతోపాటుభారత్ జి20 ట్రోయికాలోభాగం. మంగళవారం జరిగే శిఖరాగ్రసమావేశానికి హాజరయ్యే నాయకుల్లో ప్రధానిమోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్;యుస్ అధ్యక్షుడు జోబైడెన్‌లు కూడా ఉన్నారు. శిఖరాగ్రసమావేశంలో ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై భారత్ వైఖరిని మోడీ ఈ వేదికపైనుంచి స్పష్టంచేస్తారన్నది అంచనా.

# గిరిజన సంక్షేమానికి భారీగా నిధులు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనుల ప్రయోజనాల కోసం ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.గిరిజన శివారు ప్రాంతాలకు రవాణా సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తుంది.భారీగా నిధులు కేటాయించి ప్రతిపైసా వ్యయం చేసేందుకు కార్యాచరణ చేపటిన్టంది.తాజా బడ్జెట్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.73 02 కోట్లు కేటాయించింది.వీటిని ఐదు నెలల్లో వ్యయం చేసి అభివృద్ధికి బీజం వేయాలని భావిస్తోంది.. ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలు అరకొరగానే ఉన్నాయి. ఇక గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం సంగతి చెప్పనక్కర్లేదు. వారికి గిరిజనులకు కనీస సౌకర్యాల కల్పన దశాబ్దాల తరబడి సాకారం కావడం లేదు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు. బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయింపుల పేరుతో చూపించినప్పటికీ ఆ నిధులు వారి కోసం కాకుండా ఇతర పథకాలకు మళ్లించడంతో అభివృద్ధి ఫలాలు వీరికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ఇప్పటికీ అనేక గిరిజన తండాలు రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలకు నోచుకోలేదు. రాష్ట్రంలో నేటికీ రోడ్డు సౌకర్యం లేని గిరిజన ఆవాసాలు 2,162 ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. దీంతో రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఆయా తండాల గిరిజనులు తమ అవసరాల కోసం నిత్యం మైళ్ల కొద్దీ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుంది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన సారస్ ఆజీవికా మేళా ఎగ్జిబిషన్‌ను సందర్శించిన కేంద్రమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్

# ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

>>శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. 1995లో సీఎం అవ్వకముందు యేడాది పాటు ఆర్థిక శాఖా మంత్రిగా చేశాను. ఆనాడు కూడా ఇప్పుడున్న పరిస్థితులు లేవు. నాడు కూడా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. సవాల్ గా తీసుకుని పాలన కొత్తపుంతలు తొక్కించాం. 1995 నాటి పాలన ఒక మోడల్. కష్టాల నుండి బయటకు తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి గట్టి పునాది వేసి ముందుకెళ్లాం. 2014లో విభజన జరిగిన తీరు మనమంతా చూశాం. రాష్ట్రానికి ఆదాయం లేదు, కనీసం పెన్షన్లు, జీతాలు వస్తాయా అని భయపడిన రోజులు ఉన్నాయి. 2014లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ప్రజల సహకారంతో, అనుభవంతో సమర్ధవంతంగా పని చేశాం. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. విభజనతో రాజధాని లేని పరిస్థితి ఏర్పడింది. 33 వేల ఎకరాలను 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 72 శాతం మేర పోలవరాన్ని పూర్తి చేశాం.టీడీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చి ఉంటే 2021 నాటికే పూర్తయ్యేది. 13.5 శాతం గ్రోత్ రేట్ సాధించాం. పెట్టుబడులు, పథకాలు, పాలసీలతో దేశ దృష్టిని ఆకర్షించాం. కానీ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విధ్వంసం చేశారు. ఆ విధ్వంస పరిస్థితులు అర్థం చేసుకోవడానికే నాలుగైదు నెలల సమయం పట్టింది. కనీసం ఒక్క శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేయకపోవడమే కాకుండా కాగ్ కు కూడా లెక్కలు ఇవ్వలేదు. ఆడిటింగ్ చేయించకుండా ఇష్టానుసారంగా చేశారు. రాష్ట్రంలో విభజన వల్ల జరిగిన నష్టంకంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ జరిగింది. విధ్వంసం, అరాచకాలు, అసమర్థ, చీకటి పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లేలా చేశారు. రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసి ప్రజల పక్షాన నిలబడ్డాం. విద్యుత్ రంగంలో రూ.1.29లక్షల కోట్ల నష్టంప్రభుత్వ టెర్రరిజంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని పరిశ్రమలు తరలిపోయాయి. సోలార్, విండ్ తో చేసుకున్న రూ.1.29 వేల కోట్లు విద్యుత్ రంగంలో నష్టం వచ్చిందిఒప్పందాల ప్రకారం విద్యుత్ తీసుకోలేదు...కోర్టు తీర్పుతో రూ.9 వేల కోట్లు అప్పనంగా ఇవ్వాల్సి వచ్చింది. రూ.7.91 పైసలు పెట్టి బయట మార్కెట్ లో విద్యుత్ కొన్నారు. తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారు. 40 లక్షల మంది భవన నిర్మాన కార్మికులు ఆధారపడిన ఇసుకను దోచుకున్నారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోచుకున్నారు. ఇక మద్యం పాలసీ అయితే ఇప్పటికీ అర్థం కావడం లేదు. మద్యం తయారు చేసే కంపెనీలను బెదిరించి బలవంతంగా లాక్కుని సొంత బ్రాండ్లు తయారు చేశారు. వాళ్లే తయారు చేయడం, షాపులకు పంపిణీ చేయడం, అమ్మకం కూడా వాళ్లే చేశారు. ఆన్ లైన్ నగదు విధానం లేకుండా చేశారు. తాడేపల్లి ప్యాలెస్ కు కలెక్షన్ సొమ్ము వచ్చేది. మొన్నటిదకా రాష్ట్రంలో సైకో బ్రాండ్స్ దొరికేవి...కానీ ఇప్పుడు ప్రపంచంలోని అన్ని బ్రాండ్లు లభిస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీశారు. శాంతి భద్రతలు ఇలా కూడా చేశారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా పోలీస్ వ్యవస్థను ఉపయోగించారు. ఆస్తులను ధ్వంసం చేశారు. తోటలు నరికేశారు..భూములు కబ్జా చేశారు. భూములను 22ఏకింద మార్చి వారి పేరుపై మార్చుకోగానే తొలగిస్తారు. కరోనా రాకుండా ఉండేందుకు డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే వేధించి పిచ్చివాడిని చేసి నడిరోడ్డుపై పడేసి చనిపోయేలా చేశారని చంద్రబాబు పేర్కొన్నారు.

# వైద్యసేవల నిర్వీర్యంపై విచారణ: మంత్రి సత్యకుమార్ యాదవ్

## ప్రశ్నోత్తరాల సమయంలో సోమిరెడ్డికి బదులిచ్చిన మంత్రి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:**గత ప్రభుత్వం వైద్యసేవలను నిర్వీర్యం చేసిందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు.ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తామని ఆయన శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి తెలిపారు.108 మాటున అరబిందో భారీ అక్ర మాలకు పాల్పడిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో ఆధారాలు బయటపెట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దాదాపు 18 లక్షల మందికి అంబులెన్సు అత్యవసర సేవలు అందించలేకపోయాయని మండిపడ్డారు. 34లక్షల మందికి గాను 17.8 లక్షల మందికి గోల్డెన్ అవర్ రీచ్ కాలేకపోయాయని ఆడిట్ జనరల్ తప్పుపట్టిందన్నారు. 61 శాతం అంబులెన్సులో సెలైన్ల కొరత ఉండటంతో పాటు ఫస్ట్ ఎయిడ్ కొరత ఉన్నట్లు కాగ్ నిర్ధారించిందని గుర్తుచేశారు.విజయసాయి రెడ్డి అల్లుడుకి చెందిన అరబిందోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం విజయసాయి రెడ్డి బంధువుగా ఉండి గత ప్రభుత్వ హయాంలో టెండరు పొందిన అరబిందో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.ఈ వ్యవహారంపై విచారణ చేయాల్సిందిగా అటు సీనియర్ శాసనసభ్యులు ధూళిపాళ నరేంద్ర, బుచ్చయ్య చౌదరి కూడా డిమాండ్ చేశారు. 336 పాత వాహనాలనే వినియోగించి ప్రభుత్వ సొమ్మును కాజేశారని సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రహదారి ప్రమాదాలు, ట్రామా పరిస్థితుల్లోనూ అంబులెన్సులు సరైన సమయానికి వచ్చిన పరిస్థితి లేదని అన్నారు. 2021లో 7.84 లక్షల కేసులు నమోదు అయితే కేవలం అంబులెన్సులు 2.4 లక్షల కేసులు మాత్రమే నిర్వహించినట్టు తేలిందన్నారు. కేవలం దోపిడికీ మాత్రమే అంబులెన్సులను అరబిందో వాడుకుందని సభ్యులు ఆరోపించారు. సభ్యులు చేసిన ఆరోపణలు నిజమేనని మంత్రి సమాధానమిచ్చారు. ఇప్పటి వరకు అరబిందోకు 600కోట్ల చెల్లింపులు జరిగాయని, మరో 800కోట్లు పైచిలుకు చెల్లింపులు చేయాల్సి ఉందని వెల్లడించారు.అయితే నిర్వహణా లోపంపై అరబిందోకి నోటీసులు జారీ చేసినట్టు మంత్రి తెలిపారు.

**వారం - వర్జ్యం**

తేది : 19-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తికమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చవితి సా.5.29
ఆరుద్ర మ.2.55
వర్జ్యం : రా.2.52-4.28
దు.ఉ.8.37-9.22, 2)రా.10.10-10.55
శుభసమయం:ఉ.7.30-8.15, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

**వార్తాఫలం**

**మేషం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఉద్యోగులు కొత్త హోదాలు పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మిథునం:** పనులలో పొరపాటు దొర్లినా కొంత వరకు సర్దుబాటుకాగలవు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** కొత్త పెట్టుబడులకు అనుకూలమైన సమయం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సన్నిహితులతో కొత్తకార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు అందుకుంటారు.

**తుల :** విమర్శించిన వారే పొగడ్తలలో ముంచెత్తడం వారి ప్రత్యేకత. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలపై దృష్టి సాగిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

**ధనుస్సు:** ఎప్పుడో దూరమైన బంధువులు మళ్ళీ చెరువకాగలరు. తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు.

**మకరం:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకాలు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు.

**మీనం :** అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇక నిశ్చింతగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ నాయకులకు ఆ బాధ తప్పింది, నిశ్చితంగా స్ధానిక సంస్ధల ఎన్నికల్లో పోటీకి దిగవచ్చు,ఇంత మంది పిల్లలే ఉండాలనే నిబంధన లేదు. ఇకపై ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలున్నా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంటుంది. దీనికి సంబంధించి గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును నాలుగు రోజుల క్రితమే మంత్రి నారాయణ సభలో ప్రవేశపెట్టారు..తాజాగా సోమవారం బిల్లు ఆమోదం కోసం మంత్రి నారాయణ ప్రతిపాదించిన తర్వాత ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదం పొందింది.

# రామ్‌గోపాల్ వర్మకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి :** అరెస్టు నుంచితనకు రక్షణ కల్పించాలన్న సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అభ్యర్థనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. అరెస్టుపై ఆందోళన ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని స్పష్టం చేసింది. పోలీసుల విచారణకు మరికొంత సమయమివ్వాలని ఆర్జీవీ విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించి ఉన్నత న్యాయస్థానం అభ్యర్థన పోలీసుల ముందు చేసుకోవాలని కోర్టు ముందు కాదని వ్యాఖ్యానించింది. గతంలో వ్యూహం సినిమా విడుదల సమయంలో చంద్రబాబు పవన్ వ్యక్తిత్వాలను కించపరిచేలా ఆర్జీవీ పోస్టులు పెట్టారు. దీనిపై తెదేపా మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలని వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది.

# పోసాని కృష్ణ మురళిపై ఎపి సీఐడీ కేసు

**విజయవాడ నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి :** సినీనటుడు పోసాని కృష్ణమురళి పై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. సెప్టెంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పై పోసాని అసత్య ప్రచారం అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వంశీకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు సీఎం వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయన్నారు. వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా మాట్లాడిన పోసానిపై చర్యలు తీసుకోవాలని సీఐడీని కోరారు. దీంతో అధికారులు పోసాని కృష్ణ మురళిపై కేసు నమోద చేశారు.

# విజయవాడ కృష్ణా తీరంలో ఆధ్యాత్మిక శోభ..

**విజయవాడ నవంబరు18 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక సోమవరం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ఆలయాల్లో సందడి నెలకొంది. భక్తుల వేకువజాము నుంచే దర్శనాలకు తరలివచ్చారు శ్రీశైలం , విజయవాడ, రాజమహేంద్రవరం , వేములవాడ, భద్రాచలం ప్రాంతాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. కృష్ణా, గోదావరి నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు చేశారు. అనంతరం నదుల్లో దీపాలు వదిలారు. ఆ తర్వాత పరమేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడ లోని కృష్ణా తీరానికి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో అక్కడ ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 18/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 555271
2nd Prize Rs.7000/- 32381
3rd Prize Rs.3500/-
05127 05987 07094 27083 39852
55912 63025 79796 96769 97075
4th Prize Rs.200/-
1277 1662 1809 2420 3284
3469 7234 8828 9185 9593
5th Prize Rs.100/-
1364 1747 4039 5573 6207
8003 9266 9294 9587 9747
6th Prize Rs.50/-
0087 1455 3072 4830 6387 7773
0104 1720 3100 4868 6400 8031
0233 1780 3149 5066 6636 8213
0345 1783 3182 5145 6726 8220
0612 1843 3438 5261 6782 8273
0708 1950 3551 5304 6907 8378
0720 1963 3553 5359 6973 8388
0727 2052 3673 5393 7105 8418
0742 2310 3719 5556 7351 8452
0840 2423 3871 5559 7383 8599
0894 2259 4253 5711 7413 8736
1098 2360 4378 5759 7431 8854
1143 2366 4399 5996 7439 8889
1172 2405 4431 6160 7449 8927
1183 2437 4436 6256 7456 9985
1389 2637 4503 6311 7596
1418 3041 4543 6316 7683

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 381664
2nd Prize Rs.7000/- 75463
3rd Prize Rs.3500/-
06330 11101 37577 43633 71614
81184 81959 82953 85935 89171
4th Prize Rs.200/-
1706 2711 3659 4105 5064
5209 6116 7719 8073 9096
5th Prize Rs.100/-
5574 6258 4972 5726 7930
8377 8649 8662 9342 9854
6th Prize Rs.50/-
0081 1701 3409 5703 6688 8733
0123 1713 3441 5704 6705 8780
0134 1921 3871 5751 6744 8852
0234 2041 3898 5803 6808 9003
0171 2081 3950 5815 7163 9347
0214 2129 4390 6090 7493 9394
0965 2325 4465 6098 7665 9454
0986 2335 4904 6172 7932 9518
1045 2465 4932 6268 7945 9586
1119 2682 4957 6280 7973 9610
1172 2730 4993 6348 8256 9629
1262 2800 5100 6353 8303 9771
1421 2911 5176 6385 8305 9789
1448 2992 5278 6360 8368 9842
1468 3122 5398 6461 8375 9973
1561 3310 5458 6550 8436
1588 3363 5547 6553 8610

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 347294
2nd Prize Rs.7000/- 09603
3rd Prize Rs.3500/-
00534 09363 10078 15570 17983
32625 58668 72066 96947 98871
4th Prize Rs.200/-
0984 1298 2695 3437 3847
4338 5464 6527 6730 8652
5th Prize Rs.100/-
0768 2735 3630 3686 4153
5615 6589 8232 8407 9848
6th Prize Rs.50/-
0058 1613 3382 5372 7321 8507
0255 1728 3395 5478 7333 8554
0260 1865 3435 5502 7358 8621
0385 2031 4030 5693 7760 8762
0417 2091 4055 5697 7812 9024
0448 2140 4218 5729 7832 9048
0473 2238 4378 5767 7912 9181
0578 2315 4525 5776 7917 9326
0623 2370 4566 6021 7968 9348
0624 2469 4805 6110 8187 9411
0814 2480 4868 6273 8210 9458
0882 2650 4995 6363 8222 9516
0920 3029 5039 6497 8320 9662
1107 3264 5093 6562 8365 9772
1350 3293 5250 6891 8392 9955
1532 3317 5295 7016 8475
1600 3355 5341 7128 8489

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 513227
2nd Prize Rs.7000/- 23938
3rd Prize Rs.3500/-
06272 09849 17042 22491 23142
38552 50729 55401 71902 72942
4th Prize Rs.200/-
1335 1705 2037 2518 5007
6740 6975 8114 8314 8555
5th Prize Rs.100/-
0737 1213 2263 3599 5543
6058 6239 6782 7013 9134
6th Prize Rs.50/-
0058 1532 2900 4814 6585 8041
0134 1669 2987 4950 6631 8352
0210 1687 3067 5036 6768 8538
0376 1699 3159 5061 6877 8638
0485 1743 3443 5292 6884 8815
0560 1780 3477 5479 6946 9147
0655 1845 3518 5560 6998 9241
0704 2030 3524 5665 7102 9242
0736 2036 3698 5717 7275 9250
0816 2065 3726 5736 7391 9358
1152 2139 3859 5766 7421 9361
1177 2295 4244 5870 7462 9457
1185 2394 4274 6180 7490 9674
1236 2644 4399 6447 7940 9708
1311 2651 4426 6468 7991 9818
1328 2810 4436 6477 8010
1481 2856 4797 6551 8032

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 794589
2nd Prize Rs.7000/- 71025
3rd Prize Rs.3500/-
11918 12803 13668 15379 43654
50875 59497 66865 69875 88995
4th Prize Rs.200/-
0134 1338 3406 5499 6573
6818 7065 8284 8299 8748
5th Prize Rs.100/-
4021 4519 4797 5630 6641
7146 7231 7917 8838 9048
6th Prize Rs.50/-
0126 2310 3656 4741 6826 8780
0149 2380 3662 4939 6899 8890
0151 2405 3695 4956 7265 8945
0214 2503 3756 5192 7446 9032
0215 2678 3817 5208 7612 9137
0449 2755 3863 5522 7666 9199
0983 2797 3971 5558 7855 9322
1137 2863 4054 5875 7929 9385
1142 2955 4073 6008 8161 9386
1170 3000 4150 6121 8186 9417
1302 3343 4245 6242 8199 9442
1678 3403 4252 6284 8315 9461
1686 3408 4359 6356 8485 9540
1809 3424 4365 6425 8517 9596
1899 3456 4377 6443 8548 9768
1916 3479 4469 6522 8623
2184 3617 4664 6781 8727

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 478688
2nd Prize Rs.7000/- 25967
3rd Prize Rs.3500/-
07692 32571 33107 36718 47157
47309 69535 81731 90577 96298
4th Prize Rs.200/-
1779 2403 2573 3376 3428
4546 5659 6018 6469 6991
5th Prize Rs.100/-
0575 0602 3287 4848 5730
5833 5873 7452 8229 9659
6th Prize Rs.50/-
0050 1852 3581 5914 6964 8636
0113 1853 3601 5921 7046 8640
0297 1939 3641 5929 7150 8709
0473 2034 3731 5986 7312 8786
0683 2164 3843 6012 7408 8800
0749 2358 4023 6070 7495 8875
0823 2417 4045 6272 7771 8902
0888 3025 4619 6454 8002 8926
1062 3071 4754 6555 8007 9302
1064 3103 4804 6578 8032 9431
1143 3108 4860 6720 8083 9468
1191 3139 4978 6756 8146 9576
1219 3163 5019 6763 8158 9540
1312 3218 5163 6839 8183 9945
1551 3355 5265 6846 8333 9961
1634 3526 5583 6871 8371
1814 3549 5830 6951 8615

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 734605
2nd Prize Rs.7000/- 73247
3rd Prize Rs.3500/-
00465 04553 11830 21966 29253
30482 64126 73750 87763 88827
4th Prize Rs.200/-
1399 3396 4099 4121 4306
6781 7496 7777 8461 9446
5th Prize Rs.100/-
0291 1640 2826 3234 4720
5055 6573 8097 8991 9007
6th Prize Rs.50/-
0008 1426 3163 5137 7119 8697
0047 1482 3332 5170 7176 8895
0307 1776 3336 5207 7494 8901
0388 1801 3727 5390 7526 8904
0477 2066 4048 5418 7678 9070
0497 2117 4192 5691 7724 9096
0503 2148 4474 5789 8030 9103
0521 2177 4486 5795 8044 9361
0628 2281 4509 5802 8085 9458
0790 2284 4525 5971 8171 9475
0849 2493 4807 6198 8276 9794
0919 2539 4820 6353 8281 9877
1037 2736 4929 6376 8303 9870
1044 3029 4932 6451 8349 9946
1120 3097 5078 6667 8365
1152 3134 5097 6841 8656

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 838274
2nd Prize Rs.7000/- 36149
3rd Prize Rs.3500/-
11609 28359 38351 38355 46032
65940 72961 78209 79123 94323
4th Prize Rs.200/-
0029 2676 3975 4985 5116
5357 5393 7689 7785 9345
5th Prize Rs.100/-
0355 1600 4140 4660 6209
6751 8018 8736 9087 9835
6th Prize Rs.50/-
0086 1605 3304 5059 7061 8638
0133 1666 3374 5192 7129 8730
0285 1707 3669 5527 7203 8832
0400 1831 3762 5681 7412 8847
0409 1955 3798 5952 7479 9191
0422 2052 3903 5954 7584 9242
0450 2141 4013 6030 7610 9313
0489 2157 4207 6046 7637 9520
0562 2379 4249 6196 7691 9593
0679 2533 4265 6212 7725 9625
0826 2706 4268 6448 7791 9661
0882 2752 4499 6556 7805 9666
0917 2799 4649 6637 7960 9711
0941 2851 4730 6947 8213 9893
1245 3020 4795 6948 8435 9992
1331 3021 4828 6962 8480
1486 3027 5024 7040 8610

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256862
2nd Prize Rs.7000/- 38615
3rd Prize Rs.3500/-
18952 23773 47552 47640 54293
69803 75665 77917 79054 93163
4th Prize Rs.200/-
0137 0569 0900 0924 1351
3518 4999 7577 8536 8920
5th Prize Rs.100/-
0653 1608 2887 3380 3976
4386 5836 8182 8840 9387
6th Prize Rs.50/-
0243 2388 4126 5670 6767 8453
0303 2606 4159 5724 6791 8523
0305 2639 4160 5783 6891 8721
0518 2881 4397 5806 7087 8806
0791 2954 4583 5898 7230 8982
1123 3003 4586 6007 7323 9064
1388 3339 4757 6023 7337 9167
1464 3456 4794 6188 7342 9215
1749 3581 4986 6209 7422 9257
1751 3591 5100 6288 7583 9263
1863 3607 5130 6494 7774 9264
1965 3638 5215 6526 7840 9284
2070 3691 5298 6611 7902 9578
2269 3821 5397 6659 8186 9888
2303 3879 5473 6708 8198 9909
2321 4035 5480 6724 8253
2354 4060 5551 6758 8254

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 869773
2nd Prize Rs.7000/- 29235
3rd Prize Rs.3500/-
12018 24541 31248 40593 46994
58951 68654 82250 92142 92571
4th Prize Rs.200/-
0807 1332 1436 2062 3495
5584 6073 7913 9375 9763
5th Prize Rs.100/-
0674 0926 1893 2742 4447
4740 4754 7163 7561 7599
6th Prize Rs.50/-
0093 1466 3408 5174 6726 8273
0343 1605 3586 5212 6916 8624
0349 1651 3629 5483 7097 8840
0366 1828 3770 5520 7149 8947
0385 2092 3788 5606 7182 8979
0595 2248 3830 5720 7246 9009
0632 2465 3910 5836 7350 9053
0635 2493 3970 6124 7381 9106
0661 2543 4031 6139 7417 9627
0832 2555 4261 6170 7457 9666
0897 2597 4382 6380 7683 9708
0997 2602 4466 6412 7756 9716
1002 2691 4597 6439 7782 9830
1193 2716 4752 6466 7916 9904
1205 2720 4858 6570 7933 9978
1263 3176 5101 6652 8021
1440 3223 5149 6711 8206

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 824846
2nd Prize Rs.7000/- 68373
3rd Prize Rs.3500/-
13427 35214 35561 46290 46582
57502 79330 81425 81891 92844
4th Prize Rs.200/-
2463 5799 6469 7939 7957
8533 8562 8563 9637 9751
5th Prize Rs.100/-
3531 5577 6280 6390 6719
7811 8310 8683 9001 9657
6th Prize Rs.50/-
0041 1648 3495 5331 6401 8800
0090 1822 3528 5396 6543 8802
0112 1871 3693 5431 6605 8836
0177 2110 3660 5498 6710 8927
0242 2141 3699 5724 6828 9338
0295 2243 3787 5757 7361 9361
0520 2387 3915 5836 7386 9379
0565 2568 4016 6103 7732 9505
0742 2697 4387 6193 8146 9665
0753 2876 4682 6294 8167 9741
0781 3125 4453 6222 8169 9773
0802 3205 4663 6215 8259 9826
0839 3257 4754 6235 8394 9840
0967 3262 4789 6282 8562 9912
1014 3214 4785 6278 8288 9916
1400 3372 5117 6372 8600
1439 3437 5131 6383 8647

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 178165
2nd Prize Rs.7000/- 56614
3rd Prize Rs.3500/-
12339 12771 23248 34301 45258
56900 67864 78895 89498 91849
4th Prize Rs.200/-
0076 0218 1761 1900 3107
4103 7538 7631 9418 9476
5th Prize Rs.100/-
1806 2916 3305 3985 4702
5398 5422 6764 8237 9213
6th Prize Rs.50/-
0074 1187 3546 5037 6617 8097
0143 1214 3548 5111 6621 8283
0146 1281 3671 5316 6730 8673
0297 1409 3804 5322 6782 8674
0336 1804 3878 5351 6798 8712
0371 1983 4064 5457 6825 8787
0461 2151 4197 5491 6892 8908
0600 2256 4283 5524 7013 9318
0613 2455 4546 5536 7042 9474
0706 2776 4645 5593 7221 9607
0746 2804 4656 5806 7240 9625
0753 2877 4682 5891 7294 9672
0781 3125 4723 6113 7296 9739
0885 3272 4790 6139 7879 9747
0969 3279 4826 6330 7969 9814
1085 3473 4886 6609 7979
1154 3540 4998 6613 8068

# తిరుపతినగరానికే తలమానికం 'గరుడవారధి'గానే నామకరణం !




**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం....స్మార్ట్‌సిటీ తిరుపతిలో యాత్రికుల సౌకర్యార్థం నిర్మించిన శ్రీనివాససేతు పేరు ఇకనుండి "గరుఢవారధి"(గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన నామకరణం)ని కొనసాగిస్తూ టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది.ఈ తిరుపతిలోని వారధికి ఈ పేరునే రికార్డుల్లో కూడా నమోదు చేసేలా చూడనున్నారు. 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు తిరుపతినగరంలో ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా 684కోట్లు రూపాయలు అంచనాతో గరుఢవారధి నిర్మాణం చేయాలని నిర్ణయించింది. అందుకు తగ్గట్లు భూమిపూజకూడా చేసింది. అయితే 2018 మేనెలలో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడం, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో నిధులు విడుదల కాకుండా జాప్యం జరిగింది. ఇంకా ఈ వారధి నిర్మాణంలో పురిటికష్టాలు ఎదురయ్యాయి. చివరకు తిరుపతి వాసుల డిమాండ్‌తో, భక్తుల అవసరాలకు వారధి నిర్మాణం 2023కు పూర్తిచేయగలిగారు. అయితే ఈ వారధికి గరుడకు బదులు అప్పటి వైసిపి ప్రభుత్వం హయాంలోని టిటిడి బోర్డు కూడా శ్రీనివాససేతుగా పేరు మార్పుచేసింది. గత ఏడాది కాలంగా ఈ వారధి పూర్తిస్థాయిలో యాత్రికులకు అందుబాటులోకి వచ్చింది. ప్రతిపాదనల్లో తొలుత ఉన్న గరుఢవారధి పేరునే ప్రస్తుతం రాష్ట్రంలోని ఎన్‌డిఎ తెలుగుదేశం ప్రభుత్వం ,టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సారధ్యంలో తాజాగా సోమవారం సమావేశంలో తిరిగి గరుడవారదిగా పేరును తెరపైకి తీసుకువచ్చారు. ఇకనుండి ఎలివేటెడ్‌స్మార్ట్‌కారిడార్‌పేరును గరుడ వారధిగానే పిలుస్తారు. ఇందుకు సంబంధించి వారధిపై బోర్డులు కూడా ఏర్పాటుచేశారు. ఈ వారధి పనుల్లో టిటిడి వాటాగా 458కోట్లు రూపాయలు చెల్లించింది. అటు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు, ఇటు చెన్నై, బెంగుళూరునుండి వచ్చే యాత్రికులు నగరంలో ట్రాఫిక్ సమస్యలేకుండా ఈ వారధిపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

## నమస్కారం పెడదామన్నా జగన్ అసెంబ్లీకి రావడం లేదు: ఎమ్మెల్యే కోటంరెడ్డి..

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** రోజూకు ఓ గంట సమయం మాట్లాడే అవకాశం కల్పిస్తామని జగన్ కులిఖిత పూర్వకంగా హామీ ఇస్తే అసెంబ్లీకి వస్తారేమోనని తెలుగుదేశం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు,ఆయనకు ఓ నమస్కారం పెట్టాలని చూస్తున్నానన్నారు. ఆయన సభకు రావడంలేదని వ్యాఖ్యానించారు .అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. వైకాపాలో జగన్ మినహా ఎవరూ మాట్లాడేందుకు వీల్లేదని మనస్తత్వం జగన్‌దని శ్రీధర్ రెడ్డి విమర్శించారు. ఆయన అసెంబ్లీలో ఎప్పుడు గొడవ పడినా మైక్ కోసమే తప్ప ప్రజాసమస్యల కోసం కాదన్నారు. తమతోనూ గొడవ చేయించేవారన్నారు.

# తిరుమల సమాచారం

## అద్భుతంగా స్థానిక ఆలయాల క్యాలండర్లు

- టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న పలు స్థానిక ఆలయాల 2025 క్యాలండర్లు అద్భుతంగా ముద్రించింది. ఈ క్యాలండర్లును సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో ధర్మకర్తలమండలి సమావేశం అనంతరం విడుదల చేశారు. తిరుమలలోని భూవరాహ స్వామి ఆలయం, తిరుపతిసమీపంలోని పేరూరు వకుళమాత ఆలయం, అప్పళాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి, నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి, నాగలాపురం వేదనారా యణస్వామి, కార్వేటినగరం వేణుగోపాల స్వామి, ఒంటిమిట్ట కోదండరామస్వామి మూల మూర్తులతో పలు రకాల క్యాలండర్లు టిటిడి ముద్రించింది. ఈ క్యాలండర్లు అద్భుతంగా ఉన్నాయని, భక్తులకు ఎంతగానో ఆకట్టుకుం టాయన్నారు. ఈ క్యాలండర్లు బుధవారం నుండి భక్తులకు అందుబాటులోకి రాను న్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ,టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒ వీరబ్రహ్మం,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా ముగిసిన చండీహోమం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవ స్థానంకు అను బంధంగా ఉన్న తిరుపతిలోని ప్రము ఖశైవాలయం కపిల తీర్థంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఛండీ హోమం సోమవారం సాయంత్రం ముగిసింది. కార్తీకమాస విశేష హోమాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఛండీహోమం పూర్ణాహుతితో ముగిసింది, ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నవంబర్ 29వతేదీ వరకు పలురకాల హోమాలు జరుగుతాయి. ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త భక్త కనకదాసకు జయంతి సందర్భంగా నివాళులు



కవి కనకదాసకు నివాళులర్పిస్తున్న మంత్రులు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:**సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరవలేనిదని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్ సామాజిక తత్వవేత్త, సంగీత విద్వాంసుడు, ఆధునిక కవి భక్త కనకదాస జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో కనకదాస జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాస జీవిత విశేషాలను, రాయలసీమలో కుల వ్యవస్థ, అసమానతలపై తన కీర్తనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన విధానాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్మరించుకున్నారు. సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరవలేనిదని, ఆయన అనుసరించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

మంత్రులు అచ్చెన్నాయుడు.టీజీ భరత్,అనగాని సత్యప్రసాద్,గొట్టిపాటి రవి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్,బీసీ జనార్దన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దిశ చట్టం పనిచేస్తే అఘాయిత్యాలు ఎందుకు పెరిగాయ్? : హోంమంత్రి అనిత...



**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** గతంలో మహిళలపై అత్యాచారాలు జరిగితే జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని హోంమంత్రిఅనిత విమర్శించారు. ఐదో రోజు శాసనమండలి సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. వైకాపా హయాంలో పరామర్శకు వెళ్లిన మాపైనే కేసులు పెట్టారు. దిశ చట్టం గురించి గొప్పగా చెబుతున్నారు. అసలు ఆ చట్టం ఉందా? దిశ యాప్, చట్టం పని చేస్తే మహిళలపై అఘాయిత్యాలు ఎందుకు పెరిగాయి. ఉన్న నిర్భయ చట్టాన్ని వదిలేసి లేని దిశ చట్టాన్ని తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిని అరెస్టు చేస్తున్నాం. ముచ్చుమర్రి ఘటనలో బాలికను గుర్తించడానికి సమయం పట్టింది. పోలీసుల వైఫల్యం ఇప్పటిది కాదు. వైకాపాహయాం నాటిది. కూటమి ప్రభుత్వంలో పోలీసులు 24 నుంచి 48 గంటల్లో నేరస్థుల్ని పట్టుకుంటున్నారు. గత ఐదేళ్లలో పోలీసుల పరదాలు కట్టడానికి, చెట్లు నరకడానికి రోడ్ల మీద కాపలా కాయడానికి పని చేశారు. ఒక్క మహిళనైనా వారు రక్షించారా? దిశ చట్టానికి చట్టబద్దత లేకుండా దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవారంలో దిశ పోలీసు స్టేషన్ ప్రారంభించారు. అదే రోజు దళిత మహిళపై సామూహిక అత్యాచారం చేసి పోలీసు స్టేషన్ ముందు వదిలేసి వెళ్లారు. దిశ యాప్‌తో నేరాలు తగ్గింది నిజమైతే రికార్డుల్లోఎందుకు నేరాలు పెరుగుతున్నాయి. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ కట్టడానికి వైకాపా హయాంలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అది పూర్తయి ఉంటే నేరాలు జరిగిన వెంటనే శిక్షలు పడేందుకు అవకాశం ఉండేది. 2014-19 మధ్య ఏపీలో 83202 కేసులు నమోదయ్యాయి. 2019-24 మధ్య 100508 కేసులు నమోదయ్యాయి. గడిచిన ఐదేళ్లలో మహిళలపై అఘాయిత్యాలు 20.8 శాతం పెరిగాయి. గత ప్రభుత్వం దిశ చట్టాన్ని తెచ్చి అమలు చేయడంలో విఫలమైంది. జగన్ పాలనలో అనేక అఘాయిత్యాలు జరిగినా కనీస చర్యల్లేవు . మహిళా పోలీసు స్టేషన్ల బోర్డులను దిశ పీఎస్‌లుగా మార్చారు. గంజాయి నియంత్రణపై జగన్ ఒక్కసారి కూడా సమీక్షించలేదు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రత్యేక కోర్టులతో నింధితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేస్తున్నాం. జగన్ తల్లి, చెల్లికి అన్యాయం జరిగినా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మహిళల జోలికొచ్చినా సోషల్‌మీడియా అసభ్యకరంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళా పీఎస్‌లు, హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి నివారణ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.

# విద్యార్థిపై ఉపాధ్యాయుల దాష్టీకం

### టీచర్లు పాటలు పాడుతుంటే వైర్‌తీసేసాడని కాళ్లతో తన్ని టిసి ఇచ్చి పంపిన వైనం, పై అధికారుల దృష్టికి దీసుకెళ్తానన్న డిప్యూటీ డిఇఒ

**కలిగిరి, (నెల్లూరు) నవంబర్18, ప్రభాతవార్త;** తాము స్టేజీపై పాటలు పాడుతుంటే ఓ విద్యార్థి మైక్ వైర్ తీసివేసినాడనే కోపంతో ఆ విద్యార్ధిని ఓ ఉపాధ్యాయుడు కాళ్లాచేతులతో కొట్టి టిసి ఇచ్చిపంపిన వైనం మండల కేంద్రమైన కలిగిరి జడ్పీ హైస్కూల్లో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఉదంతం విద్యాదుల తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేయడంతో బయటకు వచ్చింది. బాదితులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కలిగిరి జడ్పీ హైస్కూల్లో చేవూరి అభిషేక్ అనేవిద్యార్థి 10వ తరగతి చదువుతున్నాడు. నవంబర్ 14న జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థుల దినోత్సవం జరుపుకున్నారు. అందరిలాగే కలిగిరి జడ్పీ హైస్కూల్లోకూడా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులచేత నృత్యప్రదర్శన, పాటలపోటీలు నిర్వహించారు. అయితే కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను కిందకు దించేసి వారే పాటల ప్రదర్శన చేయసాగారు. దీనితో అభిషేక్ అనేవిద్యార్థి తమను పాడనీయలేదని సౌండ్ బాక్సులవైర్ తొలగించారు. దీనితో కోపోద్రికులైన ఓ ఉపాధ్యాయుడు ఆవిద్యార్థిని పట్టుకొని చితక బాదాడు. అంతటితో ఆగక కులంపేరుతో దూషించి కాలితో తన్నిచేతిని తిప్పడంతో విద్యార్థి చేయి వాసి పోయింది. అయినా కోపం చల్లారని ఆఉపాధ్యాయుడు ప్రదానోపాధ్యాయులవద్దకు వెళ్లి ఆవిద్యార్థికి టిసి ఇచ్చిపంపారు. ఆప్రదానోపాధ్యాయులుకూడా తానేమీ తక్కువా అన్నట్లు ఈ విద్యార్థి పైచదువులకు అనర్హుడు అంటూ సర్టిపికేట్లో ట్యాగ్ తగిలించి విద్యార్థి చేతిలో పెట్టారు. మరొక ఉపాధ్యాయుడు ఆవిద్యార్థిని బలవంతంగా రిజిష్టర్లో సంతకం పెట్టించి బయటకు పంపారు. దీనితో ఆపాఠశాల ఉపాధ్యాయులు కోపం కొంత వరకు చల్లారింది అయినా విషయం బయటకు చెబితే తరువాత జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయంటూ బెదిరించి ఇంటికి పంపారు.. ఇదంతా తెలియని విద్యార్థి తల్లి దండ్రులు కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాగా బడికి పోయిన కొడుకు మంచంలో రోదిస్తున్నాడు. విషయం అడిగినా భయపడుతున్నాడు. ఏమి జరిగిందని తోటి విద్యార్థులను అడగడంతో జరిగనదంతా విద్యార్ధి తల్లిదండ్రులకు తెలియ జేశారు. మరుసటి రోజు (శుక్రవారం) శలవు దినం కావడంతో శనివారం విద్యార్థి తల్లిదండ్రులు బిడ్డను వెంటబెట్టుకొని స్కూలుకు వెళ్లి ప్రదానోపాద్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగినదేదో జరిగిపోయింది. తనబిడ్డను క్షమించి పాఠశాలలో చేర్చుకోవాలని ప్రదేయపడినా కనికరించకపోగా దండించిన ఉపాధ్యాయులవద్దకు వెళ్లి క్షమాపణ అడగండని పంపించి వేశారు. అయినా కొట్టిన ఉపాధ్యాయుని వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా ఇలాంటి బడ్డలను ఎలాకంటారు అంటూ బయటకు పంపారని విద్యార్థి తల్లిదండ్రులు చేవూరి శాంతి,ఆనంద్ వాపోయారు. దీనితో చేసేదిలేక పోలీసులను ఆశ్రయించామన్నారు. అధికారులైనా కలుగజేసుకొని తమ బిడ్డ బంగారు భవిష్యత్ నాశనం చేయవద్దంటూ అధికారులను వేడుకున్నారు. డిప్యూటీ డిఇఒ విచారణ;కలిగిరి జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థి చేవూరి అభిషేక్‌పై ఉపాధ్యాయులు జరిపిన దాష్టీకంపై విద్యాశాఖ డిప్యూటీ డిఇఒ అటు విద్యార్థుల తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతోనూ విడివిడిగా విచారణ జరిపామన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ డిఇఒ రఘురామయ్య విలేఖరులతో మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమన్నారు. జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాలతో కలిగిరికి వచ్చి ఇరువర్గాలను విచారంచడం జరిగిందన్నారు. జరిగిన సంఘటన బాదితులనుండి లిఖిత పూర్వకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ జరిగిన విషయాలపై జిల్లా అధికారులకు నివేదికలు అందజేయడం జరుగుతుందని, టిసి ఇచ్చిన విద్యార్ధికి న్యాయం జరిగేవిదంగా ఆవిద్యార్ధిని మరలా పాఠశాలలో చేర్చి తరగతులకు హాజరయ్యే విదంగా చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.



ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం అందజేస్తున్న కులసంఘాలనాయకులు

# పూర్తి పారదర్శకంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం: మంత్రి నాదెండ్ల

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** పూర్తి పారదర్శకంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.జఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు కొనసాగాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ పదేపదే ప్రశ్నలు వేశారు. ఆయనకు మంత్రి నాదెండ్ల, పయ్యావుల గట్టిగా బదులిచ్చారు. అద్భుతమైన కార్యక్రమం



తీసుకొచ్చినందుకు ప్రతిపక్ష తట్టుకోలేక పోతున్నారని నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే దాదాపు 40 లక్షల మంది బుకింగ్స్ చేసుకున్నారని 30 లక్షల మందికి అందజేశామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పూర్తి పాదర్శకంగా జరుగుతున్న కార్యక్రమమని చెప్పారు. మార్చి 31,2025 వరకు మొదటి సిలిండర్ బుక్ చేసుకోవచ్చన్నారు. దీనికోసం పూర్తి నిధులు కేటాయించామని ఎవరికీ అనుమానాలు అవసరం లేదన్నారు.

## ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్‌గా చిల్లపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ, నవం బరు 18,ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీఎం ఎస్ఐడీసీ కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయముల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా చిల్లపల్లి శ్రీని వాస రావు సోమ వారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా వ్యవహరిస్తున్నారు. చిల్లపల్లి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ఏ పీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని,పదవికి వన్నె తేవాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

## టిటిడి బోర్డు తొలి సమావేశంలో చర్చే లేని నెయ్యి తయారీ ప్రాజెక్టు

**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ముప్పూటలా రుచిగా, శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారు చేసే రకరకాల పిండి వంటల కోసం వినియోగిం చేందుకు స్వతహాగా నెయ్యితయారీపై టిటిడి పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదు. ఇందుకు అవసరమైన నెయ్యితయారీ కోసం ప్రాజెక్టు గురించి చర్చించి నిధులు విడుదల, అవసరమైన అత్యాధునిక పరికరాలు ఏర్పాటు పై సోమవారం జరిగిన నూతన టిటిడి బోర్డు తొలిసమావేశంలో ఊసే ఎత్తలేదు. తిరుమలలో ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాదిపాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు.

## తిరుమల ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్ల నెంబర్లలో మార్పు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 18,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైళ్ల నెంబర్లను 2025మార్చి నుంచి మార్పులు(సవరిస్తూ) రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. మార్చి 1 నుంచి విశాఖపట్నం-కడప, విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 17488/87తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నాంబర్‌గా 18521/22గా నవరించారు. అలాగే విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 22701/02ఉదయ్ ఎక్స్‌ప్రెస్ కొత్త నంబం 22875/76గాను మార్చారు. వీటితో పాటు భువనేశ్వర్-రామేశ్వరం-భువనేశ్వర్, భువనేశ్వర్-పాండిచేరి-భువనేశ్వర్, భువనేశ్వర్-చెన్నై-భువనేశ్వర్ మధ్య తిరిగే రైళ్ల నెం బర్లను సైతం మార్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**జలవనరుల శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

ఏలూరు జిల్లాలోని యన్.యస్.యల్.బి.సి. ఓ అండ్ ఎం విభాగము, నూజివీడు డివిజన్ పరిధిలో మరమ్మతులు 5 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. (టెండరు నోటీసు నెం. 11, 15, 16, 17, 18/2024-25, తేది: 24.10.2024). అంచనా వ్యయము: రూ.30.90 లక్షలు. టెండర్ షెడ్యూళ్లను తేది: 18.11.2024 ఉ.11.00 గం.ల నుండి 02.12.2024 మ.3.00 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలకు http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, NSLBC O&M విభాగము, నూజివీడు
DIPR.No.14549/CL/Advt/1/1/2022-23, తేది: 18.11.2024

Form No. 3
See Regulation - 15(1)(n)]
**DEBTS RECOVERY TRIBUNAL - I, HYDERABAD (DRT-I)**
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001

**Case No. OA/175/2024**
**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**
**STATE BANK OF INDIA**
**VS**
**SRI MOHANA KRISHNA TRADERS**

STATE BANK OF INDIA
is a body corporate constituted under the State Bank of India Act, 1955 and having its Head Office at State Bank Bhawan, MC Road, Nariman Point, Mumbai, Maharashtra, India. Branch Office as Stressed Assets Recovery Branch, at 2nd Floor, TSRTC Commuter Amenity Center, Bus Terminal Complex, Koti, Hyderabad-500095.
Rep. by its Authorized Officer **T M Jayaramudu, S/o. Maldhakallu,** Aged about: 45 yrs, Chief Manager, Mail ID: sbi.05172@sbi.co.in ... **Applicant**
AND
**1. SRI MOHANA KRISHNA TRADERS**
Partnership Firm rep by Partners **Gadiraju Srinivasa Raju & amp; Muli Gangi reddy** Off: D.No.16-3-2-3, Plot No. 952, Vasantha Nagar, KPHB, Hyderabad, Telangana-500085
**2. GADIRAJU SRINIVASA RAJU S/o. Pullam Raju,** Aged about 56 years, Occ: Business, Male, R/o. D.No. 2-38/2, Rajula Street, Near Airtel Tower, Palakoderu, Mogallu, West Godavari District, Andhra Pradesh-534209.
**3. MULI GANGI REDDY S/o. Gangi Reddy,** Aged about 43 years, Occ: Business, Male, R/o. MIG-819, KHPB Phase - 3, Kukatpally, Hyderabad, Telangana-500072.
....**Defendants**

**SUMMONS**
Whereas, **OA/175/2024** was listed before the Hon'ble Presiding Officer / Registrar on **18-11-2024.**
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.5,36,46,182/-**, application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank of financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before registrar officer, DRT-I, Hyderabad on **24-12-2024 at 10:30 AM** failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date **18-11-2024.**
**Signature of the Officer Authorised to issue Summons.**

**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: connect@indostarhfc.com CIN Number: U65990MH2016PTC271587 సంప్ర నం: దేవేంద్రబాబు-9700003700/కౌశిక్ కిషోర్-9966111777 INDOSTAR

**[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద **ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క (ఇకపై నుంచి **"సెక్యూర్డ్ క్రెడిటార్"**గా రిఫర్ చేయబడును) అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s. ఇన్వెంట్ఆన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.inventon.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. "ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా", ప్రాతిపదికన "ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా" ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేది | ఆస్తి యొక్క వివరణ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|
| LNELR0HL-06210017628 శాఖ : ఏలూరు రుణగ్రహీత: ఏసన్న ముద్రబోయిన సహ-రుణగ్రహీత(లు) ఉమా దేవి గుద్రం | 23.05.2023 రూ.10,27,782/- (రూపాయలు పది లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల ఎనభై రెండు మాత్రమే) 16.05.2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై ఛార్జీలు మరియు తదుపరి వడ్డీతో సహా | ఆస్తి కలిగి ఉన్నది: ఆంధ్రప్రదేశ్-534004, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మండలం, చాటపర్రు గ్రామం, అసిసెమెంట్ నం.1588/ ఇ.నం. 5/9/2, RS నం.116/1, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, పశ్చిమగోదావరి జిల్లా కలిగిన ఆస్తి మొత్తం అదంతా. ఇంటి స్థలం మరియు 234-5 చ.గజాల కొలతల ఇల్లు ఈజ్‌మెంట్ హక్కులతోసహా నాలుగు సరిహద్దులు: తూర్పు: 8 అ' వెడల్పు రోడ్, పడమర: లంకపల్లి నారాయణ యొక్క ఆస్తి, 4-0 అ', దక్షిణం: నున్న శ్యామ్‌బాబు యొక్క ఆస్తి 56-0 అ', ఉత్తరం: కారుకోటి ఏసురాజు మరియు ఇతరుల యొక్క ఆస్తి 56-0' అ. | రూ.13,00,000/- రూ.1,30,000/- రూ.10,000/- | 06.12.2024 సమయం: ఉ.10.30 గం. నుండి ఉ.11.30 గం.కు 5 నిమిషాలు యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.indostarhfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, https://auction.inventon.in సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్‌పై https://www.indostarhfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాగోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. M/s. InventON సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సెల్.నం. +91 9833478748/9029086321 మరియు ఇ-మెయిల్ ID: care@inventon.net లేదా monoj.das@inventon.net లేదా IHFPL యొక్క అధీకృత అధికారి కౌశిక్ కిషోర్-9966111777 ద్వారా.
* గమనిక :- సెక్యూర్డ్ క్రెడిటార్ విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందు మూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : ఏలూరు, ఆంధ్రప్రదేశ్
తేది : 19.11.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.

-తులసీదాస్

# రాక్షస క్రీడకు అంతం లేదా?

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృత రూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు ఇప్పటికే బలైపోయినా వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక కొందరు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ర్యాగింగ్ భూతం విజృంభిస్తున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌లో, నిన్న ఖమ్మం జిల్లాలో అంతకుపూర్వం కర్నూల్‌లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగు చూశాయి. ఖమ్మం జిల్లాలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అదే కాలేజీలో చదువుతున్న విద్యార్థిని సెలూన్‌కు తీసుకువెళ్లి గుండు గీయించిన ఉదంతం శనివారం ఉదయం వెలుగు చూసింది. అవమాన భారంతో కృంగిపోయిన మెడికల్ విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయడంతో బాధ్యతల నుండి ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను తప్పించి విచారణకు నలుగురు ఉన్నత ఉద్యోగులతో కమిటీ వేశారు. అంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ర్యాగింగ్ ఉదంతం చోటు చేసుకున్నది. కొంత కాలం సద్దుమణిగినట్టు కన్పించినా ఇటీవల గత ఐదారు నెలలుగా మళ్లీ ఎక్కువగా మెడికల్ కాలేజీల్లో ఈ ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. యాజమాన్యాలకు తెలిసినా సమర్థించకపోయినా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ మళ్లీ ఈ ర్యాగింగ్ భూతం జడలు విప్పుతున్నది. 2019-21 మధ్య యుజిసికి అందిన ఫిర్యాదులు తగ్గినట్లు కన్పించినా అవి కొవిడ్ విజృంభణ వల్లనే తగ్గుముఖం పట్టినట్లు చెప్పొచ్చు. 2022లో యుజిసికి వెయ్యి తొంభైనాలుగు ఫిర్యాదులు అందితే 2023కి ఆ సంఖ్య పన్నెండువందల నలభైకిపైగా చేరుకున్నది. ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1977లోనే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ముఖ్యంగా నిందితుల్లో అధికశాతం రాజకీయ అండదండలు, లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో వారి జోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఎన్ని హెచ్చరికలు చేసినా, భయం లేకుండా నిరాటంకంగా ఈ ర్యాగింగ్ కొనసాగుతున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు, మరికొన్ని మెడికల్ కళాశాలలో సీనియర్లు తమ తోటి జూనియర్ విద్యార్థుల పట్ల సాగించిన పైశాచికత్వానికి చేష్టల గురించి వినడానికే జుగుప్సాకరంగా ఉంది. పైగా తమ వికృత చేష్టలను వీడియోల్లో రికార్డు చేసి జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ర్యాగింగ్ చేసే ప్రయత్నం సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తుంది. వివేచన, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న ఇలాంటి వారిని విద్యార్థులంటేనే విద్యార్థులకే అగౌరవం. ఈ విషయంలో పాలకులు, కాలేజీల యాజమాన్యాల నిర్లక్ష్యం కూడా తక్కువేమీ కాదు. ఏదో సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత అందరూ మరిచిపోయిన పిదప మళ్లీ యధాతథంగా వారిని కాలేజీల్లో చేర్చుకోవడం జరిగిపోతుండడంతో ఈ రాక్షసక్రీడకు అంతం లేకుండాపోతున్నది. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజనీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దం ఆరంభంలో మొదలైంది. ఇది రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఒర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో అడుగు పెట్టిన విద్యార్థులను బెదురు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులెందరో ఈ వికృత క్రీడకు బలయ్యారు. ఆశాలంగా మెరికల్లాంటి తమ పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఈ ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తిచెప్పిన సంఘటనలు కూడా ఎన్నో వెలుగు చూసాయి. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా ఈ రాక్షస క్రీడ ఇంత వికృత రూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందుంచి శిక్ష వేయించలేకపోతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు సంస్కారం ఉండనుకున్న కొందరి వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఎలా తీర్చగలం? పాలక పెద్దలు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పక్షపాతరహితంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ఈ ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, నిబంధనలు, ప్రకటనలు అన్నీ నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూనే ఉంటారు.

గతాన్ని సమీక్షించుకొని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## పార్కుల నిర్వహణలో మార్పు రావాలి ?

పెరుగుతున్న జనాభా కారణంగా, పట్టణాలు నానాటికీ విస్తరిస్తున్నాయి. వీటికితోడు ఎప్పటికప్పుడు రూపుమార్చుకుంటున్న పారిశ్రామిక సంస్కృతి ప్రతి ఒక్కరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కాస్తంత ఉక్కపోత తిప్పుకొనేందుకు వీలుగా పలువృత్తులు ఉద్యోగాలు, వ్యాపారాల్లో తలమునకలయ్యేవారు కుటుంబసభ్యులతో కలసి పార్కులకు వెళ్లడంసహజం. వారుకోరుకుంటున్న ఎంతో కొంత ఆహ్లాదం, విశ్రాంతి అక్కడ ఎంతమాత్రం దక్కకపోవడమే అసలు సమస్య. శుభ్రత లోపించి కొన్ని, నిర్వహణ కొరవడి ఇంకొన్ని ఆక్రమణల వంటి ఇతర కార్యకలాపాలకు నెలవుగా మారి మరికొన్ని పార్కులు పౌరుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఈస్థితిగతులను కనీసం ఇప్పటికైనా సమీక్షించి, పార్కులనిర్మాణ లక్ష్యాలు ఫలించేలా చేయాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వ శాఖలమీద ఉంది.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

## మామునూర్ విమానాశ్రయానికి మహర్దశ

హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం అయిన వరంగల్‌కి సమీపంలో మామునూరు విమానాశ్రయం తిరిగి పునరుద్ధరణ కావడం ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయలు కేటాయించడంఅభినందనీయం. పూర్వకాలంలో ఈ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు యుద్ధ, సైనిక విమానాలు నడిచాయి. వరంగల్ జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభం చేయాలని ఆయా ప్రభుత్వాల మీద ఒత్తిడి చేస్తున్నారు. ఎట్టకేలకు నిధులు విడుదల చేయడం హర్షదాయకం. భూ సేకరణ పూర్తి చేసి త్వరగా విమానాలు ఎగిరేలా పనులు ప్రారంభం చేయాలి.

-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో కామన్‌స్కూల్ విధానాన్ని అమలు చేయాలని ప్రముఖ ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని సూచించింది. దీనిఅమలువల్ల విద్యలో చాలా మార్పులతోపాటు వారిలో సాంఘిక అంతరాలు ఉండవు. ప్రైవేటు విద్యా సంస్థల ప్రచారం తగ్గుతుంది. విద్యార్థులు, బోధకుల మధ్యఅన్యోన్యత, శ్రద్ధ, క్రమశిక్షణ పెరుగుతూ ఉన్నత విద్యకి సహకరిస్తుంది. విద్యాశాఖ వీటి అంశాలను పరిశీలించి వాటి అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తే మంచిది.

-బొల్లోజు మేఘనాథం విశాఖపట్నం

## దేశవాళి క్రికెట్ ఆడాలి

ఈ మధ్యకాలంలో ద్వైపాక్షిక సిరీస్‌లో టీంఇండియా కొన్నిదేశాల మీద గెలిచినా, పటిష్ట జట్లపైన ఓడిపోతుంది. ఐపీఎల్‌లో రాణించిన ఆధారంగా భారత్ జాతీయ జట్టులోకి ఎంపిక అవుతున్నారు ఆటగాళ్లు. ఆ తరువాత అంతర్జాతీయ మ్యాచులలో పరుగులు చెయ్యలేక వికెట్లు తీయలేక ఉసూరు మనిపిస్తున్నారు. ఇదివరకు లక్ష్మణ్, సచిన్, ద్రావిడ్ మొదలైనవారు తమకు వీలైనప్పుడల్లాదేశవాళిటోర్నిలైన రంజీ, ఇరానీ, దులీప్, సయ్యిద్ ముస్తాక్, మొదలైన టోర్నీలో ఆడుతూ తమ ఆటను మెరుగుపర్చుకొనేవారు. అందుకే వారు లెజెండ్స్‌గా గుర్తింపు పొంది గొప్పక్రికెటర్‌లుగా పేరు తెచ్చుకున్నారు. కాబట్టి ఈతరం వారు కూడా దేశవాళి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడుతూ, తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని అన్ని పిచ్‌ల పైనా ఆడగలగాలి. టీం ఇండియా విజయాలలో తమవంతు పాత్ర పోషించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## భారత్ బాటలో ఇతర దేశాలు

కెనడా తగాదా వల్ల ఒక ప్రతిష్టంభన ఫామ్ అయిన విషయం తెలిసిందే 1984నాటి ఖలిస్థానీభావజలాలు ఇంకా వెంటాడడం చూడొచ్చు. బహుశా ఈ ఖలిస్థాని భావజాలం పెచ్చరిల్లడానికి కారణంఏదైన భారత్‌పట్ల కెనడా అనుసరిస్తున్న విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. జెస్టిన్ ట్రూడో అనుసరిస్తున్న భావజాలలు రాజకీయ పరమైనవి అని గుర్తించాలి అధికారం కోసమేఅమృత్‌సర్ దేవాలయాన్ని కుటుంబంతో సహా దర్శించుకోవడం గమనించాలి. భారత్ ఇవ్వాళ ఎవరు అవును అన్నా కాదు అన్న పసిఫిక్ తీరంలో ఒక నిర్మాణాత్మక శక్తిగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ భావన ఎవరు కొట్టి వేయలేనిది. భారత్‌తో రుసరుసలాడిన మయన్మార్ మాలదీవులు మళ్ళీ మన బాటలోకి వచ్చిన విషయం విదితమే.

-భారత అవినాష్, జనగామ

## ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రహదారులపై నిత్యం ప్రమాదాలు జరిగి పలువురు చనిపోతున్నారు. అధికమంది గాయాలపాలవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ అయిన మొదటి గంటలో వైద్యమందిస్తే ప్రాణాపాయం నుండి తప్పించవచ్చునని, ఇందుకోసం ట్రామాకేర్ కేంద్రాలు దోహదపడతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. వీటి ప్రాముఖ్యాన్ని ప్రభుత్వంగుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఈకేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు

**ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవంలేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వవిభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం.**



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి యేటా నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర పురావస్తు శాఖలకు బాధ్యతలు అప్పగించబడ్డాయి. అవిభక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తుశాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరాన పరివ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకునిపోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజవంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతం అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైనబౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మతమై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడంలో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షి భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషాయిగాం బౌద్ధ స్థూపం,




ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తిజరిగినా, అశోకుని కాలం కన్నాముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్నికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తంభాకృతులు కలిగియున్న ఆ స్థూపం రెండవ శతాబ్దానికిచెందినదిగా "ధూళికట్టస్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీయకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్థూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళాఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్థూపప్రాధాన్యత స్పష్టమోతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్థూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్25వ తేదీన నేల కూల్చబడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్థూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకుచెందిన బౌద్ధస్థూపం, కనుమరుగై ఈప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్దికి చెందిన హుస్సేనియా వాగు చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన ధూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై ధూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట, మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్థూపాలను, కోటలను, పరిరక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించబడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వవిభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం.

# 'అపార్'తో ఉపాధ్యాయులపై పని ఒత్తిడి

వాసిలి సురేష్

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు గల విద్యార్థులకు అపార్ నెంబర్లను కేటాయించడం కోసం ఆన్లైన్‌లో వివరాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే విద్యార్థులకుఆధార్ నెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినవిద్యార్థి గుర్తింపు నెంబరు, పెన్ నెంబరు వంటివి కేటాయించినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యార్థికి అపార్ పేరుతో మరో నెంబర్ కేటాయించే కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అపార్ నెంబర్ల కేటాయింపు కోసం తుది గడువును 2025 మార్చి 31 వరకు ఇవ్వడం జరిగింది. కానీ రాష్ట్ర వ్యాప్తంగా హడావుడి చేస్తూ అపార్ నెంబర్లు అర్జెంటుగా కేటాయించాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌పై అధికారులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చి ఆందోళనకు గురిచేస్తున్నారు. విద్యార్థులకు అపార్ నెంబరు ఆన్లైన్లో కేటాయించాలంటే విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రంలో గల వివరాలకు, ఆధార్‌లోఉన్న వివరాలకు, పాఠశాల అడ్మిషన్ రికార్డులో గల వివరాలకు సరిపోవాలి. ఈవిధంగా మూడింటి వివరాలు సరిగ్గా సరిపోతేనే అపార్ నెంబర్లు జనరేట్ అవుతున్నాయి. ఈ మూడింట్లో విద్యార్థుల వివరాలు సరిపోనప్పుడు ఆ విద్యార్థికి ఆన్లైన్లో అపార్ నెంబరు కేటాయింపబడటం సాధ్యం కావడం లేదు. అసలు సమస్య అంతా ఇక్కడే ఏర్పడుతున్నది. ఈ సమస్యలను ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సరిదిద్దవలసిన రాష్ట్ర విద్యాశాఖ ఆ పని చేయకుండా కిందిస్థాయి మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పై ఒత్తిడి తెస్తున్నది. దీంతో ఉపాధ్యాయులు బోధనా సమయాన్ని వీటికోసం వెచ్చించడంతో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నది. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్‌లో ఉన్న తప్పులను సరి చేసుకు రమ్మని వారిపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులుమొదలవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ పనుల్లో తీరిక లేకుండా ఉన్నారు.





ఫలితంగా విద్యార్థులు తరగతి బోధనకు దూరమై గ్రామ సచివాలయాలు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులను కూడా పాఠశాలలు నుంచి సచివాలయాలకు వెళ్లి పుట్టిన రోజు ధృవపత్రాలు వచ్చే విధంగా చూసేబాధ్యతను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై పెట్టారు. ఒకవైపు పదవ తరగతి పరీక్షల నామినల్ రోల్స్ తయారీలో ప్రధానోపాధ్యాయులు బిజీగా ఉన్నారు. మరోవైపు అపార్‌తో అపారమైన లాభాలు ఉన్నాయని అధికారులు చెబుతుండటంతో రాత్రి పగలు తేడా లేకుండా అదే పనిగా పనిచేస్తున్నారు. ఇవేవీ పట్టించుకోని జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రధానోపాధ్యాయులతో నూ, మండల విద్యాశాఖ అధికారులతోను వెబెక్స్ మీటింగులు పెట్టి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుపై తీవ్ర ఒత్తిడి చేయడం జరుగుతున్నది. ఇదంతా విద్యాబోధనకు ఆటంకంగా మారింది. దీన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడం జరుగు తున్నది. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్ప చెప్పమని చెబుతున్నా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటువంటి బోధనేతర పనులు ఉపాధ్యాయులకు అప్పగించడం జరుగుతూనేఉంది. ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం ముందుగా జనన ధ్రువపత్రంలో గల తప్పులను సరి చేయడానికి ఆయా విద్యార్థులు గ్రామ సచివాలయంలో నాన్‌అవైలబిలిటీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. దానిని మండల స్థాయిలో తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ అనుమతి ఇవ్వాలి. తదుపరి సరిచేయబడిన జనన ధ్రువపత్రం గ్రామ సచివాలయంలో పొందడం జరుగుతుంది. దీని ఆధారంగా ఆధార్‌లోని తప్పులను సరి చేయడం జరుగుతుంది. ఇదంతా జరగడానికి 1520 రోజుల కాలం పడుతుంది. ఈ రెండింటి ఆధారంగా పాఠశాల రికార్డులను సరిచేసి అపార్ నెంబర్ పొందవచ్చు. అదే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సులభతరమైన మార్పులు చేసి ఉంటే విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఈ శ్రమ ఉండేది కాదు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కింది స్థాయి సమస్యలను పరిశీలించి, తరగతి బోధనకు ఆటంకంలేని విధంగా తగు చర్యలు తీసుకోవాలి.

# పారిశుధ్య సంక్షోభంలో ప్రపంచ ప్రజానీకం

ఐ.ప్రసాదరావు

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 2013 నుంచి ప్రపంచ వ్యాప్తంగా " ప్రపంచ టాయిలెట్ దినోత్సవం" జరుపుతున్నా నేటికీ ప్రపంచంలో 3.5 బిలియన్ల ప్రజలకు పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొనవచ్చు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 2030 నాటికి మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ధృడ సంకల్పంతో ముందుకు వెళుతున్నా, నేటికీ అనేక దేశాలు, ప్రాంతాలు సరైన టాయిలెట్, మంచినీరు సదుపాయాలు లేక ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, బాలికలు తీవ్రమైన మానసిక, ఆరోగ్య, సామాజిక సమస్యలతో సతమతమవుతున్నారు. కలరా, టైఫాయిడ్, శిశుమరణాలు, పోషకాహారలోపం, దీర్ఘకాలిక రోగాలతో సతమతమవుతున్నారు. చదువులలో ( స్టడీ), పని ప్రాంతాల్లో గౌరవంగా లేకపోవడంతో సామాజిక, ఆరోగ్య ఇబ్బందులు పడుతున్నారు. అనేక పాఠశాలలు, పరిశ్రమల్లో సరైన టాయిలెట్ సదుపాయాలు, మంచినీటి సౌకర్యం లేకపోవడంగమనార్హం. మనదేశంతో పాటు, ఆఫ్రికా దేశాలలో అత్యధికంగా సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు, మంచినీటి సరఫరా లేకపోవడంతో పలు ఆరోగ్యసామాజిక ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దేశాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 419 మిలియన్ల జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు అని, సుమారు 2.2 బిలియన్ల ప్రజలకు మంచినీటి సౌకర్యం లేదు అని, 115 మిలియన్ల మంది సర్ఫేస్ వాటర్ తాగుతున్నారని చెబుతున్నాయి. సుమారు 2బిలియన్ల ప్రజలకు కనీస ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో లేవు అని వీరిలో 653 మిలియన్ల జనాభాకు కనీసం ఈ ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అనే పదం కూడా తెలియదు అంటే విస్తుపోయే పరిస్థితి నెలకొంది. సరైన మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలు లేకపోవడంతో ప్రతీ రోజూ 1000 వెయ్యి మంది పిల్లలు ఐదు సంవత్సరాల లోపు వారు మరణిస్తున్నారు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఎంత బాధాకరమైన విషయం. ప్రపంచ దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా సహకరించి కనీసం మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తే ప్రతీసంవత్సరం 1.4 మిలియన్ల జనాభాను సజీవులుగా చేయవచ్చు. ఇకనైనా సర్వ మానవాళి శ్రేయస్సు దృష్ట్యా ఆధిపత్య ధోరణి, ఆక్రమణలు, యుద్ధ కాంక్షలు వీడి, సమస్యలతో బాధపడేవారికి చేయూత నిచ్చేపనిలో పడాలని ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ఆశిద్దాం. ఈ 2024ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని 'ఏ ప్లేస్ ఫర్ పీస్' అనే థీమ్‌తో జరుపుతున్న సమయంలో రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా గాజా యుద్ధం ముగించాలని ఆశిద్దాం. ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు వలన, ఘర్షణలు వలన, ప్రకృతి వైపరీత్యాల వల్ల, భూకంపాలు సునామీలు వలన, వాతావరణ మార్పులు వలన కూడా సరైన మంచినీరు మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడం జరుగుతుంది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి తదితర అంతర్జాతీయ సంస్థలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో నైజర్, సౌత్ సుడాన్, ఆఫ్రికా దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో అత్యంత వెనుకబడిన దేశాలుగా నమోదు అయ్యాయి. ఇక ప్రపంచంలోనే క్లీన్ టాయిలెట్ కలిగిన దేశంగా జపాన్ అవతరించింది. డెన్మార్క్, బ్రిటన్, ఫిన్లాండ్, స్వీడన్ వంటి దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక భారతదేశంలో 2019-21 నివేదిక ప్రకారం 69.3 శాతం మందికి మరుగుదొడ్ల సౌకర్యాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నేటికీ 19.4శాతం మంది మనదేశంలో బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. దాదాపు సగం మంది గ్రామ జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నట్లు సమాచారం. నేటికీ పట్టణ, నగర ప్రాంతాల ప్రజల్లో 6 శాతం మంది బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. 2014 అక్టోబర్ 2వ తేదీన దేశ వ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్ మిషన్' ప్రారంభించినా నేటికీ అందరికీ టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. 80మిలియన్ల టాయిలెట్ సౌకర్యాలు నిర్మించారు. 419జిల్లాలను " ఫ్రీ ఫ్రం ఓపెన్ డిఫికేషన్'గా ప్రకటించారు. 71శాతం వరకు మరుగుదొడ్ల సౌకర్యాలు లభించినట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తగిన నిధులు మంజూరు చేయాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థ, ఆరోగ్య, విద్యా, మున్సిపల్, నగర తదితర శాఖలకు మంచినీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి సదుపాయాలకు తగిన నిధులు విడుదల చేయాలి. అదే సమయంలో పని ప్రదేశాల్లో కూడా ఈ వసతులు ఏర్పాటు చేయాలి. కార్మికశాఖ తగిన పర్యవేక్షణ చేయాలి. సామాజిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. ఎకో ఫ్రెండ్లీ, విఐపి వంటి టాయిలెట్ నిర్మాణాలతో మరెంతో ముందుకు సాగాలి. ముఖ్యంగా ప్రజలు, పౌర సమాజం అవగాహన కలిగిఉండాలి. మనదేశంలో కేరళ, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, లక్షద్వీప్ వంటి రాష్ట్రాల్లో 100 వంద శాతం మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించి దేశంలోనే ముందు వరుసలో ఉండుట అభినందనీయం. ఇక స్వచ్ఛ ఆంధ్ర, తెలంగాణ అని మన తెలుగు రాష్ట్రాలు కార్యక్రమాలు చేపట్టారు. నాడు నేడు వంటి పథకాలు అమలు ద్వారా ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్ సౌకర్యాలు, మంచినీటి సౌకర్యాలు, అందుబాటులోకి వచ్చాయి. ఇంకా ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ప్రపంచ ప్రజలందరికీ ప్రాథమిక హక్కుగా మరుగుదొడ్లు, మంచినీరు, శానిటేషన్ ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి అన్ని సంస్థలూ, మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుకుందాం. మనదేశం త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఆవిర్భావించాలన్నా అందరికీ టాయిలెట్, మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవడంతోపాటు వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారానే సాధ్యం అవుతుంది అని గ్రహించాలి.




# కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు



**ఇంఫాల్, నవంబరు 18:** మణిపూర్‌లోని జిరిబాం జిల్లాలో నెలకొన్న తీవ్రస్థాయి ఉద్రిక్తతలను చల్లార్చేందుకు కేంద్రం 50 కంపెనీల కేంద్ర సాయుధదళాలను పంపించింది. ప్రస్తుతం ఈశాన్యరాష్ట్రంలో పరిస్థితి అల్లకల్లోలంగా మారడంతో ఇప్పటికే ఆరుపోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని మళ్లీ అమలుచేసింది. హింసాత్మక ప్రాంతాల్లో మంత్రిత్వశాఖ పంపించిన టీమ్ పరిశీలిస్తుందని, పరిస్థితిని క్రోడీకరించి సమగ్ర నివేదిక ఇస్తుందని హోంశాఖ వెల్లడించింది. ముందురోజే కేంద్రహోంమంత్రి అమిత్‌షా తన ఎన్నికల ప్రచారపర్యటనను రద్దుచేసుకుని రాజధానిలో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. అదేవిధంగా మరో ఈశాన్యరాష్ట్రంలోని ప్రముఖ పార్టీ మేఘాలయ ముఖ్యమంత్రి నేతృత్వంలో నడుస్తున్న ఎన్‌పిపి మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుం టున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. హిం దూతెగకు చెందిన మైయిటీ జాతికి, క్రైస్తవులుగా ఉన్న కుకీ జాతిమధ్య నడుస్తున్న ఈవైరం గత ఏడాదినుంచే కొనసాగుతోంది. జాతుల ఆధా రంగా వారినిసైతం ఎస్టీలుగా పరిగణించేందుకు నిర్ణయించడంతోనే ఈ వివాదం లేచింది. తాజాగా వెల్లువెత్తిన హింస బిజెపి ఎమ్మెల్యేలు, మంత్రులే లక్ష్యంగా సాగింది. నలుగురు ఎమ్మె ల్యేలు, ఆరోగ్యమంత్రి సపంరంజన్ ఇంటిపైనా మిలిటెంట్లు దాడులకు దిగారు. గతవారంలోనే ఆరుగురిని కిడ్నాప్‌చేసిన మిలిటెంట్లు చివరికి వారిని హతమార్చడంతో హింస మనరింతగా పెరిగింది. ఆరుగురులో ముగ్గురు మహిళలు, మరోముగ్గురుచిన్నారులు కూడా ఉన్నారు. వీరిని కుకీ మిలిటెంట్లే కిడ్నాప్‌చేసారని,జిరిబామ్ జిల్లానుంచి వీరిని తీసుకెళ్లినవారిని ఐదురోజుల తర్వాత పొరుగునే ఉన్న అస్సాంలో హత్యచేసి పడేసినట్లు మణిపూర్‌ప్రభుత్వం ప్రకటించింది. దీనితోమణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. రాష్ట్ర ప్రభుత్వం, నిరసనకారులమధ్య భీకర పోరు సాగుతోంది. ఆదివారం ఒక 21 ఏళ్ల ఒక నిరసనకారుడు కాల్పుల్లో చనిపోయాడు. అయితే ఎవరు ఆతనిపై కాల్పులుజరిపారన్నది తెలి యరాలేదు. పోలీస్ కమాండోలు అల్లరిమూ కలను చెదరగొట్టేందుకు గాలిలోకి కాల్పులు జరిపారు. ఇదే అదనుగా కొందరు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారని, ఆ కాల్పుల్లోనే 21 ఏళ్ల అతింబా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో నిరసనకారుల గ్రూప్ సిఆర్‌పిఎఫ్‌తో తలపడింది. పదిమంది కుకీ మిలిటెంట్లు ఈ కాల్పుల్లో చని పోయారు. ఈమిలిటెంట్ల శవాలు భద్రపరిచిన ఆసుపత్రి చుట్టూ కుకీ తెగ ప్రజలు చుట్టుముట్టి నిరసన తెలిపారు. రవాణాను స్తంభింపచేసారు. చనిపోయిన పదిమంది కూడా గ్రామ వలంటీర్లని వారిని చంపేసారని చెపుతున్నారు. ఇక రాజకీయాలపరంగాచూస్తే మేఘాలయ నేషనల్ పీపుల్స్ పార్టీ బిజెపికి మద్దతు ఉపసంహరిం చింది. ఈ సంక్షోభం నివారించడంలో పూర్తిగా విఫలం అయిందని అందువల్లనే తాము మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. ఎన్‌పిపికి 60 మంది సభ్యులున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపికి 32 మంది ఎన్నిక కావడంతో మద్దతు పెరిగింది.

# ఫాల్కన్-9 రాకెట్ ద్వారా జిశాట్-20ప్రయోగం




### స్పేస్ ఎక్స్‌తో ఇస్రో తొలి వాణిజ్య ఒప్పందం

### ఇక మారుమూల పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 18 ప్రభాత వార్త:** దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ అతిపెద్ద ఉపగ్రహాన్ని రూపొందించింది. 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్-20 ఉపగ్రహం మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా స్పేస్ ఎక్స్ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి అంతా సిద్ధం చేశారు. స్పేస్ ఎక్స్‌తో ఇస్రో వాణిజ్య ప్రయోగమిది. మన బాహుబలి రాకెట్ మార్క్3 నాలుగువేల కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవే శపెట్టే సామర్ధ్యం కలిగి ఉంది. అయితే ఇస్రో తాజాగా రూపొందించిన కమ్యూనికేషన్ శాటి లైట్ జిశాట్-20.. 4,700 కిలోల బరువు ఉం డటంతో ఇతర దేశం ప్రైవేటు రాకెట్ ద్వారా ప్రయోగించాల్సి వచ్చింది. ఎలాన్ మస్క్ ప్రైవేటు రాకెట్లు ఇటీవల ప్రపంచంలో ఎన్నో సరికొత్త అంతరిక్ష ప్రయోగాలకు కేంద్రంగా నిలిచాయి. ఇప్పుడు ఆ సంస్థ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా మన ఉపగ్రహాన్ని ప్రయోగి స్తున్నారు. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను ఇతర రాకెట్ ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగించినప్పటికీ స్పేస్ ఎక్స్‌తో ఇది తొలి ప్రయోగంకావడం విశేషం. అంతా సక్ర మంగా జరిగితే మంగళవారం ఉదయానికల్లా మన ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యకు చేరి టిపి కబురు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతు న్నారు.

ఈ ఉపగ్రహంలోని శక్తివంతమైన ఉపకరణాలువిమానాలలో ఇంటర్నెట్ సేవలకు కూడా ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన ఆప్ మాజీ మంత్రి




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆప్ ఎమ్మెల్యే, ఢిల్లీ సర్కారులో రవాణా మంత్రిగా పనిచేసిన కైలాస్ గెహ్లోట్ పార్టీకి రాజీనామాచేసిన మరుసటిరోజే బిజెపిలో చేరిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని సీనియర్ అయిన నాయకుడు దారిమార్చుకుని కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్‌ఖట్టర్, హర్ష్ మల్హోత్రాల సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. సోమవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమం రెండుపార్టీల్లోను ప్రకంపనలు రేపింది. పార్టీలోచేరిన తర్వాత కైలాష్ మాట్లా డుతూ తనకు ఈ మార్పు అంత సులువైన దని, అన్నాహజారే ఉద్యమం సమయం నుంచి కూడా తాను ఆమ్ ఆద్మీపార్టీతో ఉన్నానని, ఢిల్లీ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగాను మంత్రిగా కూడా విరామం లేకుండా పనిచేసానని గెహ్లోట్ అన్నారు. కొందరు చెపుతున్నట్లు ఇడిసి ఒత్తిళ్లతో తీసుకున్న నిర్ణయం కాదని, ఒత్తిడితో తీసు కోలేదని, అలాంటి నిర్ణయాలకు తాను దూరం అని అన్నారు. అలాగే దర్యాప్తు సంస్థలనుంచి కూడా తనకు ఎలాంటి ఒత్తిళ్లు లేవన్నారు. 2015నుంచి తాను ఆప్‌లో సభ్యుడినని, ఎమ్మెల్యే ఆ తర్వాత మంత్రిని అయ్యానన్నారు.

ఒత్తిడి లొంగి తానేమీ ఎప్పుడూ ఏపనికూడా చేయలేదన్నారు. పార్టీ విలువల్లో ఆప్ రాజీ పడిపోయిందని కేజ్రీవాల్‌కు ప్రధాని కావాలన్న అభిలాష పెరిగిపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేయడంలేదన్నారు. సిబిఐ, ఇడి వంటి దర్యాప్తు ఏజెన్సీలకు భయ పడి తాను పార్టీ మారినట్లుచేసిన ఆరోపణల్లో కూడా ఎంత మాత్రం వాస్తవంలేదన్నారు. అనేక అంశాలకు సంబంధించి ఆప్ తన ప్రతిష్టను కోల్పోతున్న దన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం ఈ రాజీనామాపై ఇప్పటివరకూ మౌనం గానే ఉన్నారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపట్ల ఆయన స్పందించలేదు. సీనియర్ నాయకుడు దుర్గేష్ పాఠక్‌కు మైక్ ఇచ్చేసారు.

పాఠక్ మాట్లాడుతూ కొన్ని నెలలపాటు గెహ్లోట్‌పై దాడిచేసి ప్రశ్నల వర్షం కురిపిం చారని, ఈ ఒత్తిడికి తట్టుకోలేకనే పార్టీ మారారని స్పష్టంచేసారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడునెలల గడువు మాత్రమే ఉన్న తరుణంలో గెహ్లోట్ రాజీనామా ఇపుడు ఆప్ రాజకీయాల్లో చర్చకు తావిచ్చింది. అదేవిధంగా బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే మీనా కూడా రాజీ నామాచేసి ఆప్‌లో చేరడం కొంత ఊరటనిచ్చే అంశం.

# సీనియర్ల ర్యాగింగ్‌కు వైద్యవిద్యార్థి మృతి

### గుజరాత్‌లో దారుణఘటన

**న్యూఢిల్లీ, నవంబరు 18:** గుజరాత్‌కేంద్రంగా కొన సాగుతున్నవైద్యకళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థి ర్యాగింగ్‌కు గురయి స్పృహతప్పి చికిత్స పొందుతూ చనిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అనిల్‌మెథానియా అనే విద్యార్థి ధర్‌పూర్‌పటాన్‌లోని వైద్యకళాశాలలో చేరాడు. జిఎంఇఆర్‌ఎస్ మెడికల్‌కళాశాలలో చేరినట్లు ఆతడి తల్లిదండ్రులు తెలిపారు. మూడో సంవ త్సరం విద్యార్థులు, హాస్టల్‌లో మూడు గంటల పాటు నిల్చుండబెట్టి వేధింపులకు గురిచేసినట్లు తేలింది. పరిచయం, లేదా ఇంట్రోడక్షన్ ఇటీవలికాలంలో రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో సీనియర్లు ర్యాగింగ్ తీవ్ర అయిందని ప్రెసిడెన్సు పదేపదే వేధిస్తున్నట్లు కూడా ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మూడు గంటలపాటు అలాగే నిలుచోవడంతో 18ఏళ్ల అనిల్ స్పృహ తప్పి పడి పోయాడు. ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కు వాంగ్మూలమిస్తూ తనను మూడు గంట లపాటు నిల్చోబెట్టారని చెప్పాడు. వెనువెంటనే ఆసుపత్రిలోనే చనిపోయినట్లు తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం పంపించామని కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అనిల్ సోదరుడు ధర్మేంద్ర మాట్లాడుతూ కుటుంబం గుజరాత్‌లోని సురేంద్రనగర్‌జిల్లాలో ఉంటున్నదని, పటాన్‌కు 150 కిలోమీటర్లదూరం అని కాలేజీనుంచి ఫోన్‌కాల్ వచ్చినవెంటనే తాము అక్కడకు వెళ్లామని, మూడో సంవత్సరం సీనియర్లు ర్యాగింగ్ చేయడం వల్లనే ఇలా జరి గిందని వాపోయాడు. విద్యార్థి స్పృహతప్పినట్లు తెలియగానే తాము ఆతడిని ఆసుపత్రిలో చేర్చామని పరిస్థితి విషమించి చనిపోయినట్లు వైద్యులు తెలిపారన్నారు. పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చామని కఠిన చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. సీనియర్ పోలీస్ అధికారి కెకె పాండ్య మాట్లాడుతూ విద్యార్థి తండ్రి ఒక ఫిర్యాదుచేసారని ప్రమాదవశాత్తు మృతికింద కేసు నమోదు చేసామన్నారు. పోస్టు మార్టం నివేదికరాగానే వివరాల వేగవంతంచేసి నివేదిక ఇస్తామన్నారు. పూర్తి వివరాలు అంద గానే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. అలాగే కళాశాలనుంచి కూడా సమగ్ర సమాచారం రాబడుతున్నట్లు తెలిపారు. కాగా ర్యాగింగ్‌కు సంబంధించి 15 మంది విద్యార్థుల పేర్లు ఎఫ్ఐ ఆర్‌లో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఓవర్ల యుజిసి, ఉన్నతవిద్యాశాఖలు కళాశాలల్లో ర్యాగింగ్‌ను నిషేధించినప్పటికీ అన్ని రెసిడెన్షి యల్ క్యాంపస్‌లలో కొనసాగుతూనే ఉండటం గమనార్హం.



# పెళ్లికొడుకు కోసం 3 గంటలు నిలిచిన ఎక్స్‌ప్రెస్ ట్రైన్




**గువాహతి, నవంబరు 18:** పెళ్లికొడుకు కోసం బస్సులు ఆపిన సంఘటనలు కోకొల్లలుగా చూసాం.కానీ ఒక రైలును గంటలకొద్దీ నిలిపి ఉంచడం బహుశా దేశ చరిత్రలోనే ఇదే మొద టిసారి అని చెప్పాలి. పశ్చిమబెంగాల్‌లో ఈ అరుదైన సంఘటన జరిగింది. ముంబయికి చెందిన చంద్రశేఖర్ వాఘ్ అనే యువకుడి వివాహం అస్సాంలోని గువాహతి అమ్మాయితో నిశ్చయించారు. చంద్రశేఖర్ ఈనెల 14న 34 మంది కుటుంబసభ్యులతో కలిసిముంబయి నుంచి బయలుదేరి 15న హౌరా చేరుకుని అక్కడినుంచి గువాహతి వెళ్లేందుకు రైలు టికెట్లు బుక్ చేసుకున్నారు. అక్కడివరకూ బాగానే ఉన్నా ఆ తర్వాతనే అసలు సమస్య మొదలైంది. వారు ఎక్కిన గీతాంజలి ఎక్స్‌ప్రెస్ మూడున్నర గం టలు ఆలస్యం అయింది. ఇంత లేటుగా వెళితే హౌరాలో వారు ఎక్కాల్సిన సరైఘాట్ ఎక్స్‌ప్రెస్ అందుకోలేమని అదే జరిగితే సమయానికి గువాహతి చేరుకోలేమని భావించినచంద్రశేఖర్ వెంటనే అత్యవసర సాయం కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేశాఖను ట్యాగ్‌చేస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చంద్రశేఖర్ కలిగిన ఆసక్తి ర్యాన్‌కి స్పందించిన రైల్వేశాఖ గీతాంజలి ఎక్స్ ప్రెస్ వచ్చేవరకూ హౌరాలో సరైఘాట్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపి ఉంచాలని రైల్వేఅధికారులను ఆదేశించింది.చంద్రశేఖర్ బృందం హౌరా చేరుకున్నాక సరైఘాట్‌ఎక్స్‌ప్రెస్ కదిలింది. తన పెళ్లికి సమయానికిచేరుకునేలా సహకరించి నందుకు రైల్వేశాఖకు, అధికారులకు చంద్రశేఖర్ థ్యాంక్స్ చెప్పాడు. అయితే 30 మందికోసం వందలమందిని వేచివుంచేలా చేసిన రైల్వేపై ప్రయాణీకులు నెటిజన్లు మండిపడుతున్నారు. ఒకరైలు ఆలస్యమైందని ఇంకో రైలును ఎక్కువ గంటలు ఆలస్యంగా నడపడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గీతాంజలి ఎక్స్‌ప్రెస్ విష యంలో సమయపాలన పాటించడంలో విఫ లం అయి ఈ రకంగా క్రెడిట్ తీసుకుంటున్నా రంటూ నెటిజన్లు మండిపడ్డారు.

# రాజభవనంలో దొంగలు పడ్డారు!



### ప్రిన్స్‌చార్లెస్ దంపతుల విండ్సర్ ప్యాలెస్ నుంచి ట్రక్కు, బైక్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

**లండన్, నవంబరు 18:**బ్రిటన్‌రాజు కింగ్ ఛార్లెస్ నివాసంలో దొంగలు పడ్డారు. ఒక ట్రక్కు, మరో క్వాడ్‌బైక్ (నాలుగు చక్రాల బైకు)ను ఎత్తుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్యాలెస్‌లో చోరీజరగడం కలకలం రేపింది. భద్రతా వైఫల్యంపై అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అక్టోబరులో జరిగిన ఈ చోరీకి సంబంధించినవివరాలు తాజాగా బయ టకు వచ్చాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం ప్రిన్స్ ఛార్లెస్ దంపతులు వారంలో రెండురోజులు విండ్సర్ ప్యాలెస్‌లో గడుపుతు టారు. ఈ భవనానికిపక్కనే ఐదు నిమిషాల నడకదూరంలోయువరాజు ప్రిన్స్ విలియమ్స్ దంపతుల నివాసం అడెలైడ్ కాటేజ్ ఉంది. ఈ క్రమంలోనే అక్టోబరు 13న విండ్సర్ క్యాజిల్‌లో దొంగతనం జరిగింది. అర్ధరాత్రి ప్రాంతంలో ఇద్దరు దొంగలు ఫెన్సింగ్‌దూకి విండ్సర్ క్యా జిల్ ఎస్టేట్‌లోకి ప్రవేశించారు. నేరుగా సెక్యూ రిటీజోన్‌లోని ఓ ఫామ్ వద్దకు వెళ్లి అక్కడున్న ట్రక్కును, బైక్‌ను ఎత్తుకెళ్లారు. ట్రక్కుతోగేటును ఢీకొట్టి పారిపోయారు. ఆ సమయంలో రాజదంపతులు క్యాజిల్‌లో లేరని తెలుస్తోంది. అయినా కూడా తరచూ రాజ దంపతులు వచ్చిపోయే భవనం కావడంతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. రాత్రిపగలు తేడా లేకుండా సిబ్బంది పహారా కాస్తుంటారు. ఎస్టేట్‌లో సెక్యూరిటీ అలారం కూడా ఉంటుంది. అను మానాస్పద కదలికలు కనిపిస్తే అలారం మోగు తుంది. ఇంతభద్రత ఉన్నప్పటికీ దొంగతనం జరగడంపై అధికారుల్లో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. దొంగలు ట్రక్కును తీసుకెళుతుంటే అలారం ఎందుకు మోగలేదు. దొంగలు ఫెన్సింగ్ దూకినా సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారనేది ప్రశ్నార్థకంగా మా రింది. దీనిపై భద్రతా సిబ్బంది విచారణ జరుపుతున్నట్లు సమాచారం.



## 110 మందిలో 99 మందిని తొలగించిన సిఇఒ

**వాషింగ్టన్, నవంబరు 18:** అమెరికాలోని ఒక కంపెనీ బాస్ తన ఉద్యోగుల్లో 99మందిని తొల గించాడు. తాను ఏర్పాటుచేసిన సమావేశానికి రాకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సిఇఒ. ఏకంగా 99 మందిని తొలగిస్తూ లేఖలు పంపిం చాడు. కంపెనీలో పనిచేస్తున్న 110 మంది కాగా అందులో 99 మందిని తొలగించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన గతనెల 13న చోటుచేసుకోగా అదే కంపెనీలో పని చేస్తున్న ఓ తాత్కాలిక ఉద్యోగి సోషల్ మీడి యాలో పోస్టుచేయడంతో తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోప్రముఖ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ రెడ్డిట్ పోస్టువర్గం ఓ మ్యాజిక్ కంపెనీ సిఇఒ బాల్విన్ అక్టోబరు 13న తన ఉద్యోగులతో మీటింగ్‌పెట్టాడు. దీనిపై కంపెనీ లోని మొత్తం 110 మంది ఉద్యోగులకు సమా చారం ఇచ్చాడు. అయితే మీటింగ్‌కు కేవలం 11 మంది మాత్రమే రావడంతో ఆగ్రహానికిగురైన బాల్విన్ మీటింగ్‌కు రానివాళ్లందరినీ ఉద్యోగంలోనుంచి తీసేసాడు. ఉద్యోగులకు ఒక సందేశం ఇస్తూ ఈరోజు మీటింగ్‌కు హాజరుకాని వారిని ఉద్యోగంలోనుంచి తీసేస్తున్నానంటూ అధికారికంగా ప్రకటించాడు. మీటింగ్‌కు రాని 99 మంది ఉద్యోగులు వెంటనే తమ దగ్గర ఉన్న కంపెనీ వస్తువులను అప్పగించి అన్ని అకౌంట్లనుంచి లాగౌట్ కావాలనివ ఎప్పుడు ఆ తర్వాత క్రమం కూడా ఉద్యోగులకు ఉండకూడదని వారంతా బయటకు వెళ్లిపోవాలని ఆదేశించాడు. సిఇఒ బాల్విన్ పెట్టిన ఈ సందేశం ఓ తాత్కా లిక ఉద్యోగి స్క్రీన్‌షాట్ తీసి రెడ్డిట్‌లో పోస్టుచేసాడు. ఈ పోస్టుకాస్తా వైరల్ కావడంతో సదరు కంపెనీ బాస్‌తీరు అమెరికాలో తీవ్ర విమర్శలు పాలయింది.

# బిజెపి ఎంపి విందులో గందరగోళం..

### మటన్ వార్ అంటూ విమర్శించిన సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్

**లక్నో, నవంబరు 18:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జా పూర్‌లో ఇటీవల బిజెపి ఎంపి ఇచ్చిన విందులో గందరగోళపరిస్థితులు చోటుచేసుకున్నాయి. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడమే అందుకు కారణ మైంది. ఇది కాస్త రాజకీయంగా విమర్శలకు దారితీసింది. వివిధ రకాల యుద్ధాలను చూశా నని, కానీ ఈ మటన్ యుద్ధం మాత్రం చరిత్ర లో నిలిచిపోతుందని సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు. మీర్జాపూర్ లోని తన ఆఫీస్‌లో బిజెపి ఎంపి వినోద్‌కుమార్ బింద్ ఇటీవల విందు ఇచ్చారు. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరైతే ఏకంగా వడ్డించేవారిపై చేయి కూడా చేసుకున్నారు. తర్వాత కొందరు బిజెపి నేతలు జోక్యంతో ఆ గొడవ సద్దుమణిగింది. దీనిపై ఎంపి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కానీ వినోద్ కుమార్ కార్యాలయానికి చెందిన వ్యక్తి ఒకరు మాట్లాడుతూ ఆదంతా మద్యం తాగిన కొందరు వ్యక్తులు చేసిన హంగామా అని అన్నారు. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో అఖిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. మీ నియోజ కవర్గంలో ఎన్నో ఘటనలు వెలుగుచూశాయి. కానీ మటన్ వార్ కూడా జరిగిందని నాకు తెలియనేలేదు. నేను ఎన్నో యుద్ధాలను చూశానుకానీ ఈ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని అని సెటైర్లు వేశారు. వినోద్‌కుమార్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించడంతో మీర్జాపూర్‌లోని మఝవాన్ అసెంబ్లీస్థానం ఖాళీ అయింది. దాంతో నవంబర్ 20న అక్కడ ఉప ఎన్నిక జరగ నుంది. ఆ స్థానంలో విజయం కోసం సమాజ్‌వాది పార్టీ, బిజెపి మధ్య పోటీ నెలకొంది.



రావడంతో అఖిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు

# అదానీ కోసమే మోడీ ఏక్‌హైతో సేఫ్‌హై..

### రాహుల్ గాంధీ విమర్శలు




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం కేవలం ఆయన వ్యా పారమిత్రుల కోసమేనని ఏఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలతో ధ్వజమెత్తారు. మహారాష్ట్రప్రయోజనాలకంటే ఆయన మిత్రుడు బిజినెస్ టైకూన్‌గౌతమ్ అదానీ ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని అన్నారు. ఈనెల 20వ తేదీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎ న్నికల నేపథ్యంలో సోమవారం మీడియాతో మాట్లాడిన రాహుల్ తన వాదనకు బలం చేకూర్చే రెండు పోస్టర్లను ప్రదర్శించారు. మొదటి ఫోటోలో ప్రధానిమోడీ అదానీ ఉన్నారు. దానిపై ఏక్‌హైతో సేఫ్ హై అనే క్యాప్షన్ ఉంది. ఒకరితో ఒకరు కలిసి ఉన్నంతవరకూ వారిద్దరూ సేఫ్‌గా ఉంటారని రాహుల్ ఈఫోటోపై వ్యాఖ్యలు చేసారు. రెండో ఫోటోలో అదానీ గ్రూప్ ధారావి దాస్తున్న ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సం బంధించింది. సురక్షితంగా ఉండటం అంటే ముంబై సంపదకు సంబంధించిన విషయమని బిజెపి సారథ్యంలోని ప్రభుత్వం మద్దతుతో ఆ సంపదను అదానీ టార్గెట్ చేసుకున్నారని ఆరోపించారు. రాజకీయ యంత్రాంగం యావత్తు ధారావి రీడవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అనం బద్ధమైన రీతిలో ఒక వ్యక్తికి ప్రయోజనంచేకూర్చి పెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నమని తెలిపిన విధానంతో తాము ఏకీభవించడంలేదని దేశంలోని అన్ని నౌకాశ్రయాలు విమానాశ్రయాలు దేశసంపద ఒకే వ్యక్తికి కట్టబెడుతున్నారని రాహుల్ విమర్శించారు. ఎంవిఏ కూటమి అధి కారంలోకి రాగానే ధారావి ప్రాజెక్టు టెండర్లను రద్దుచేస్తామని థాకరే చేసిన హామీకి కట్టుబడి ఉంటామన్నారు.

# అత్యధికంగా అణ్వస్త్రాలను సిద్ధం చేయండి

### ఉత్తర కొరియా నియంత కిమ్ ఆదేశాలు



**ప్యాంగ్యాన్, నవంబరు 18:** అపరిమిత సంఖ్యలో అణ్వాయుధాలను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ తన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమెరికా ను అడ్డుకునేందుకు ఈ వ్యూహాన్ని అనుసరిం చాలని సూచించినట్లు తెలుస్తోంది. అమెరికాలో ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి కిమ్ మరింత దూకుడు పెంచారు. ఇటీవల తన అధికారులతో ఉత్తరకొరియా అధినేత సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతో కలిసి అమెరికా అణ్వస్త్ర వ్యూహాలకు పదును పెట్టా లని ఖండించారు. జపాన్‌తో కలిసి ఆసియా నాటో ఏర్పాటు చేయాలన్న ఆలోచనలను ఆయన తప్పుపట్టారు. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు వాషింగ్టన్ సహకరించడాన్ని ఆయన విమర్శిం చారు. మాస్కోపై ఉక్రెయిన్‌ను పశ్చిమదేశాలు పావుగా వాడుకుంటున్నాయన్నారు. అమెరికా సైన్యం తన బలగాలను పెంచుకోవడానికి ఈ యుద్ధాన్ని ఆయుధంగా మలుచుకోవడని ఆరోపిం చారు. ఇటీవల కాలంలో కిమ్-పుతిన్ బంధం బలపడింది. సరిహద్దు వ్యవస్థ యుద్ధానికి తెరతీసేలా ఈ యుద్ధంలో ఐరోపాదేశాల సేనలు ఉక్రెయిన్‌పై పోరాడుతున్నాయి. కాకపోతే రష్యాకు సహకారంపై ప్రత్యక్షంగా ఇప్పటివరకు కిమ్‌జోంగ్ ఉన్ బహిరంగంగా అంగీకరించలేదు. మరోవైపు దక్షిణ కొరియా, అమెరికాపై దాడి చేయడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను కిమ్ సేనలు వేగంగా పెంచుకుంటున్నాయి. అణ్వా యుధాలు, ఖండాంతర క్షిపణులను వేగంగా తయారుచేస్తోంది. కిమ్ సాయానికి ప్రతిగా రష్యాకు చెందిన నిపుణులు ఉత్తర కొరియా అణ్వాయుధాల అభివృద్ధి, క్షిపణుల తయారీలో సాయం చేస్తున్నారని ఇటీవల అమెరికా ఎన్‌ఎస్ఎ జాక్‌సలీవాన్ వ్యాఖ్యానించారు. అం తేకాదు ఉత్తర కొరియా త్వరలోనే న్యూక్లియర్ పరీక్ష నిర్వహించవచ్చని దక్షిణ కొరియా ఇంటెలి జెన్స్ సంస్థలు రెండు వారాల క్రితం నివేదికలు ఇచ్చాయి. దీనికి తగ్గట్టే తాజాగా కిమ్ ప్రకటన వెలువడంతో కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు మరింత రాజేసినట్టయింది.

# మా తప్పులను కొందరు ఉపయోగించుకున్నారు

### కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**ఒట్టావో, నవంబరు 18:** కెనడా వలసల నియం త్రణ విధానంలో సహేతుకతను ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడించారు. ఈ మేరకు 7 నిమిషాల వీడియోను విడుదల చేశారు. కొందరు దుర్మార్గులు వ్యవస్థలోని లోపాలను వాడుకుని ప్రజలను దోచుకుంటున్నారని ట్రూడ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమాయ కులైన వలసదారులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డిప్లొమాలు పూర్తి చేయిస్తామని, పౌరసత్వం తెల్లిగా లభిస్తుందని ఆశలు చూపి మోసం చేస్తున్నా న్నారు. ఈ సమస్యలు పరిష్కరం చడానికే సరికొత్త పాలసీని తీసుకొచ్చామన్నారు. దీనిలో భాగంగా రానున్న మూడేళ్లలో తాత్కాలిక, శాశ్వత నివాసాల కోసం వచ్చే వారి సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. కోవిడ్ తర్వాత ఉద్యోగుల కొరతను తగ్గించేందుకు వలస విధానంలో చేసిన మార్పులను ఫేక్ కాలేజీలు, భారీ కార్పొరేషన్లు తమ లాభాల కోసం దానిని దుర్వినియోగం చేశా యన్నారు. 'ఇక తాత్కాలిక ఉద్యోగులు కూడా మా శ్రామి కశక్తిలో భాగమయ్యారు. దీంతో మేము ఇమ్మిగ్రే షన్లను స్థిరీకరించాము. ప్లాన్ చేసేటట్లు వారిని పేద్దరికపాలకు తప్పుతుంది. డిమాండ్ ఆధారం గానే మా వలస విధానం ఉంటుంది. ప్రస్తుత మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకుని దీనిని సమతౌల్యంగా ఉం డేట్లు చూసుకోవాలి. చాలా సంస్థలు, పరిశ్రమలు వలస కార్మికులను ఆహ్వానిస్తున్నాయి. కానీ, ఇక్కడి హౌసింగ్, ఆరోగ్య సౌకర్యాలు, సోషల్ సర్వీస్ అంతే వేగంగా విస్తరించడం లేదు. వలస విధానంలో తాజా మార్పులతో ఇక్కడి కమ్యూని టీలు లక్ష్యకొట్టే ఇళ్ల నిర్మించి సిద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది' అని ట్రూడో వివరించారు.



# దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ఏలూరు, **నవంబర్ 18 ప్రభాతవార్త:** కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నూజివీడుకు చెందిన కె. సంజనాప్రియకు వీల్ చైర్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సంజనాప్రియను పలకరిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి సహాయంగా ఉంటామన్నారు. దివ్యాంగులు వీల్ చైర్స్ లేక నడవలేని స్థితిలో ఉన్నవారికి చాలా సహాయంగా ఉపయోగపడే వీల్ చైర్స్ నందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలైన సంజనాప్రియ అర్జీని పరిశీలిస్తూ ఆమెకు ప్రస్తుతం అందుతున్న ఆరువేల పెన్షన్ ను 15 వేలకు పెంచే విషయంపై అవసరమైన చర్యలు తసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిఇఓ వెంకట లక్ష్మమ్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రాజధాని అమరావతిని... నిలబెట్టిన ఘనత షరీఫ్ దే....

- ఆయన నిజాయితీకి అదో ముచ్చుతునక...
- నూతనంగా పదవులు పొందిన నేతలకు సత్కారం
- రామ్ రహీంలా మా స్నేహం నిలిచింది... కొత్తపల్లి



**ప్రభాత వార్త నరసాపురం**
:రాజధాని అమరావతి విషయంలో ఆనాడు వైసిపి ప్రభుత్వం శాసనమండలిలో ఎంత ఒత్తిడి చేసినా బిల్లు ఏకగ్రీవం కావాలని పట్టుబట్టిన ఏమాత్రం జంకకుండా బిల్లును వెనక్కి పంపుతూ నిజాయితీగా కట్టుబడి గట్టి నిర్ణయం తీసుకున్న ఘనత ఆనాడు శాసనమండలి చైర్మన్ గా ఉన్న షరీఫ్ దని రాష్ట్ర పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు అన్నారు. రాజకీయాల్లో ఎగుడు దిగుడులు ఉంటాయని ఎప్పుడు సాఫీగా సాగదని కొన్ని సందర్భాల్లో పార్టీ యొక్క ప్రయోజనాలను ఆశించి త్యాగాలకు సిద్ధం కావాలని నమ్మిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేయటం చంద్రబాబుకు తెలిసిన ఏకైక సిద్ధాంతమని ఆయన అన్నారు. నరసాపురం తెల్లా కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన నూతనంగా పదవులు పొందిన నేతల సత్కార సభలో ఆయన మాట్లాడారు. నరసాపురం నియోజకవర్ టిడిపి ఇన్చార్జ్ రామరాజు అధ్యక్ష వహించారు. కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ షరీఫ్ ది తనది రామ్ రహీంల బంధం అన్నారు. ఆయన తాను రాజకీయంగా సుదీర్ఘ ప్రయాణం చేశామని స్వార్థం ఆశ లేకుండా రాజకీయాల్లో ఉన్నప్పుడే ప్రజలకు న్యాయం చేయగలుగుతామని అన్నారు. నరసాపురం అభివృద్ధి విషయంలో ఈ ప్రాంత ప్రయోజనాలను ఎవరు దెబ్బతీసిన పార్టీ రహితంగా తాను ఎప్పుడూ ఉద్యమించానని ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. సిపిఐ నాయకుడు నెక్కంటి సుబ్బారావు లాంటి వ్యక్తులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారన్నారు. షరీఫ్ మాట్లాడుతూ తనకు ఏ అవకాశం వచ్చినా అది కార్యకర్తల ఆశీర్వాదమేనని నాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు తనకు ఎన్నో కీలక పదవులు ఇచ్చి ప్రోత్సహించారని కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ విప్పుగా నరసాపురం నియోజకవర్గం అభివృద్ధి చేయడం ఖాయమన్నారు. ఈ సభలో విప్ నాయకర్ డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు నక్కంటి సుబ్బారావు బిజెపి కన్వీనర్ మేకల సతీష్ పివిఆర్ ముత్యాలరావు కోటిపల్లి వెంకటేశ్వరరావు నాగరాజు మాజీ వైస్ చైర్మన్ నాగబాబు వాతాడు ఉమా రామరాజు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలను ఘనంగా సత్కరించారు.









# ఎన్నికల హామీల్లో భాగంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

**తణుకు ( ప్రభాత వార్త):** ఎన్నికల హామీల్లో భాగంగా ఇళ్లు లేనివారికి ఇళ్ల పట్టాలు కేటాయించాలని ఈమేరకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని సిపిఐ పార్టీ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సచివాలయాలవద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వ వార్డు సచివాలయం సెక్రటరీ దేవరకొండ రాజ్ కుమార్ కు వినతి పత్రం అందించి నాగరాజు మాట్లాడారు. పట్టణ ప్రాంతంలో ఇల్లు లేని పేద ప్రజలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు చాలీచాలని సెంటు భూమి ఇళ్ల స్థలాలకు కేటాయించిందని విమర్శించారు. అప్పటినుండి సిపిఐ పార్టీ అనేకసార్లు ఇళ్ల స్థలాలను పెంపుదల చేయాలని కోరుతూ పోరాటాలు నిర్వహించిన గత ప్రభుత్వం స్పందించలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేలా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ సమితి నాయకులు పులపర్తి సత్యనారాయణ,బొద్దాని మురళీకృష్ణ, బండి సత్యనారాయణ, పుట్ట అమ్మిరాజు, దేగల హనుమంతరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ళ స్థలాలు కోరుతూ సచివాలయాల వద్ద సిపిఐ ధర్నా

**ఉండి. నవంబర్18. ప్రభాతవార్త:** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు సన్నపాల శ్రీనివాసు, మండల కార్యదర్శి తమ్మన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఉ ండి, మహదేవపట్నం, అ ర్త మూరు, గ్రామాలలో ఆయా సచివాలయ కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మహా ధర్నా సోమవారం నిర్వహించారు. ఆయా సచివాలయ సిబ్బందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పూర్తి చేసిన దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు, శ్రీను, గొల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటంలో నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టి ఐదు నెలలు కావస్తున్న ఇళ్ల స్థలాలు ఊసే ఎత్తకపోవడం దారుణం అన్నారు. గత ప్రభుత్వం నివాసయోగ్యం కానీ అరకొర ఇళ్ల స్థలాలు ఇచ్చి చేతులు దులుపు కుందని విమర్శించారు. పాలకులు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శించారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారం చేపట్టిన తర్వాత మరో మాట మాట్లాడటం పాలకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదల తలరాత మారడం లేదని విమర్శించారు. గూడు నీడ లేని పేదలు గూడు కోసం నీడ కోసం నాన్న అవస్థలు పడుతున్నారని వారి అవస్థలు వర్ణనాతీతం అన్నారు. ప్రభుత్వం తక్షణమే పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగే కూటమి ప్రభుత్వము ఏరు దాటకముందు ఏరు మల్లయ్య ఏరు దాటేక బోడు మల్లయ్య అనే చందంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు సన్నపాల శ్రీనివాస్, కోన గొల్లయ్య, సంఘం మండల కార్యదర్శి తమ్మన శ్రీనివాస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి పత్తిగాద గణపతి, శాఖ కార్యదర్శి వీరన్నపల్లి పెద్దిలు, గంట బుజ్జమ్మ వీరన్నపల్లి మని, మఠ్రి మేరీ, వీరన్నపల్లి పెద్దిలక్ష్మి, కోన పూజిత, శ్రీ దుర్గ, భవాని, శ్రీ లక్ష్మీ దుర్గ, తంగెళ్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి సూర్యఘర్ ప్రజలకు వరం - పేద , మధ్య తరగతి వర్గాల వారికి 300 యూనిట్లు వరకు ఉచితం

## - సోలార్ పలకాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి - ఎలక్ట్రికల్. ఈ.ఈ . సత్యనారాయణ

**నూజివీడు, నవంబరు18 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ప్రజలకు వరమని నూజివీడు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథకం ద్వారా పేద , మధ్యతరగతి వర్గాల ప్రజలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందవచ్చు అన్నారు. ఇంటి పైకప్పులపై సోలార్ పలకాల అమర్చడం ద్వారా ఉదయం సూర్యోదయం నుంచి సాయంత్రం వరకు సూర్యరశ్మి ద్వారా వచ్చే ఎండ నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయబడుతుందన్నారు. ప్రజలు తమకు అవసరమైన విద్యుత్ వినియోగించుకుని మిగిలిన యూనిట్లను విద్యుత్ డిస్కములకు విక్రయించి ఆదాయం పొందవచ్చు అన్నారు. ఒక కిలో వాట్ కు రూ. 65 వేలు వరకు ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వం రూ.30 వేలు రాయితీ ఇస్తుందన్నారు. 2 కిలోవాట్లకు రూ 60 వేలు రాయితీ,3 కిలో వాట్ లకు రూ 78 వేలు రాయితీ లభిస్తుందన్నారు. లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వినియోగదారులకు విద్యుత్ బిల్లుల చెల్లింపు భారం లేకుండా ఆర్థిక స్వలంబన కలుగుతుందన్నారు. దరఖాస్తు చేసిన 30 నుంచి 45 రోజులు మధ్య సోలార్ కనెక్షన్ అమర్చబడుతుందన్నారు. వివరాల కోసం లైన్మెన్, మండలాల ఏఈ లను సంప్రదించాలన్నారు. ఆన్లైన్ పోర్టర్లు లో కూడా దరఖాస్తు చేయవచ్చని అన్నారు .9 గంటల పాటు నిరంతర త్రీ పేజ్ విద్యుత్ సరఫరా: వ్యవసాయానికి 9 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మెట్ట ప్రాంతమైన నూజివీడు డివిజన్లో రబీ సీజన్లో వ్యవసాయ బోర్ల ద్వారా అత్యధిక విస్తీర్ణంలో వ్యవసాయం కొనసాగుతుందన్నారు. రైతులు సాగు చేసే పంటలకు నీటి కొరత లేకుండా అవసరమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. డివిజన్లోని 8 మండలాలైన నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, విస్సన్నపేట, గంపలగూడెం, ఏ కొండూరు, తిరువూరు మండలాలలో 61 ఉప విద్యుత్ కేంద్రాలు ద్వారా వ్యవసాయానికి, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందజేస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు తమ పొలాలలో విద్యుత్తుకు అంతరాయంగా ఏమైనా చెట్లు, కరెంటు స్తంభాలు మరమత్తులకు గురవటం సంఘటనలు కనిపించినప్పుడు సంబంధిత ఏ.ఈ లా దృష్టికి తీసుకురావాలన్నారు. తమ సిబ్బంది వెంటనే వాటిని పరిష్కారం చేస్తారన్నారు. డివిజన్లో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆ ప్రభావం లేకుండా మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. తమ సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఉంటే , తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల వ్యవసాయ బోర్లకు సర్వీస్ చార్జీలు నెలకు రూ. 30 ప్రభుత్వ నిబంధనలు మేర చెల్లించాల్సి ఉందన్నారు. కొంతమంది రైతులు సంవత్సరాలు తరబడి ఈ చార్జీలు చెల్లించడం లేదన్నారు. అందరూ చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సెల్ నెంబర్.9493174284 కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు.



# గాయకుడు తాళ్లూరి బాలకృష్ణ గాత్రం అద్భుతం

**పెనుమంట్ర, నవంబర్-18, ప్రభాతవార్త:** సృష్టి లో శిశువులు, పశువులు, పాములు గాన రసానికి పరవశం చెందుతాయని ఆర్య సూక్తిని ఆచరణలో పెట్టి రాణిస్తున్న గాయకుడు తాళ్లూరి బాలకృష్ణ అని, ,లయబద్ధంగా అందునా స్త్రీ గొంతు తో రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల రసజ్ఞులను ముఖ్యంగా భక్తి గీతాలతో రంజింపచేస్తున్న బాలకృష్ణ స్వయం కృషితో పేదరికాన్ని అధికమించి రాణించటం స్ఫూర్తి దాయకం అని భగవాన్ బుద్ధ సేవా సమితి అధ్యక్షులు తాడిపర్తి సంపత్ రావు అన్నారు. మండలంలోని సత్యవరం గ్రామంలో జరిగిన సేవా కార్యక్రమంలో స్థానిక గాయకుడు బాలకృష్ణ కు 2024 సమతా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారంతో పాటు స్త్రీ గాత్ర శిఖామణి బిరుదు ను ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. నిర్వాహకుడు ఉన్నమట్ల మునిబాబు మాట్లాడుతూ విద్యా,కళా రంగాలకు చెందిన మాణిక్యాలను గత 25 సంవత్సరాలుగా వెలికి తీస్తున్న ట్రస్ట్ కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆలపించిన అమ్మ పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉ న్నమట్ల వెంకటరావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో 40 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కేతా రామకృష్ణ, దళిత గిరిజన ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మట్టి చంద్ర ప్రసాద్, వార్డు మెంబర్లు గడ్డం రాజేశ్వరి, గడ్డం రంగా గోగి బాబీ, పుట్ల ఈశ్వర్, నాని ఉన్నమట్ల ఇందిరాగాంధీ ,తాడి పర్తి తరుణ్ తదితరులు పాల్గొన్నారు



# మీకోసంలో వచ్చిన ఫిర్యాదులకు అధికారులు పరిష్కారం చూపాలి:కలెక్టర్ నాగరాణి

**భీమవరం నవంబర్ 18 ప్రభాతవార్త:** సోమవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నందు జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా 169 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కె.సి హెచ్ అప్పారావులతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం లో వచ్చిన ఫిర్యాదులకు మరింత నాణ్యమైన పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్ణీత గడువు దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దరఖాస్తుదారులకు జిల్లా అధికారులు జవాబుదారీతనంతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు.మీకోసం కార్యక్రమం అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలను జారీ చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులు సంబంధిత అధికారులు సరైన సమాధానంతో పరిష్కరించని కారణంగా రీఓపెన్ అవుతున్నాయి అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సిఎంఓ నుండి రీఓపెన్ ఫిర్యాదులను పర్యవేక్షణ చేసిన అనంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఫిర్యాదుదారులకు సరైన సమాధానంతో పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా. కెసిహెచ్ అప్పారావు. వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
**ఋణగ్రహీత చిరునామా:** మెస్సర్స్ జై కిసాన్ ఇంజినీరింగ్, **ప్రొప్రయిటర్ : శ్రీ మద్దుకూరి వెంకటేశ్వరరావు,** డి.నెం.1-47-31ఎ, కె.ఎన్. రోడ్డు, గొల్లగూడెం సెంటర్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101. **ప్రొప్రయిటర్ & హామీదారు: శ్రీ మద్దుకూరి వెంకటేశ్వరరావు,** తండ్రి : బాపిరాజు, డి.నెం.1-47-31, గొల్లగూడెం సెంటర్, కె.ఎన్. రోడ్డు, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101. **వ్యక్తిగత హామీదారు: శ్రీమతి మద్దుకూరి వెంకట కుమారి,** భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం.1-47-31, గొల్లగూడెం సెంటర్, కె.ఎన్. రోడ్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101. **వ్యక్తిగత హామీదారు: శ్రీమతి మద్దుకూరి సుశీల,** భర్త : బాపిరాజు, డి.నెం.1-47-31, గొల్లగూడెం సెంటర్, కె.ఎన్. రోడ్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101. **వ్యక్తిగత హామీదారు: శ్రీ మద్దుకూరి బాపిరాజు,** తండ్రి : వెంకట కృష్ణారావు, డి.నెం.1-47-31, గొల్లగూడెం సెంటర్, కె.ఎన్. రోడ్డు, కడకట్ల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101.

**సర్ / మేడమ్**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.02-05-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 01-05-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.6,82,11,365.28 పై.** (అక్షరాల ఆరు కోట్ల ఎనభై రెండు లక్షల పదకొండు వేల మూడు వందల అరవై ఐదు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.02.05.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.10.08.2023**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.15-08-2023న (ఈనాడు : పశ్చిమ గోదావరి జిల్లా (తెలుగు) మరియు హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.02-05-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి -1: (ఐటమ్ నెం.1,2,3 ప్రకారం) ఐటమ్ నెం.1:** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 544/1 లోని ఎకరా 1.30 సెంట్లు లేదా 6292 చ॥గ॥ల విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాట్ శ్రీమతి మద్దుకూరి వెంకట కుమారి, భర్త : ఎమ్. వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.2551/1984, తేది.13.06.1984 ప్రకారం). **హద్దులు : తూర్పు :** పరిమి కృష్ణారావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** శిల్పాస్కర్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్ భూమి, **పడమర :** తస్నీడి సోమయ్య గారి భూమి, **ఉత్తరం :** పరిమి వెంకటరావు మరియు ఇతరుల భూమి.
**ఐటమ్ నెం.2:** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 544/1 లోని ఎకరా 1.20 సెంట్లు లేదా 5808 చ॥గ॥ల విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాట్ శ్రీమతి మద్దుకూరి వెంకట కుమారి, భర్త : ఎమ్. వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.2521/1984, తేది.12.06.1984 ప్రకారం). **హద్దులు : తూర్పు :** పసుమర్తి వెంకయ్య గారి భూమి, **దక్షిణం :** శిల్పాస్కర్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్ భూమి, **పడమర :** శిల్పాస్కర్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్ భూమి, **ఉత్తరం :** శిల్పాస్కర్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్ భూమి.
**ఐటమ్ నెం.3:** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 544/1 లోని ఎకరా 0.22 సెంట్లు లేదా 1064.82 చ॥గ॥ల విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాట్ శ్రీమతి మద్దుకూరి వెంకట కుమారి, భర్త : ఎమ్. వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.2518/1984, తేది.12.06.1984 ప్రకారం). **హద్దులు : తూర్పు :** పసుమర్తి వెంకయ్య గారి భూమి, **దక్షిణం :** పసుమర్తి భూమి యొక్క ప్రైవేట్ దారి, **పడమర :** శిల్పాస్కర్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్ భూమి, **ఉత్తరం :** శిల్పాస్కర్ కెమికల్స్ (ప్రై) లిమిటెడ్ భూమి.
**(పైన తెలిపిన ఆస్తులు (ఐటమ్ నెం.1,2 &3) తేది.05.02.2004న శ్రీమతి మద్దుకూరి వెంకట కుమారి, భర్త : ఎమ్. వెంకటేశ్వరరావు గారి పేరున విశాఖపట్నం లోని డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారు జారీ చేసిన విక్రయ ధృవీకరణ పత్రం ద్వారా పొందబడ్డాయి)**
**మొత్తం విస్తీర్ణం ఎ.2.72 సెంట్లు లేదా 13164.80 చ॥గ॥లు ఒకే లాట్గా విక్రయించబడును.**
**ఆస్తి -2:** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, కడకట్ల ఏరియా, 1వ బ్లాక్, డి.నెం.1-49-1 వద్ద ఆర్.ఎస్.నెం.140/7బి లోని 320 చ॥గ॥లు లేదా 267.55 చ॥మీ॥ల విస్తీర్ణంలో గల నివాస భవనం శ్రీ మద్దుకూరి బాపిరాజు, తండ్రి : ఎమ్. వెంకట కృష్ణారావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.3135/1995, తేది.22.06.1995 ప్రకారం). **హద్దులు : తూర్పు :** కె.ఎస్.ఆర్.సి. రాజు తో గల 6 గజముల వెడల్పు దారి, **దక్షిణం :** ఏరోడ్రోమ్కు పోవు మున్సిపల్ రోడ్డు, **పడమర :** హౌసింగ్ బోర్డు స్థలం, **ఉత్తరం :** కోమూరి శ్రీ రామచంద్ర రాజు గారి స్థలం.
**ఆస్తి -3:** పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 10వ వార్డు, 4వ బ్లాక్, డి.నెం.4-164-16 వద్ద ఎల్.పి.నెం.374/86, ప్లాట్ నెం.17 లోని 361.66 చ॥గ॥లు లేదా 302.33 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీమతి మద్దుకూరి వెంకట కుమారి, భర్త : ఎమ్. వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.363/2001, తేది.03.02.2001 ప్రకారం). **హద్దులు : తూర్పు :** రోడ్డు - 47 అ॥లు, **దక్షిణం :** రిజర్వుడు స్థలం - 70.5 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.13 స్థలం - 45 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.16 స్థలం - 71 అ॥లు.,

తేది: 18-11-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# 20 కి పైగా జిల్లాల్లో యూజర్లకు వీఐ మెరుగైన నెట్వర్క్

**తాడేపల్లిగూడెం నవంబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని 20 కి పైగా జిల్లాల్లో తమ నెట్వర్క్ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వీఐ ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 కి పైగా సైట్లలో సమర్థమంతమైన 900 ఎం హెచ్ జెడ్ స్పెక్ట్రం ను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వీఐ వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారన్నారు. దీనితో పాటు వీఐ గిగానెట్ నెట్వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా ఐదువేలకు పైగా సైట్లలో 2500 ఎం హెచ్ జెడ్ బ్యాండ్ లో నెట్వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా వీఐ తమ స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్ కి పెంచుకుందన్నారు. నెట్వర్క్ మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేసుకోవడం, తమ వినియోగదారులకు వీఐ యొక్క అత్యుత్తమ నెట్వర్క్ అనుభూతిని అందించడం అనే వీఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ విస్తరణ చేపట్టబడిందన్నారు.

# ఈనెల 24వ తేదీన రెడ్డి సేవా సంఘం వన సమారాధన

**పెనుమంట్ర, నవంబర్-18, ప్రభాతవార్త:** మండలంలోని మార్టేరులో ఈనెల 24వ తేదీన (ఆదివారం) పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పంచ గ్రామా పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం మరియు యూత్ సోమవారం ఒక పర్యటనలో తెలిపింది. ఈ వన సమారాధన మార్టేరులోని ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి నగర్ గల కర్రి రామిరెడ్డి సత్యవతి క్రీడా కళ్యాణ మండపం నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సామాజిక వర్గ సోదరులంతా కుటుంబ సమేతంగా హాజరు కావాలని పంచ గ్రామా పంచ గ్రామారెడ్డి సేవా సంఘం కోరింది.






నరసాపురం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఆటల పోటీ నిర్వహించారు. పోటీలను లైబ్రేరియన్ కుమారి పర్యవేక్షించారు. ప్రభాతవార్త నరసాపురం

## చికిత్స పొందుతున్న చంద్ర శేఖర్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే - జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం

చాట్రాయి, నవంబర్ 18, ప్రభాతవార్త : చాట్రాయి మండలం మంకొల్లు గ్రామానికి చెందిన కె.చంద్రశేఖర్ ను దారికాచి దాడి చేయగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు సోమవారం పరామర్శించారు. ఇటీవల మంకొల్లు వద్ద అక్రమ బియ్యం రవాణా చేస్తున్న బుల్లినేని మధు, అతని మేనల్లుడు మురళి వారి అనుచరులు తీవ్రంగా గాయపరిచిన విషయం విధితమే. నీ మేరకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ బాధితులను పరామర్శించి మాట్లాడుతూ టిడిపి గుండాలు అక్రమ వ్యాపారాలకు అలవాటు పడి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమ బియ్యం రవాణా చేసే విషయం ఉన్నతాధికారులకు చంద్రశేఖర్ సమాచారం అందిస్తున్నాడని అనుమానంతో చంపేందుకు కూడా వెనుకాడ కుండా ఇష్టానుసారంగా కొట్టి పడేయటం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ చనిపోయాడని నమ్మకంతోనే దుండగులు వెళ్లిపోయారని దీనిలో ఎటువంటి సందేహం లేదని అని చెప్పారు. ఈ సంఘటన జరిగి ఐదు రోజులు కావస్తున్నా పోలీసులు మాత్రం విచారణలో జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాత్రి పది గంటల సమయంలో



కావాలనే కాటా కోసం రమ్మని చంపేందుకు ప్రయత్నించిన విషయం స్పష్టమవుతోందని దీనిలో పోలీసులు కేసు తార్సారం చేయడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా ఎడిషనల్ ఎస్పీ ని కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. కేసు విచారణ వేగవంతం చేయాలని నిందితులను కఠినంగా చట్టపరంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోతనపల్లి మాజీ సర్పంచ్ కారంగుల శ్రీనివాసరావు(వాసు), రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం



అత్తిలి – నవంబర్ 18( ప్రభాత వార్త ): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ మూర్తి నాయుడు మృతి పట్ల మండల తెలుగు దేశం పార్టీ సంతాపం వ్యక్తం చేసింది. పార్టీ కార్యాలయం వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి , బోడపాటి సూర్యచంద్రరావు , గునా మావుళ్లు తదితరులు సంతాపం తెలిపారు.

## చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

పెనుమంట్ర, నవంబర్–18, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర మండల వివోఏలు వెలుగు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కోడి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 20వతేదీన ఇచ్చిన పిలుపుని జయప్రదం చేయాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ వేధింపులు అరికట్టాలని అన్నారు. బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20వ తేదీన పెద్ద ఎత్తున వివోఏలు కలెక్టరేట్ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే రమ్య, ఎం భాగ్యలక్ష్మి, వివి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వివాదంలో ఉన్న ఇళ్లను పరిష్కరించండి

ప్రభాతవార్త కొయ్యలగూడెం నవంబర్ 18:రాష్ట్రంలో ఉన్న నిరుపేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మండలంలో మంగపతి దేవి పేట, రాజవరం, ఎర్రంపేట గ్రామాలలో గ్రామ పంచాయతీల వద్ద సిపిఐ పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జమ్మి .శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పరిపాలనలో నిరుపేదలకు ఇచ్చిన ఇళ్లల్లో వందకు 30% మాత్రమే ఇల్లు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 70% పేద ప్రజలకు ఇచ్చే ఇళ్ల స్థలాలు ఎక్కువగా కోర్టు గొడవలలో ఉండడం వలన, ఇళ్లు ఇవ్వలేకపోవడం



జరిగిందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రేలా నరసింహారావు, దుగ్గిరాల నారాయణ రావు, చింతలపూడి దుర్గారావు, గుద్దే శ్రీను, వేల్పుల దుర్గరావు, జాక్కు కోటేశ్వరరావు, తేలే దూర్గరావు, అగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి.



అత్తిలి – నవంబర్ 18 ( ప్రభాత వార్త ):విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అత్తిలి శాఖా గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. పుస్తక ప్రదర్శన నిర్వహించారు. రిటైర్డ్ గ్రంథాలయాధికారి గంధం శేష వేంద్రరావు , ఉమా తేజస్విని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఎం. శ్రీదేవి , డి . నాగేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే సహించేది లేదు
### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

టి.నరసాపురం, నవంబరు–18, ప్రభాతవార్త: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అధికారులు ఎవరైనా డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరించారు. టి.నరసాపురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ ప్రసంగించారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరైనా నాయకులు, ఆధికారులకు ఒక్క రూపాయి ఇవ్వకుండా పని చేయించుకోవాలని ఎంపీ సూచించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి నిర్వాసితుల సమస్యలు వివరిస్తానని ఎంపీ పేర్కొన్నారు. సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని రహదారులను అభివృద్ధి చేయడానికి తనకు కొంత సమయం ఇవ్వాలని, వచ్చే ఏడాది నాటికి రహదారులన్ని నూతన శోభ సంతరించుకుంటాయని ఎంపీ తెలిపారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు 3 వేల ఉద్యోగాలు, ఇతర ప్రాంతాల వారికి మరో రెండు వేల మందికి ఉద్యోగాలు వచ్చే వీలుందని ఎంపీ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతేనే ఈ



ప్రాంతంలోని ప్రజలు, యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, రూ .2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా తాను చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, కేంద్ర ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎంపీ సూచించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, చలపతిరావు, జయ వరకుశ్రీరామ్ మూర్తి, ఆచంటసూర్యనారాయణ,శీలం వెంకటేశ్వరరావు, సోంబాబు, కొల్లి రమేష్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడు కథలుగా మంచి విషయాలు

**ప్రభాతవార్త ఏలూరు :**
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "57వ" జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం హేలాపురి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పివి.రమణ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థిని,విద్యార్థులకు "వ్యాసరచన పోటీలు" గ్రంథాలయాల ప్రాముఖ్యత అనే అంశంపై మరియు "డ్రాయింగ్ పోటీలు" జై జవాన్ – జై కిసాన్ అనే అంశంపై పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ కార్యదర్శి శేఖర్ బాబు తెలిపారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి వి. రమణ, ముఖ్యఅతిథులుగా సీనియర్ డ్రాయింగ్ టీచర్ & విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీ నాగేశ్వరరావు, స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ టీచర్ ఎం హరిత, డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణ రావు ,



అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటి సందీప్ కుమార్ , ఉపాధ్యాయులు, జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వివిధ కళాశాలల మరియు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు "వకృత్వం పోటీలు" "డిజిటల్ రీడింగ్ వర్సెస్ బుక్ రీడింగ్" అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు జనరల్ అవేర్నెస్ & జనరల్ నాలెడ్జ్ & కరెంట్ అఫైర్స్ పై "క్విజ్ పోటీలు" సీనియర్ మరియు జూనియర్స్ గా విభజించి నిర్వహించడం జరిగిందన్నారు.

### బెల్ట్ షాపుపై దాడి, వ్యక్తి అరెస్టు



పోదూరు, నవంబర్–18, ప్రభాతవార్త: పోదూరు మండలం వేడంగి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి పెద్దిరాజు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 4 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియ చేశారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమయ పాలన మాసోత్సవాలు

అత్తిలి – నవంబర్ 18 ( ప్రభాత వార్త ):ఈ నెల 16 నుండి డిసెంబరు 15వరకు నిర్వహిస్తున్న సమయపాలన మాసోత్సవాలలో భాగంగా కార్గో సిబ్బంది మేనిఫెస్టు తీసే విషయం లో, లోడింగ్ , అన్లోడింగ్ విషయం లో ఆలస్యం కాకుండా చూసి బస్సు లు సమయానికి వెళ్లేలా చూసి ప్రయాణికుల మన్ననలు పొందాలని తణుకు ఆర్టీసీ డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, కార్గో ఆపరేటర్ లు, హమాలీలు పాల్గొన్నారు.



## మూల్పూరి ఆధ్వర్యంలో గుర్రాలయ్య ఉత్సవాలు

**నూజివీడు, (ముసునూరు) నవంబరు18 ప్రభాతవార్త:** గుర్రాలయ్య,గుర్రాలమ్మ ఉత్సవాలను సోమవారం మండల వైసీపీ అధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు దంపతులు ప్రారంభించారు. ముసునూరు మండలం కొర్లగుంట గ్రామపంచాయతీ శివారు గ్రామం తాళ్లవల్లిలో ప్రతి ఏడాది కొనసాగుతున్న గుర్రాలయ్య, గుర్రాలమ్మ కళ్యాణ మహోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈనెల 21వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగు కొనసాగనున్నట్లు మూల్పూరి వివరించారు. ముసునూరు, కాట్రేనిపాడు, సింహాద్రిపురం , గోపవరం పరిసర గ్రామాల నుంచి భక్తులు ఈ ఉత్సవాలకు హాజరవుతారని వారికి అవసరమైన అన్ని సదుపాయాలు



ఏర్పాటు చేశామన్నారు.

## గ్రంథాలయం లో పాటల పోటీలు

అత్తిలి – నవంబర్ 18 ( ప్రభాత వార్త ): అత్తిలి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పాటల పోటీలు నిర్వహించారు. 6 నుండి 10 తరగతులు చదివే విద్యార్థులు దేశభక్తి గేయాలను పాడారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి శ్రీ తల్లి , రిటైర్డ్ గ్రంథ పాలకుడు గంధం శేష వేంద్రరావు, కె . గాబ్రియేల్ జాన్ , గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు, ఆర్. దాన కృష్ణ, బి. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### ముప్పై ని.షాల్లో రుద్రాభిషేకం చేసే విధానం పై పుస్తకావిష్కరణ



పోదూరు(పాలకొల్లు),నవంబర్–18, ప్రభాతవార్త: పంచారామాలలో ఒకటి అయిన పాలకొల్లు శ్రీ క్షరా రామలింగేశ్వర స్వామి వారి ప్రాంగణంలో ముప్పై నిమిషాలలో శివుడికి రుద్రాభిషేకం 30 నిమిషాలలో చేసే విధానం, 16 సోమవారాల వ్రతం ప్రతి సోమవారం నిత్య పూజ విధానంపై ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమ బృందావన ఆస్పటల్ వారు, వారాహి ఫ్లెక్స్ వారి ఆర్థిక సాయంతో ఈ పుస్తక ముద్ర వేయడం జరిగింది. ఆదివారం ఈ పుస్తక ఆవిష్కరణతో పాటు భక్తులందరికీ కూడా ఉచితంగా ఈ పుస్తకాన్ని పంపిణీ చేయడం జరిగిందని వారాహి ఫ్లెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ గేద్దల లక్ష్మణరావు శనివారం తెలిపారు. ముఖ్య అతిథులుగా పాలకొల్లు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్, అలాగే యూకేసి ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్, రాము గురుస్వామి, కటారి నాగేంద్ర, రవి, నారాయణ, కొల్లు కొండా ప్రసాద్, కొల్లి కొండా ప్రసాద్, భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ హాజరు అయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేవీ డిపో నిర్మాణం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుంది
### ఏలూరు ఎంపీ పుట్టా

**జీలుగుమిల్లి, నవంబర్–18, :**
మండలంలోని వంకావారిగూడెంలో నిర్మించబోయే నేవీ ఆయుధ డిపో నిర్మాణం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందని, ఇది సాకారం అయితే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో మండల టిడిపి అధ్యక్షులు సుంకువల్లి సాయి ఇంటి వద్ద టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంక వారి గూడెం పంచాయతీలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అయితే 4000 వరకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ ఈ ఫ్యాక్టరీ వల్ల నిర్వాసితులవుతున్న ప్రతి ఒక్కరికి భూమికి భూమి, ఇంటికి ఇల్లు ఇచ్చి మెరుగైన పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని చేజార్చుకోవద్దని ఇక్కడ ప్రజలకు ఆయన హితవు పలికారు. ఈ నిర్మాణం వల్ల ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు, ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఆయుధ డిపో నిర్మాణం ఇష్టం లేనివారు



అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదని సూచించారు. ఎన్డీఏ ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉందని, వారి జీవితాలలో ఆనందం తీసుకొచ్చేందుకు ఈ డిపో నిర్మాణం ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్మాణ వేరే చోటుకు తరలిపోతే ఈ అవకాశం మళ్ళీ రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్డ్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, ఉండవల్లి సోమ సుందరం, నాలి శ్రీను, చిర్రి వెంకటేశ్వరరావు, పద్దం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆయాలకు వేతన బకాయిలను చెల్లించాలి

పోడూరు(పెనుగొండ ),నవంబర్–18, ప్రభాతవార్త: గత నాలుగు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో పనిచేసే శానిటరీ వర్కర్స్ (ఆయా)కు నేటికీ వేతనాలు చెల్లించకపోవడంపై సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం పెనుగొండ తహశీల్దార్ ఆఫీస్ వద్ద వెంటనే బకాయిలు చెల్లించాలని కోరుతూ తాహశీల్దార్ బి అనిత కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2024 జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు ఆయాలకు తక్షణం వేతనాలు చెల్లించాలని అన్నారు. ఇందుకోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు పనిచేసే ఆయాలకు కనీస వేతనం రూ.18,000 లు చెల్లించాలని కోరారు. వేతనాలు చెల్లించాలని ఈనెల 14న ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు వినతి




పత్రం సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు షేక్ పాదుషా, సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు పాఠశాల ఆయాలు టి దుర్గ, కే ఏసుమణి, వై సునీత, గెద్దం రమణ, జుత్తిగ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజన కార్మికుల ధర్నా

**పోడూరు (పెనుగొండ ),నవంబర్–18, ప్రభాతవార్త:** మండల కేంద్రం పెనుగొండ తాసిల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 2024 సెప్టెంబరు, అక్టోబర్ నెలలకు కార్మికులకు బకాయి వేతనాలు, మెనూ చార్జీలు వెంటనే చెల్లించాలని కోరుతూ తహశీల్దార్ బి అనిత కుమారికి వినతిపత్రం అందించారు. అనంతరం సిఐటియు నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కార్మికులపై రాజకీయ వేదింపులు పెరిగాయని వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతినెల 1వ తేదీని వేతనాలు చెల్లించాలని, మెనూ చార్జీలు ప్రతినెల 5వ తేదీన చెల్లించాలని కోరారు. ధరల కనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి మెనూ చార్జి రూ 20/– ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డు ఇచ్చి, ఉపాధి భద్రత కల్పించాలన్నారు. పథకంలో పనిచేసే కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాన్ని



ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు జతలు యూనిఫారం ఇవ్వాలని, వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురైన వారికి నష్ట పరిహారంగా రూ.20 లక్షలు చెల్లించాలని అన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, షేక్ పాదుషా, వంట కార్మికులు పాల్గొన్నారు.

## సిసి రహదారులు పనుల ప్రారంభం

పోడూరు(పెనుగొండ),నవంబర్–18, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుగొండ ఐదవ వార్డు నాగుల చెరువులో సీసీ రహదారి నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ శ్యామల సోని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెనుగొండ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సోనీ శాస్త్రి తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సోనీ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, పంచాయతీ పాలక సభ్యులు పి రవి కుమార్, కె. ప్రభాకర్, సి. హెచ్.పూర్ణ చంద్ర శేఖర్, బి. కృష్ణమూర్తి, కుటమి నాయకులు కె. నానాజీ, వి అర్జున్, వి రాము, కంబాల బాబులు, బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### గురుమూర్తిని సన్మానించిన గౌడ సంఘ నేతలు



చాట్రాయి నవంబర్ 18, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమితులైన వీరంకి గురుమూర్తిని ఆదివారం చాట్రాయి మండల గౌడ సంఘ నాయకులు కలిసి ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా తో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చాట్రాయి మండల గౌడ్ సంఘం నేతలు మాట్లాడుతూ రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ నుండి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల గౌడ సంఘం అధ్యక్షులు కృష్ణారావు పాలెం ఎంపీటీసీ చింత గుంట్ల వెంకటేశ్వరరావు, చాట్రాయి గౌడ సంఘ నాయకులు తల్లాడ శ్రీనివాసరావు, మాదాసు చంద్రకళ, పానుగళ్ళ శివ తదితర గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు

## మహిళ సాధికారితతోనే దేశ అభ్యున్నతి
### -8 మంది మహిళ సేవామూర్తులకు సత్కారం

భీమవరం నవంబర్ 18 ప్రభాతవార్త :తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి బాయి పూలే మహిళ సంఘాల స్థాపనతో దేశ వ్యాప్తంగా మహిళాభ్యున్నతికి జీవితం కృషి చేసిన దుర్గాబాయి దేశ్ ముఖ్, భారత దేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ వీర వనిత ఝాన్సి లక్ష్మి బాయి లాంటి వారెందరో భారత దేశ మహిళ లోకానికి యుగాంతం వరకు నిలుస్తారని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అరేటి రాణిరత్నమాల అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చదువురుల సంఘం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాంపురంలోని గాంధీ కస్తూరిబా మహిళ సేవా కేంద్రంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. మంతెన రామలింగరాజు రమాంబ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిహెచ్ ఝాన్సి రాణి మాట్లాడుతూ కుటుంబ సంరక్షణలో కుటుంబ గౌరవం నిలబెట్టడంలో మహిళలే కీలకపాత్ర అని అన్నారు. రిటైర్డ్ లైబ్రేరియన్ డా ఏ నరసింహరాజు, లైబ్రేరియన్ కే శిరీషలు గ్రంథాలయ ప్రాముఖ్యత, మహిళల అభ్యున్నతి సాధికారిత అనే అంశంపై మాట్లాడారు. అరుణదేవి మనో వికాస కేంద్రం డైరెక్టర్ సిహెచ్ అరుణదేవీ, వేంకటేశ్వర బధిర పాఠశాల ఉపాధ్యాయుని అరుణ, వికలాంగుల ఉచిత సేవలందించిన కే ఇందిరా, దివ్య సందేశ సంస్థ అధ్యక్షురాలు ఎండి సరోజినీ, మహిళ సేవా సంఘం అధ్యక్షురాలు రత్నమాల లను చదువురుల సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, వసుద ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్ రాజు, రిటైర్డ్ ఏంఈవో దండు సీతారామరాజు, మానవతా సేవా సంస్థ నిర్వాహకులు ఉద్దరాజు వేంకటపతి రాజు, అల్లు శ్రీనివాస్ లు వరుసుగా సత్కరించారు.

## రక్త కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి :కాలక్టర్ నాగరాణి

భీమవరం నవంబర్ 18 ప్రభాతవార్త : భీమవరంలో అందుబాటులోకి వచ్చిన రక్త కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియుకలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సోమవారం భీమవరం రాయలంలో నూతన రక్త కేంద్రాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ చైర్మన్ డా. శ్రీధర్ రెడ్డి రక్త నిధి కేంద్రంలోని వివిధ విభాగాలను సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం రాయలంలో రక్త కేంద్రానికి ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ ద్వారా సమకూర్చిన నిధులు రూ.2.50 కోట్లతో అవసరమైన మిషనరీ, పరికరాలు తదితరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

# కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

### ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచిన ఘనత ప్రభుత్వానికే దక్కింది: మంత్రి దామోదర రాజనర్సింహ

**కొండాపూర్, నవంబరు 18, ప్రభాతవార్త:** పది సంవత్సరాలుగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశారని, కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు.. అందుకే కనుమరుగైందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేవిధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. సోమవారం మెదక్ జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేశారన్నారు. బంగారు తెలంగాణ అంటూ తన కుటుంబమే బాగుపడిందన్నారు. కాంగ్రెస్ హయాంలో 70 ఏళ్ల కింద కట్టిన ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉన్నాయని, కానీ కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం కనుమరుగై పోయిందన్నారు. కేసీఅర్ పది సంవత్సరాలలో చేయని పని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 11 నెలల్లోనే 6 గ్యారెంటీలను 60 నుండి 70 శాతం పూర్తి చేశామన్నారు. అదేవిధంగా 54 వేల ఉద్యోగాలు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారికి వైద్యం అదేవిధంగా వైఎస్. రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం అమలుకు శ్రీకారం చుట్టారని, దానిని 10 లక్షలకు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, కార్పొరేషన్ చర్మన్ గిరిధర్ రెడ్డి, అత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, నీలం మధు ముదిరాజ్, అనంత కిషన్, కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్‌లో ప్రజాపాలన విజయోత్సవాల సభ

### ఇందిరా మహిళాశక్తి భవనాలకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం వరంగల్‌లో నిర్వహించే వేడుకల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30కు ముఖ్యమంత్రి హన్మకొండ కుడా గ్రౌండ్స్ హెలిపాడ్‌కు చేరుకుంటారు. ముందుగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంలో పాల్గొని ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు. 3 గంటలకు ఆర్ట్స్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేదికకు చేరుకుంటారు. 3:20కు అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ సం దర్శించి.. మహిళా స్వయం సహాయక సంఘాలు, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య సభ్యులతో ముఖాముఖి మాట్లాడుతారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి అక్కడే శంకుస్థాపన చేస్తారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంక్ లింకేజ్ చెక్కులు, బీమా చెక్కులు పంపిణీ చేస్తారు. అనంతరం వేదికపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు.



సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అయ్యప్పస్వాములు

# విప్లవాత్మక నిర్ణయాలు, ఆదర్శ విధానాలకు నాంది ఇందిరాగాంధీ

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** దేశంలో విప్లవాత్మక నిర్ణయాలు, ఆదర్శవంతమైన విధానాలకు ఇందిరాగాంధీ నాంది పలికారని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ మహిళ ప్రధానిగా ఎదిగిన తీరుకు ఆమె ప్రస్థానం నిదర్శ నమని పేర్కొన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంత్రి కొండా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దేశం బ్రిటీష్ పాలనలో ఉన్న సమయంలో చిన్నతనంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు వానర సైన్యాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి ఇందిర అని శ్లాఘించారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఈ దేశ ప్రథమ మహిళా ప్రధానిగా ఆమె సాగించిన రాజకీయ ప్రస్థానం ఆ తరువాత ఎందరికో మహిళలకు ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. నాలుగు పర్యాయాలు దేశ ప్రధానిగా ఇందిర తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాయన్నారు. ఇండియా అంటే ఇందిర ఇందిర అంటే ఇండియా అనేంతగా ఆమె ఖ్యాతి విశ్వవ్యాప్తమైందని తెలిపారు. ఇందిరాగాంధీ ఆశయాల మేరకు మహిళల సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహరహం శ్రమిస్తున్నదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వేల కోట్ల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# నియోజకవర్గంలో పర్యటనకు ఎందుకు అనుమతించరు?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిజెపి ఎంపి డికె అరుణ



మీడియా మాట్లాడుతున్న బిజెపి ఎంపిలు అరుణ, ఈటల రాజేందర్

**కంది, నవంబరు 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలోనే కలెక్టర్‌లపై దాడులు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో పరిస్థితిని అవగతం చేసుకోవచ్చని భారతీయ జనతా పార్టీ ఎంపి డికె అరుణ ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా లగిచెర్లలో పోలీసులు రైతులను అరెస్టు చేసి కంది జైలులో ఉంచడంతో రైతులను పరామర్శించేందుకు సోమవారం సంగారెడ్డి జిల్లా కందిలోని జైలుకు బిజెపి ఎంపిలు డికె అరుణ, ఈటల రాజేందర్ జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డితో కలిసి జైలులోని రైతులతో ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధి లోని లగిచెర్లలో రైతులను అరెస్టు చేసి జైలుకు పంపితే తను రైతు కుటుంబాలను పరామర్శించేందుకు ఈ నెల 13న లగిచెర్లకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనను అరెస్టు చేయించడం తగునా అని ప్రశ్నించారు. నిజానిజాలు బట్టబయలు అయితాయనే భయం తోనే తనను తన నియోజకవర్గంలో పర్యటిం చేందుకు అనుమతించడం లేదని విమర్శిం చారు. మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మాటాడుతూ రైతులు ఫార్మాసిటీకి భూములు వదులుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేసినందుకు సిఎం రైతులను జైలు పాలుచేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందన్నారు. జైలులో ఉన్న రైతుల కుటుంబసభ్యులను కలుసుకుంటామన్నారు.

# అయ్యప్పమాల ధరిస్తే విద్యార్థులకు ప్రవేశం లేదా?

### నాచారం సెయింట్ పీటర్స్ మోడల్ స్కూలు తీరుపై తీవ్రనిరసన

**హైదరాబాద్ (నాచారం), నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాచారంలోని సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వ్యవహరించిన తీరుపై అయ్యప్ప స్వాములు అభ్యంతరం వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా పలువురు బీజేపీ నాయకులు వచ్చి స్కూల్ ముందు నిరసన వ్యక్తం చేసి స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా మాట్లాడారు. స్వామి మాలదరించిన విద్యార్థులను క్లాస్ రూంలోకి అనుమతించక పోవడమేమిటని స్కూల్ ప్రిన్సిపల్‌ను నిలదీశారు. ఈచర్య హిందు సంప్రదాయాలను, భక్తుల హక్కులను కించపరిచేవిధంగా ఉందని అయ్యప్పస్వాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలు సుకున్న నాచారం ఇన్‌స్పెక్టర్ రుత్విక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకు న్నారు. స్కూల్లోకి విద్యార్థులను అనుమతించాలని శాంతియుతంగా వ్యవహరించాలని స్కూల్ సిబ్బందికి సూచించారు. అటూ బిజేపీ, అయ్యప్ప స్వాములను సముదాయించి స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరణ ఇవ్వాలన్నారు. కాగా ఈ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న నిహిత్, భావిక్ రెడ్డి, 7వ తరగతి చదువుతున్న సాయిన్నితిక్‌లు ఇటీవల అయ్యప్ప స్వామి మాల దరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వారిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్కూల్ డ్రెస్ వేసుకోవాలని, షూకూడా దరించాలని హుకూం జారీ చేశారు. దీంతో వారి పేరెంట్స్ స్కూల్‌కు వచ్చి మాట్లాడటంతో ప్రిన్సిపల్ ఒప్పుకొని స్కూల్లోకి అనుమతించారు. సోమవారం స్కూల్‌కు వచ్చిన వీరి ముగ్గురి స్వాములను పిలిపించి షూ ఖచ్చితంగా ధరించాలి, లేదంటే మాల తీసి స్కూల్‌కు రావాలని హెచ్చరించి స్కూల్ ఆవరణలో కూర్చోమని క్లాస్‌లోకి అనుమతినివ్వలేదు. దీంతో వారి పేరెంట్స్‌కు ఈ విషయం తెలియడంతో స్కూల్‌కు చేరుకున్నారు. వారికి మద్దతుగా అయ్యప్పస్వాములు, బీజేపీ నాయకులు చేరుకొని స్కూల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అదికార ప్రతినిధి గోపాల్ గౌడ్, నాయకులు నవీన్‌గౌడ్, రాజిరెడ్డి, చంద్రమౌళి, గోపి, మంజుల వాణి, ఉదయ్ కిరణ్ రెడ్డి, మహేష్, స్వామి యాదవ్, భైరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్కా ప్రకాష్‌తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘటనను ఖండించిన సెంట్రల్ జిల్లా బిజెపి నేతలు**

ఈ ఘటనను బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. మరోసారి పునరా వృతం కాకూడదని హెచ్చరించారు. హిందువుల మనోభావాలను కించపరచడం సరికాదన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# మాజీమంత్రి హరీశ్‌రావుపై పోలీసులకు కాంగ్రెస్ నేత ఫిర్యాదు

### గతంలో ఫోన్‌ట్యాంపింగ్ చేసి వేధించాడు..

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 18, ప్రభాతవార్త:** తన ఫోన్‌ను ట్యాంపింగ్ చేయించారని కాంగ్రెస్ నాయకుడు జూబ్లీహిల్స్ ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేటలో హరీష్‌రావు కేవలం ఫోన్ ట్యాపింగ్ చేయించి కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయించారని సిద్దిపేట కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అకారణంగా తనను వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం తనను బంజారాహిల్స్ పోలీసులు విచారణకు పిలిపించారన్నారు. తాను డీజీపీని కలసి విచారణ చేయాలని కూడా కోరడం జరిగిందన్నారు. గతంలో నాఫోన్‌ను హరీష్‌రావు ట్యాపింగ్ చేయించడమే కాకుండా నీ కుటుంబాన్ని నాశనం చేస్తానని హెచ్చరించాడన్నారు. బీఆర్ఎస్‌లో చేరి హరీష్‌రావుకు సరెండర్ అయితే కేసులు ఉండవని రాధాకిషన్‌రావు బెదిరించాడని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఎవరితో నేనుయఫోన్ మాట్లాడినా వెంటనే వారి ఇంటికి పోలీసు వాహనం వెళ్లేదని, కేవలం బెదిరింపుల ద్వారానే రాజకీయం చేశారని ఆయన విమర్శించారు. తనకు న్యాయం చేయాలని జూబ్లీహిల్స్ ఏసీపీని కలసి విన్నవించానని ఆయన తెలిపాడు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

# దేశంలో కులగణనను గడ్కరీ, మోడీ ఆపలేరు

### హిందూ, ముస్లిం పేరుతో ప్రజలను చీల్చి బిజెపి రాజకీయం

### మహరాష్ట్ర ప్రచారంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క



**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా ఈ దేశంలో ఎవరు అడ్డుపడినా కుల గణన జరిగి తీరుతుంది, కేంద్ర మంత్రి గడ్కరి, ప్రధాని నరేంద్ర మోడీ ఎవరు ఆపలేరు అని తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అన్నారు. మహరాష్ట్ర ఛంద్రపూర్ జిల్లా రాజుర లో మంత్రు లు పొన్నం ప్రభాకర్, సీతక్కలు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా దేశానికి దిశను నిర్దేశించబోతుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. కులగణనపై క్యాబినెట్ లో తీర్మానం చేశాం అని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశాం అని చెప్పారు,. ప్లానింగ్ శాఖ ద్వారా కుల గణన విజయవంతంగా నిర్వహిస్తున్నది ఆయన వివరించారు. ఇప్పటికీ 50 శాతానికి పైగా సర్వే పూర్తయింది అని తెలిపారు. ప్రజలే ముందుకు వచ్చి సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకుంటున్నారు ఆయన తెలిపారు. ఎన్యుమరేటర్స్ ను ఇంటికి ఆహ్వానించి టి, బిస్కట్లు పెట్టి వారి వివరాలు స్వచ్ఛందంగా ఇస్తున్నారని పొన్నం అన్నారు. ప్రజలంతా సహకరిస్తుంటే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు ప్రభాకర్ ఆవేదన చెందారు. మహరాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యం చేసే పార్టీ ఆయన స్ఫోత్కర్షలు చెప్పుకొన్నారు. దేశ ప్రజలను ఐక్యంగా ఉంచేందుకు తన త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ దని ఆయన గతమెంతో గొప్పదని వర్ణించుకున్నారు. స్వతంత్ర పోరాటంలో స్వతంత్ర భారతదేశంలో త్యాగాలు చేసింది కాంగ్రెస్ నేతలే అని గుర్తుచేశారు. రాజుర నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది ఆశాభావం వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలుస్తోంది. రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి కుల గణన చేపడుతోంది. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు సంక్షేమ ఫలాలు అందిస్తాం. అందుకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందజేస్తుంది. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో నేను ప్రతిపాదిస్తే సభ ఏకగ్రీవంగా కులగణన తీర్మానాన్ని ఆమోదించింది. 1.17 కోట్ల కుటుంబాల వివరాలను 87 వేల ఏన్యుమరేటర్లు సేకరిస్తున్నారు. ఒక్కో ఎన్ని మరేటర్ 150 ఇండ్ల వివరాలను సేకరిస్తున్నారు. కుల గణన చేపట్టే వారిని తన్ని తరిమేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అహంకారంతో మాట్లా డుతున్నారు. ప్రజలు ఎవరిని తల్లి తరిమేస్తారో మహారాష్ట్ర ఎన్నికల్లో తేలిపోతుంది. మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో కుల గణన మొదలుపెడితే మోడీ ప్రభుత్వం వణికి పోతుం ది. కుల గణన ప్రజలను చీల్చడానికి కాదు. వాటాగా సంక్షేమ ఫలాలు రిజర్వేషన్లు దక్కని వర్గాల కోసమే ఈ సర్వే. రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు ఈ సర్వే చేస్తున్నాం. కులగణనలతో వనికిపోయిన బిజెపి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. హిందూ ముస్లింల పేరుతో ప్రజలను చీల్చి బిజెపి రాజకీయాలు చేస్తుందని మంత్రి సీతక్క ఆరోపించారు.

# హౌసింగ్, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో చామల, మాగుంట

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో సోమవారం జరిగిన హౌజింగ్, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజయ్యారు. పార్లమెంట్‌కు చెందిన హౌజింగ్ పట్టణ స్థాయిసంఘం చైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దక్షిణభారత దేశంలో పట్టణాలలో మౌళిక వసతుల కల్పనకు కేంద్రంకు ఆయా రాష్ట్రాల నుంచి వస్తున్న ఆదాయానికి అనుగుణంగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పట్టణ వ్యవహారాల అధికారులు, హౌసింగ్ అధికారులు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలలో జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతి స్థాపనకై కృషిచేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాల్గొనాలని తెలంగాణ మేధావులకు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.. తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు 2024ను తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ నారాయణ ముదిరాజ్ ప్రదానం చేశారు. శాలువా, జ్ఞాపిక, పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్య దర్శిగా, పిసిసి కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా సేవలందించారని, సెప్టెం బరు నెల నుంచి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారని డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అన్నారు. శాసనమండి సభ్యులుగా ఆయన పేదల కోసం సమర్థవంతగా పనిచేస్తారని అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే తాటిపై నడిపిస్తూ అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జి.సీతారామరాజు, పీసీసీ కార్యదర్శి సెట్విన్ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బి వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

# రాధాకిషన్‌రావు, భుజంగరావు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న నిందితులు రాధాకిషన్ రావు, భుజంగరావులు దాఖలు చేసి న బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో సోమవారం జరిగిన విచారణ వాయిదా పడింది. తాము సుదీర్ఘ కాలంగా జైల్లో వున్నామని, ఆరోగ్యం కూడా బాగాలేదని, ఆరోగ్య కారణాలతో వెంటనే బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు, భుజంగరావులు వేరు వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. తమ బెయిల్ పిటిషన్ల రద్దు గడువు ముగియడంతో వీరు మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై విచారించిన ధర్మాసనం రాధాకిషన్ రావు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 21న, భుజంగరావు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 28న విచారిస్తామని వెల్లడించింది.

# భూములు కోల్పోయే వారికి నాలుగు రెట్లు పరిహారం

### మహబూబ్‌బాద్ ఎంపి బలరాంనాయక్

**హైదరబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** లగచర్ల ఘటనలను బిఆర్ఎస్ అరాచకంగా చూపిస్తున్నదని భూములు కోల్పోయిన వారికి నాలుగ రెట్లు రెట్టింపు పరిహారం అందిస్తుందని మహబూబ్‌నగర్ ఎంపి బలరామ్ నాయక్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌విలేఖరులతో మాట్లడుతూ గిరిజనుల నుంచి తీసుకునేందుఇ కేవలం 200 ఎకరాలు మాత్రమే అని ఆయన తెలిపారు. అరెస్టు అయిన ఏడుగురికి అసలు భూమి కూడా లేదని వారు రైతులు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎవరికి ఇబ్బంది లేకుండా లగచర్లలో భూసేకరణ చేస్తున్నారని ఆయన తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ లగచర్ల లంగతనం కప్పిపుచ్చుకునేందుకు కెటిఆర్ ఢిల్లీలో ఎస్సీ ఎస్టీ కమీషన్ ముందుకు పోయిండని ఆయన ఆరోపించారు, ముందస్తు ప్రణాళికతతో రాళ్ళు కర్రలు తెప్పించి అధికారులపై దాడులు చేయించారని ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి నిప్పు ముట్టుకొంటే కాలి పోతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ ఎజెండా కేవలం అభివృద్దిని అడ్డుకోవడమే అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. లంబాడీల ద్రోహి కెటిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. అక్కడ కారిడార్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఉద్యోగాలు వస్తాయని భావించి వారికి ఉపాధికల్పించామని అన్నారు. భూములు లేనివారిని కూడా ప్రభుత్వంపై రెచ్చగొట్టేందుకు వినియోగిస్తున్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడొద్దు

### యువతకు టిజిఆర్టీసీ ఎండి సజ్జనార్ హితవు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** అరచేతిలో వైకుంఠం చూపించే ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వలలో పడొద్దని టీజీ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ యువతకు హితవు పలికారు. టక్కుటమార మాటలతో అమాయకులను ఆన్‌లైన్ బెట్టింగ్ కూపంలోని లాగుతున్న మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ ఎంతో మందిని జూదానికి వ్యసనపరులుగా మారుస్తున్న వాళ్లంతా సంఘ విద్రోహక శక్తులేననీ, మాయమాటల్లో పడకండి బంగారు జీవి తాలను నాశనం చేసుకోకండి అని పేర్కొన్నారు.

# రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


### ప్రభుత్వరంగ బ్యాంకుల వృద్ధిలో కీలకపాత్రధారులను విస్మరించటం దుర్మార్గం

### అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు




మహాధర్నాలో నినాదాలు చేస్తున్న అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు తదితరులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 18, ప్రభాత వార్త:** రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైజేషన్స్ పిలుపు మేరకు తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేలాదిమంది రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులతో మహాధర్నా నిర్వహించారు. మహాధర్నాను యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైజే షన్స్ జాతీయ అధ్యక్షుడు ఎస్.ఎం.దేశ్‌పాండే ప్రా రంభించగా బి.ఎస్. రాం బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల వృద్ధిలో కీలక పాత్ర పోషించిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరించటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. పెన్షన్‌ను మూడు దశాబ్దాలుగా నవీ కరణ చేయకపోవటం దారుణ మన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తక్షణమే స్పందించి బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ నవీకరణ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారు చేసే పోరాటాలకు ఏఐబీఈఏ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఎస్.ఎం. దేశ్‌పాండే మాట్లాడుతూ గత ముప్పై యేళ్లుగా పెన్షన్ నవీకరణ జరగకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ఛైర్మన్ ఏ.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.ఎన్.రావు, ఆర్.లక్ష్మణ్‌రావు, ఎన్.ఎస్.ఎన్.రెడ్డి, ఏఐబిఆర్ఎఫ్ కార్యదర్శులు వారణాసి, వి.కృష్ణమూర్తి, టి.బి.ఆర్.ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వి.నారాయణరావు, నేతలు జే.జానకిరాం తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర ఘరానా మోసగాడు అరెస్ట్

### తెలుగు రాష్ట్రాల్లో రెండు వందలకుపైగా కేసులు

### పంజగుట్ట ఎసిపి మోహన్‌కుమార్

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 18, ప్రభాతవార్త:** అంతర్రాష్ట్ర ఘరానా మోసగాడిని అరెస్ట్ చేసినట్లు పంజగుట్ట ఎసిపి మోహన్‌కుమార్ వెల్లడించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఎసిపి తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతికి చెందిన బాలాజీనాయుడు అనే ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ జల్సాలు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడ్డాడు. మోసానికి పాల్పడిన నిందితుడు కొన్నేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో అరెస్టయి జైలుకెళ్లి వచ్చాడు. అలాగే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లోనూ మోసాలకు పాల్పడ్డాడని అన్నారు. ఓఎల్ఎక్స్ ఫ్లాట్‌ఫాంను ఉపయోగించుకుని ప్రత్యేక తరహా మోసాలకు తెరలేపాడు. ఇలాంటి సంఘటనలు మధురానగర్, పంజగుట్ట పోలీసు స్టేషన్‌ల పరిధిలో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో పంజగుట్ట పోలీసులు వలపన్ని నిందితుడు ఇదే తరహా మోసానికి ఎర్రమంజిల్‌లో ప్రయత్నిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అరెస్ట్‌చేసి అతని వద్ద నుండి రెండు సెల్‌ఫోన్‌లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. నేషనల్ సైబర్ పోర్టల్‌లో ఇతనిపై 135 కేసులున్నాయని ఏసీపీ వివరించారు. నగరంలో తాము గుర్తించినవి 19 వరకు కేసులు ఉన్నాయన్నారు.

# విక్టోరియా కెజార్ హెల్విగ్‌కు విశ్వసుందరి కిరీటం



ప్రపంచ సుందరీమణులను వెనక్కి నెట్టి.. 125 మంది పోటీదారులను దాటి మిస్ యూనివర్స్ కిరాటాన్ని అందుకుంది విక్టోరియా కెజార్ హెల్విగ్. మెక్సికోలో జరిగిన పోటీల్లో తన దేశానికి తొలి అందాల కిరీటాన్ని తీసుకొచ్చింది 21 ఏళ్ల అమ్మాయి. "విశ్వసుందరి వేదిక సహానుభూతి (ఎంపతీ)కి చిరునామాగా ఉండాలి. ప్రపంచం ఎదుర్కొంటోన్న సవాళ్లను మార్చడానికి ప్రయత్నించాలి. మనుషులు, జంతువులు... ఎవరైతేనేం గొంతుక లేని వారి స్వరాన్ని వినిపించ గలగాలి అని సమాధానమిచ్చి అటు న్యాయనిర్ణేతల మనసునీ... ఇటు కిరీటాన్నీ గెలుచుకుంది విక్టోరియా. ఈమెది మోడల్ డెన్, ప్రొఫెషనల్ , ఇంకా బ్యూటి ఆంత్రప్రెన్యూర్ కూడా , 'హ్యూమన్ బార్బీ' అని ముద్దుగా పిలుచుకుంటారు. తెల్లని జుట్టుతో రూపురేఖలు అచ్చు బార్బీని పోలి ఉండటమే అందుకు కారణం. ఈ సెప్టెంబరులో 'మిస్ యూనివర్స్ డెన్మార్క్'గా నిలిచి 'మిస్ యూనివర్స్' పోటీలకు అర్హత సాధించింది. మెక్సికో జరిగిన తుదిపోటీలోనూ గెలిచి తన దేశానికి తొలి 'మిస్ యూనివర్స్' కిరీటాన్ని తెచ్చి పెట్టింది. □

# శభాష్ అనిపించుకున్న ఐపిఎస్..



సింధూశర్మ

**కేవలం ఈ ఏడాదిలోనే 4547 కేసులు. వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట. సెల్‌ఫోన్ రికవరీలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం. ఇవే కాదు, మరెన్నో కామారెడ్డిలో సాధ్యమయ్యేలా చేస్తున్నారు. సింధూశర్మ. శాంతిభద్రతల పరిహారణలో శభాష్ అనిపించుకుంటోన్న ఈ ఐపిఎస్ అధికార విజయ ప్రస్థానం తెలుసుకుందాం..**

బాన్సువాడని ఓ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించారు. కేసు నమోదు చేయకుండా కొందరు పెద్దమనుషులు విద్యార్థిని తల్లితండ్రులకు పరిహారం ఇప్పించాలనుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ ఉపాధ్యాయుడితోపాటు మధ్యవర్తిత్వంపై పదకొండు మందిపైనా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఓ వైద్యాధికారి మహిళా వైద్యుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఆ నేరుగా ఎస్పీకి మహిళా ఫిర్యాదు చేస్తే... వారికి అండగా నిలవడమే కాదు, ప్రత్యేకంగా ఓ ఎస్ఐకి ఈ కేసు అప్పగించారు. అధికారిపై చర్యలు తీసుకునేలా చేశారు.

ఇలా ఒకటా రెండా ఎన్నో కేసులు కేవలం ఈ ఏడాదిలోనే 4547 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి రికార్డు నెలకొల్పారు సింధు. రోజూ టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, సిబ్బంది. అప్రమత్నం చేయడం... నెలవారీగా సమీక్షా సమావేశాల ద్వారా వారి పనితీరు అంచనా వేయడం వంటివెన్నో చేస్తున్నారు. దీంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో నిర్దేశిత కోర్టుల్లో శిక్షలు ఆచారవుతున్నాయి. స్థానికంగా ప్రజలను బాధితులకు గురిచేస్తున్న వడ్డీ వ్యాపారుల నుంచి అక్రమంగా తాకట్టు పెట్టుకున్న పట్టాపుస్తకాలు, ఆధార్ కార్డులు, నగలు వగైరా తిరిగి ఇప్పించారు. ఇక్కడి గిరిజనుల్లో కొందరు గంజాయి సాగు తెలిసిన... ఎక్సైజ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అడవులు, గిరిజన తండాల్లో తనిఖీలు జరిగాయి. గంజాయి సాగును నిర్మూలించారు. వరుస దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి వ్యాపార దుకాణాలు, ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కమాండ్ కంట్రోల్ చేసి, వాటికి అనుసంధానం చేశారు. దీనితో నేరాల సంఖ్య తగ్గింది. చరవాణుల రికవరీలో జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలవడానికి సెల్‌పోన్లు పోగొట్టుకున్న వారికోసం జిల్లా ప్రత్యేక కభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇవే కాదు... ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడానికి స్కూలు పిల్లలను సోనర్లను చేశారు. వారితో ఇరుగుపొరుగు వారిలో చైతన్యం తెప్పించారు. అమ్మగా తోటి తల్లుల పరిస్థితి అర్థం చేసుకొని మహిళా సిబ్బంది కోసం వెల్ఫేర్ సెంటర్లకు ఏర్పాటు చేశారు.

**కుటుంబ నేపథ్యం..** సింధూ శర్మది ఖమ్మం సత్యనారాయణపురం. తండ్రి ఉమామహేశ్వర శర్మ మల్కాజిగిరి డీసీపీగా పదవీ విరమణ చేశారు. గుంటూరు జిల్లా పల్లపాడు గ్రామానికి చెందిన తల్లి శాంత విశ్రాంత లెక్చరర్. భర్త శశాంక ఐఎఎస్ అధికారి. ప్రస్తుతం తెలంగాణ ఫ్లాగ్షిప్ ప్రాజెక్ట్స్ కమిషనర్. విద్యార్థినిగా ఉన్నప్పుడు అంతా ఇంజినీరింగ్, మెడిసిన్ అంటుంటే ఆమె మనసు మాత్రం లా వైపు మళ్లింది. దీనితో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీలో న్యాయవిద్య అభ్యసించారు. 2012లో సివిల్స్ రాసి ఐఆర్ఎస్ సాధించారు. 2014లో రెండోసారి ప్రయత్నించి 273వ ర్యాంకుతో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. దీనికోసం ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. సొంతంగానే సిద్ధమయ్యారు. ఏదైనా సాధించాలంటే ఆసక్తి మాత్రమే చాలదు... తగిన కార్యచరణ కావాలంటారీమె. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్నాక స్వీయపరీక్షల ద్వారా తనని తాను అంచనా వేసుకునేవారు. తదనుగుణంగా కార్యచరణలో మార్పులు చేసుకున్నారు. ఇప్పటికీ ఇదే ఉపయోగిస్తున్నా అంటారు సింధు. అందుకే సమీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. కేసులు నమోదు చేయడానికే పరిమితం కాకుండా తక్షణమే చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. ఉదాహరణకు ఉపాధ్యాయ చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించిన కేసుని గంటల వ్యవధిలోనే పరిష్కరించారు. కాబట్టే ప్రజలూ ధైర్యంగా ఫిర్యాదుకు ముందుకొస్తున్నారు.ఇదే కాదు, ఎన్నో సార్లు సమయస్ఫూర్తితో స్పందించి ప్రజలు, ప్రశంసలూ అందుకున్నారు. □

# కరివేప్యాక్!

కూరల్లో కరివేపాకు కనిపించ గానే.. పక్కన పడేస్తుంటారు. కానీ, అనేక ఔషధ గుణాలున్న కరివేపాకు.. ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెడుతుంది. ఆయుర్వేదంలోనూ విరివిగా ఉపయోగపడుతుంది. అయితే.. అందాన్ని మెరుగుపరచడం లోనూ కరివేపాకు ముందుంటుంది. కరివేపాకు ఫేస్ ప్యాక్.. మచ్చలేని, కాంతిమంత మైన చర్మాన్ని అందిస్తుంది. కరివేపాకులో యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, యాంటి మైక్రో బయల్ వంటి గుణాలు పుష్కలం. ఇవి చర్మ ఆరోగ్యా నికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతు న్నారు. చర్మాన్ని మెరిసేలా చేయడంలోనూ సాయపడతాయి. కరివేపాకులో ఉండే ఔషధ గుణాలు.. చర్మానికి తేమను అంది స్తాయి కూడా!



కొన్ని కరివేపాకు లను నీటిలో వేసి ఉడక బెట్టాలి. చల్లా రాక.. మిక్సీలో వేసి పేస్ట్‌లా గ్రైండ్ చేసు కోవాలి. ఈ పేస్ట్‌కు తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులకు ప్యాక్‌లా రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వారంలో రెండుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే.. ముఖం ప్రకాశవంతంగా తయారవుతుంది. కరివేపాకు పేస్ట్‌లో రెండుమూడు నిమ్మరసం చుక్కలు వేసి.. ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. ఆరిన తర్వాత ముఖాన్ని కడిగేసుకుంటే.. చర్మం కాంతిమంతంగా మారుతుంది. కరివేపాకు పేస్ట్‌కు, కొద్దిగా పాలు కలిపి ముఖానికి ప్యాక్ వేసుకున్నా.. మచ్చలు, ముడతలు తగ్గుతాయి. □

# పిల్లల్లో మలబద్ధకం తగ్గాలంటే..

పిల్లల్లో శారీరక శ్రమ బాగా తగ్గిపోయింది. ఎంతసేపూ కదలకుండా ఒకే చోట కూర్చోవడం, గంటల తరబడి గ్యాడ్జెట్లకు అతుక్కుపోవడం వల్ల స్థూలకాయం వంటి సమస్యలే కాదు. మలబద్ధకం కూడా వచ్చే ప్రమాదం ఉందంటు న్నారు నిపుణులు. ప్రస్తుతం చాలామంది చిన్నారుల్లో తలెత్తే ఈ సమస్యకు కారణాలు, వాటి పరిష్కార మార్గాలేంటో తెలుసుకుందాం..

పిల్లల్లో మలబద్ధకం సమస్య రావడానికి కొన్ని కారణాలంటున్నారు నిపుణులు



◆ శారీరక శ్రమ లేకపోవడం/ ఆటలాడకపోవడం/ ఎక్కువసేపు కదలకుండా ఒకే చోటు కూర్చోవడం.. ◆.నీళ్ల సరిగ్గా తాగకపోవడం, ద్రవ పదార్థాలు తీసుకోకపోవడం. ◆ జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం ◆ రాత్రిపూట ఆలస్యంగా తినడం. అర్థరాత్రి వరకు మేల్కోవడం.◆ నిద్రలేమి. 6.జీవక్రియల పనితీరు మందగించడం.

**ఈ చిట్కాలతో మేలు..**◆.ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్ల పిల్లలతో తాగించాలి. రుచి కోసం టీస్పూన్ తేనె, నిమ్మరసం కూడా కలిపి అందించవచ్చు.

◆ రాత్రి నీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడుపునే తినిపించాలి.

◆. రాత్రినీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడు పునే తినిపిం చాలి.

◆.ఇంగువను పేస్ట్‌గా తయారు చేసుకుని పిల్లల బొడ్డు చుట్టూ సవ్యదిశలో రాయాలి. దీనివల్ల వారిలో అజీర్తి సమస్యలేవైనా ఉంటే దూరమవుతాయ!

◆.పచ్చి ఆహార పదార్థాలను పిల్లలు జీర్ణం చేసుకోలేరు. కాబట్టి వారికి ఉడకబెట్టిన, వండిన ఆహార పదార్థాలను అందించాలి. ◆ పిల్లలకు అందించే ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, నూనెల మోతాదును బాగా తగ్గించాలి. ◆ .పిల్లలతో వివిధ రకాల వ్యాయామాలు చేయడంతో పాటు ఆటలాడేలా వారిని ప్రోత్సహించాలి. నడక, పరుగు, జాగింగ్.. వంటివీ మంచివే ◆ .అయితే ఈ చిట్కాలు పాటిస్తున్న పిల్లల్లో మలబద్ధకం సమస్య తగ్గుముఖం పట్టకపోతే.. పిల్లల వైద్య నిపుణులను సంప్రదించి వారికి తగిన చికిత్స అందించడం మంచిది. □



**అందంగా, ఆకర్షణీయంగా కనిపించడానికి అమ్మాయిలు రకరకాల క్రీములు ఎన్నో వాడుతుంటారు.** కానీ, మేనికి అందాన్ని తేవడంలో సహజ పదార్థాలకు మించినవి లేవనడం అతిశయోక్తి లేదు. అలాంటి వాటిలో కోడిగుడ్డు కూడా ఒకటి.చర్మం, శిరోజాల సంరక్షణకు భలేగా పనిచేస్తుంది. గుడ్డులోని తెల్లసొనలో కాస్తంత మొక్కజొన్నపిండి, చిటికెడు పంచదార కలిపి, మెత్తని పేస్టులా తయారుచేసి ముఖానికి రాసుకుంటే సరి. ముఖంపై పెదవి మీద ఉంటే అవాంచిత రోమాలు తొలగిపోతాయి. చర్మం బిగుతుగా తయారై, నల్లమచ్చలనీ తొలగిస్తుంది. దీన్లో ఉండే విటమిన్లు, మల్టీ విటమిన్లు చర్మానికి

# 'ఎగ్' అందానికీ, శిల్పాలకు ..



తేమ నందించి మృదువుగా ఉండేలా చేస్తాయి. కళకు అనర్హం అన్నట్లుగా కోడిగుడ్డు పెంకులతో అనేక కళాఖండాలు తయారు చేస్తున్నారు. మొజాయిక్ ఆర్ట్‌లో రకరకాల జంతువులు, పక్షులు, మొక్కల్లాంటి అందమైన చిత్రాలు, అద్భుతమైన శిల్పాలుగానూ మారుస్తున్నారు. ఇక సూక్ష్మంగా, సున్నితంగా చేసే ఎగ్ కార్వింగ్లనూ సృజనాత్మకంగా తీర్చిదిద్దు తారు కళాకారు లు.




ఏది ఏమైనా గుడ్డు అందానికి అందం ఇవ్వడంతో పాటు, ఆర్ట్ రూపంలో ఆకర్షణీయ రూపాల్లోకీ మారు తోంది. □

# పోషకాలను అందించే నీళ్లు..

ఉదయాన్నే ఓ గ్లాసు గోరు వెచ్చని నీళ్ల తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే, వట్టి నీళ్ల కాకుండా అందులో పండ్లు, మూలికలు, కూరగాయలు లాంటివి వేసిన ఖిఇన్ఫ్యూజ్డ్ఖి నీటిని తాగడం అలా కొంత మంది అమ్మాయిలకు అలవాటు. ఇవి ఆరోగ్యానికి మంచిదే అయినా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటు న్నారు. నిపుణులు.

**జ్ఞాపకశక్తి పెంచే నెయ్యి...** గోరువెచ్చని నీళ్లలో ఓ టీస్పూన్ నెయ్యి వేసుకుని పరగడుపున తీసుకుంటే మెటబలిజం మెరుగుపడు తుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. హార్మోన్ల క్రమం తప్పకుండా అయ్యి, పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తాయి. వయసు పైబడేకొద్దీ మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గిపోతుంటుంది. కాబట్టి, నెయ్యిని రోజూ తీసుకోవడం వల్ల ఎముకలు బల పడతాయి. గుండె ఆరోగ్యం, జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతాయి. అయితే, రోజుకి ఒకటి లేదా రెండు టీస్పూన్ల కంటే ఎక్కువగా తీసుకోవద్దు అంటున్నారు న్యూట్రిషనిస్టులు, నెయ్యిని అధికంగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. అది కూడా ఖాళీ కడుపుతో తీసుకునేట ప్పుడు శరీరం ఎలా ప్రతి స్పందించా గమ నించుకుని కొన సాగు తుంది.



**మెరిపించే మునగ...** మెరిసే చర్మం కోరుకోని ఆడవాళ్లు ఎవరు? అందుకే, మునగాకుని నీళ్లలో వేసుకుని తాగుతుంటారు. ఇందులో ఉండే విటమిన్ ఎ, సి, ఈ, కాల్షియం, పొటాషియంలు చేసే మేలెంతో, మునగ రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలోనూ, గర్భధారణ సమయంలో వచ్చే భావోద్వేగాలను అదుపులో ఉంచడంలోనూ దీని పాత్ర కీలకం. తల్లుల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది. అందుకే, దీన్ని 'పోషకాల గని' అంటారు. అయితే, మునగ నీళ్ల వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందట. ముఖ్యంగా అధిక మొత్తంలో తీసుకుంటే విరేచనాలు, కడుపునొప్పి, వికారం లాంటివి వస్తాయంటున్నారు నిపుణులు.

**బ్యాక్టీరియను అరికట్టే ఉప్పు...** కొంతమంది గోరువెచ్చని నీటిలో కాస్తంత ఉప్పు వేసుకుని తాగుతారు. దీనివల్ల శరీరానికి ఎలక్ట్రోలైట్లు అందాయి నరాల పనితీరు మెరుగుపడుతుంది. ఆ నీటితో పుక్కిలిస్తే, నోట్లో ఉంటే చెడు వాతావరణం నశించి, నోటి ఆరోగ్యమూ బాగుంటుంది. అయితే, రోజుకి 5గ్రాములు (టీస్పూన్) కంటే అధికంగా ఉప్పు తినొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. మోతాదు ఎక్కువైతే వాంతులు, అధిక రక్తపోటు.. లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వీటన్నింటి వల్ల ప్రయోజనాలు, జాగ్రత్తలూ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. □

# అల్లం-వెల్లుల్లి పేస్ట్ పాడవకుండా!

మనం రోజూ చేసుకొనే కూరలు, మాంసహార వంటకాల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయనిదే వాటి తయారీ పూర్తి కాదు. వంటకాలకు రుచిని అందించడంలో దీని తర్వాత ఏదైనా అని చెప్పచ్చు. అలాగని రోజూ దీన్ని తయారుచేసుకోవడం పెద్ద పని. అందుకే ఎక్కువ మొత్తంలో తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు చాలామంది. అయితే ఈ కోరిక ఇది పాడైపోకుండా ఎక్కువ రోజులు ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే అంటున్నారు. నిపుణులు.

- .తేమ తగిలితే ఏ పదార్థమైనా త్వరగా పాడైపోతుంది. అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా అంతే! అందుకే దీని తయారీలో వాడే అల్లం ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని శుభ్రం చేసినా.. పొడిగా తుడివాకే మిక్సీ పట్టుకోవాలి. ఎందుకంటే ఇది ఎక్కువ కాలం మన్నుతుంది.



- అల్లం వెల్లుల్ని పేస్ట్ తయారుచేసుకున్నాక.. ఈ మిశ్రమానికి ఒకటిన్నర టేబుల్ స్పూన్ పొద్దుతిరుగుడు/పల్లీ/ఆలివ్ నూనె, టీస్పూన్ ఉప్పు కలిపి, గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచుకోవాలి. ఇవి సహజసిద్ధమైన ప్రిజర్వేటి పనిచేసి.. అల్లం వెల్లుల్ని పేస్ట్ ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తుంది.
- . అల్లంవెల్లుల్లి పేస్ట్ గాలి చొరబడని జిల్లాక్ బ్యాగ్లో వేసి రిఫ్రిజిరేటర్లో భద్రపరిచినా ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది. అయితే దీనికి ఎలాంటి రంధ్రాలు, లీకేజీలు చూసుకోవడం ముఖ్యం.
- .కొన్నిసార్లు అల్లం వెల్లుల్లి పేస్ట్ పైలేయర్ పసుపు లేదా ఆకుపచ్చ రంగులోకి మారడం గమనిస్తాం. ఇలా మారడం కూడా అది పాడవుతుందనడానికి ఓ సంకేతమే అంటున్నారు నిపుణులు. ఇలా జరగకుండా ఈ పేస్ట్‌లో టీస్పూన్ నిమ్మరసం వేసి.. గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.
- . క్లింగ్ ఫిల్మ్, పార్మెంట్ పేపర్.. వీటికి బయటి వాతావరణంలోని తేమ, జిడ్డుదనాన్ని ఆపే లక్షణాలుంటాయి. అందుకే అల్లం వెల్లుల్లి పేస్ట్ గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకొని.. ఆ గ్లాస్ జార్న క్లింగ్ ఫిల్మ్/పార్మెంట్ పేపర్‌తో మూసేయాలి. ఇది ఈ పేస్ట్ ఎక్కువ కాలం తాజాగా ఉండేందుకు సహాయపడుతుంది. మార్కెట్లో మనం కొనే చాలాపార్కా క్లింగ్ ఫిల్మ్/మెంట్ పేపర్‌తో సీల్ చేసి రావడం మనం చూస్తుంటాం. ఆయా పదార్థాలు ఎక్కువ కాలం తాజాగా ఉండడానికే ఇలా ప్యాక్ చేస్తుంటారు!
- అల్లం వెల్లుల్లి పేస్ట్ చిన్న చిన్న ముద్దల్లా చేసుకోవాలి. వీటిని ఫాయిల్ పేపర్/ఐస్క్యూబ్ ట్రేలో పెట్టి కొన్ని గంటల పాటు ఫ్రీజర్‌లో ఉంచాలి. దీనితో ఈ బాల్స్ గడ్డకట్టుకుపోతాయి. ఇప్పుడు వీటిని గాలి చొరబడని జిల్లాక్ బ్యాగ్లో వేసి.. ఫ్రిజ్లో పెట్టుకోవాలి. ఇలా ఫ్రీజ్ అయిన ఈ బాల్స్ చెం కనీసం మూడు నెలల పాటు నిల్వ ఉంటాయ! కావాలనుకున్నప్పుడు ఒక బాల్ తీసుకొని నేరుగా వంటకాల్లో వేసుకుంటే సరిపోతుంది.
- అల్లం వెల్లుల్లి పేస్ట్ భద్రపరచుకునేలా గాలి చొరబడని గ్లాస్ జార్లో నింపుతాం. ఇప్పుడు ఈ పేస్ట్ పైలేయర్ మునిగేలా వెనిగర్ పోయాలి. ఆపై మూత గట్టిగా బిగించి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఇలా నిల్వ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ కొన్ని నెలల పాటు తాజాగా ఉంటుంది.
- నిల్వ చేయాలనుకున్న అల్లం వెల్లుల్లి పేస్ట్ బేకింగ్ షీట్లపై పరిచి.. 50 సెంటీగ్రేడ్ ఉండే ఉష్ణోగ్రత వద్ద కాసేపు అవెన్‌లో పెట్టాలి. దీనివల్ల అందులో ఉండే తేమ ఆవిరైపోతుంది. ఇప్పుడు దీన్ని గాలి చొరబడని సీసాలో వేసి పేస్ట్ పెట్టుకోవాలి. ఇలా డీహైడ్రేట్ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. □

# కార్తికంలో దానం

మనం ఏ పురాణాన్ని చదివినా మానవతా దృక్పథాలు కనబడతాయి. కార్తీక పురాణములో ఒక కథ ఉంది. కార్తీక మాసంలో ఏ దానము ముఖ్యమో, ఎవరి కి దానము ఇవ్వలేనో చెప్పమని జనకుడు వశిష్టమహర్షిని అడిగాడు.. అన్ని దానాలు మంచివేనంటూ దీపదానము అతిముఖ్యమని శివాలయమునగాని, విశేషంగా దీపదానం చేయటం, దీపాన్ని వెలిగించటం మంచిదని వశిష్ట మహర్షి చెప్పి, ఉదాహరణకు ఒక కథ చెబుతాడు. పూర్వము పాంచాల దేశమును పాలిస్తున్న రాజు సంతానములేక ఎన్నెన్నో యజ్ఞ యాగాదులను చేశారు. అయినా సంతోము కలుగలేదు. ఆయన విసుగు చెంది గోదావరి తీరాన తపస్సుకు కూర్చున్నాడు. పిప్పలాదుడను మునిపుంగవుడొచ్చి ఎందుకు తపస్సు చేస్తున్నావని అడిగాడు. సంతానము కొరకు అవి రాజు చెప్పాడు. ఆ ముని రాజుతో, "ఓయీ! కార్తీక మాసమున శివ సనిధిని శివదేవుని ప్రతికొరకు దీపదానము చేస్తే నీ కోరిక తీరుతుంది. అని చెప్పాడు.అత్యంత భక్తితో శివాలయమున కార్తికమాసమంతా దీపారాధన చేసి, ఆ రాజు భార్య గర్భవతి అయి ఒక కుమారుని కన్నది మనకు కార్తీక పురాణములో కనబడే కథ.

అన్ని దానాలు మంచిమే శివాలయం, వైష్ణవాలయం రెండు పుత్ర స్థలాలే. భేదం లేదు. యజ్ఞయాగాదులు చేసే సంతానం కలుగలేదు.సంతానం కొరకు తపిస్తే, సరైన మార్గదర్శి వచ్చాడు. ఏవిషయం లోనైనా తపన తపస్సు) ముఖ్యం, అది ఉంటేనే ఉద్దేశం నెరవేరుతుంది..దానము చేస్తే శివుడు ప్రతి నొందుతాడు. కోరిన వరాన్ని ఇస్తాడు. చేసే ఆ దానం నిర్లక్ష్యంతో చేయరాదు, భక్తి శ్రద్ధలతో చేయాలి విద్యుచ్ఛక్తి లేని ఆ రోజుల్లో ఊరికి కేంద్రమైన ఆలయం ప్రతి సాయంత్రం దీప కాంతులను దశ దిశల వ్యాపింప చేయాలన్న సద్భావంతో ఆలయంలో దీపాలను వెలిగించాలి అని చెప్పి ఉంటారని అర్థమవుతుంది. అంతేకాదు, ఇంట్లో దీపం కూడా వెలిగించుకోలేని పేదరికంలో మ్రగ్గుతున్న వారికి ఉపకారం చేస్తే దృష్టితో దీప దానం చేయండి, ఇతర దానాలు చేయండి, మీకు మంచి కలుగుతుంది అని ధనవంతులకు వాతవు చెప్పినట్లు తెలుస్తుంది మనం నీతిని గ్రహించి, నేటి పరిస్థితుల్లో ఎవరికి ఏది అవసరమో దాన్ని దానం చేయాలి ఋషుల ఆశయం నెరవేరుతుంది □



ఆధ్యాత్మికం

\- రాచమడుగు శ్రీనివాసులు

# సీతాఫలంతో ఎన్నో లాభాలు..

**ఏ రుతువులో లభించే పండ్లను ఆయా రుతువుల్లో తప్పకుండా తినాలన్న విషయం తెలిసిందే వివిధ కారణాల వల్ల చాలామంది ఈ సూత్రాన్ని అంతగా పాటించరు.** ఆశ్వయుజ, కార్తిక మాసాల్లో సమృద్ధిగా లభించే సీతాఫలం, ఆకుపచ్చగా, తియ్యగా ఉండే ఈ అమృత ఫలం శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది. సీతాఫలంలో క్యాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉంచేందుకు దోహదపడతాయి. ఇందులో విటమిన్ బి6 కూడా ఎక్కువగా ఉంటుంది.



మధుమేహం, ఉన్నవాళ్ల కూడా సీతాఫలాన్ని మొహమాటం లేకుండా తినొచ్చు. దాదాపు ఎక్కువగా ఉండే పదార్థ మధుమేహం వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. సీతాఫలం ఎంతో ఆరోగాన్నిస్తుంది. వాతాన్ని నివారిస్తుంది. కండ్లు, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని అరికడుతుంది. అల్బర్లు, ఎసిడిటీని నివారిస్తుంది. చర్మానికి నునుపుదనాన్ని ఇస్తుంది. మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచుతుంది. ఊబకాయం, క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది.పండ్లను భోజనం తర్వాత కానీ, భోజనంతోపాటు కానీ తినకూడదని పోషకాహార నిపుణుల సూచన. ఉదయం 11, సాయంత్రం 4 గంటల సమయంలో తినాలట, ఒకసారి ఒక రకం పండును తింటే మంచి రసం తీయడం కంటే పండు తింటేనే ఎక్కువ ప్రయోజనం. సీతాఫలాన్ని పండుగనే కాకుండా బాసుంది ఫోర్, ఐస్క్రీం, హల్వా, కేకుల్లో కూడా వాడుకోవచ్చు. □



# లోపించిన వ్యూహం

## మిడిలార్డర్, పేస్ బౌలింగ్‌లో ఫెయిల్యూర్


### భారత్ జట్టును వెంటాడుతున్న సమస్యలు

**ఢిల్లీ:** భారత్ జట్టులో సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా వ్యూహాత్యంగా వ్యవహరించాల్సి న సమయంలో అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోవడంలో వెనుకబడిపోతోంది. ఫలితంగా తరచూఅపజయాలను ఎదుర్కొంటోంది. టీమిండియా దక్షిణాఫ్రికాతో 3-1తో టీ20 సిరీస్ గెలిచింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్ జట్టులో ఎక్కువ మంది యువఆటగాళ్లు ఉన్నారు. అయితే దక్షిణాఫ్రికాలో సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు భారతన వీరిని ఉపయోగించుకుంది. ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఇందులో అద్భుత ప్రదర్శన చేసింది. అయితే సిరీస్ గెలిచిన తర్వాతకూడా కొన్ని సమస్యలు భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మిడిలార్డర్ తో పాటు, పేస్ బౌలింగ్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. మిడిలార్డర్ విషయంలో భారత్ జట్టు మరింత రాణించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాలో భారత్ గెలిచిన మూడు మ్యాచ్‌ల్లోనూ టాప్ ఆర్డర్ ప్రదర్శనే నిర్ణయాత్మకమైంది. తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ సెంచరీ చేయగా, మూడో మ్యాచ్‌లో తిలక్ వర్మ సెంచరీతో హీరోగా నిలిచాడు. నాలుగో మ్యాచ్‌లో సంజు, తిలక్ ఇద్దరూ సెంచరీతో రాణించారు. బ్యాటింగ్‌తో భారత్ విజయాల్లో టాప్ ఆర్డర్ ఆటగాళ్లు నిర్ణయాత్మకంగా నిలిచారు. అయితే భారతన మిడిలార్డర్ ప్రదర్శన నిరాశపరిచింది. బ్యాటింగ్‌లో రింకూ సింగ్, హార్ధిక్ పాండ్యా ఆశించిన మేర రానించలేకపోతున్నారు. ఈ స్థితిలో మిడిలార్డర్ ఆట తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా సిరీస్ గెలిచినప్పుడు బౌలింగ్‌లో ప్రధానంగా స్పిన్నర్ల బలం ఉంది. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. పేస్ లైన్‌లో అర్శదీప్ సింగ్ ఉన్నా కానీ భారత్ జట్టుకు తొలిసారి ఎంపికయిన విజయకుమార్, వైశాఖ్, యశ్‌దయాళ్‌లకు ఆడే అవాకాశం దక్కలేదు. ఖరత్ తదుపరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తో జరగనుంది. ఇందులో భారత్ సీనియర్ ఆటగాళ్లు తిరిగి రానున్నారు. అప్పుడు భారత్ యువ పేసర్లను దూరం పెట్టాల్సి ఉంటుంది. ఇక మిడిలార్డర్‌లో రింకూ సింగ్‌పై టీమిండియా నమ్మకంతో ఉంది. కానీ దక్షిణాఫ్రికాలో మాత్రం మెరవలేకపోయాడు. తిలక్ వర్మ రెండు సెంచరీల ఫామ్‌తో భారత్ రింకూను ఈ ఆటగాడితో భర్తీ చేయవచ్చు. రింకూ సింగ్, తిలక్ వర్మ బ్యాటింగ్‌తో పాటు, స్పిన్నర్లుగా ఉపయెగపడుతున్నారు. అయితే ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, భారత్ తిలక్ వర్మకు మద్దతు నిచ్చి రింకూ సింగ్‌ను జట్టును తొలగించే అవకాశం ఉంది.

## సిఎం ట్రోఫీ ఇండియా ఛాంపియన్‌గా శివాని, రోహన్



**ఢిల్లీ:** సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా రుత్విక, రోహన్ ద్వయం నిలిచింది. ఈ టోర్నమెంట్ డబుల్‌న విభాగంలో తెలంగాణ అమ్మాయా గద్దె రుత్విక శివాని, రోహన్ కపూర్ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో శివాని-రోహన్ జంట అదరగొట్టింది. ఈ టోర్నమెంట్‌లో 21-16,, 19-21, 21-12తో టాప్ సీడ్ అమృత ప్రముదేశ్-అశిత్ సూర్య ద్వయంపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీ దక్కడం విశేషం. మహిళల సింగిల్స్ టైటిల్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ కైవసం చేసుకుంది. గత వారం హైదరాబాద్ వేదికగా జరిగిన ఎన్ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీలోనూ ఈ ఐదు విభాగాలోలన భారత్ ఆటగాళ్లకు విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు లభించాయి. తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గా నిలిచిన శివాని, రోహన్ జంట, ఇప్పుడు సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్ టైటిల్‌ను దక్కించుకోవడం గమనార్హం.



# జపాన్‌పై 3-0తో జయభేరి

## ఎదురు లేని భారత్ హాకీ అమ్మాయిల టీమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ లీగ్‌లో ఎదురు లేని ప్రదర్శనతో దూసుకెళుతోంది. బీహార్‌లో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ మహళల జట్టు 3-0తో జపాన్‌పై ఘన విజయం సాదించింది. భారత్‌తరపున నవనీత్‌కౌర్ 37వ నిముషం, దీపిక కుమారి 47వ నిముషం, 48వ నిముషంలో గోల్స్ నమోదు చేశారు. ఈ పోరులో తొలి క్వార్టర్ నుంచే భారత్ స్ట్రయికర్లు తమ దాడులకు పదును పెట్టడంతో 3 పెనాల్టీ కార్నర్ అవకాశాలు లభించాయి. 8వ నిముషంలో దీపిక తొలి ప్రయత్నాన్ని ప్రత్యర్థి గోల్‌కీపర్ యూ కుడో చాకచక్యంగా అడ్డుకుంది. మిడ్‌ఫీల్డర్లు కెవేటన్ సలీమా టేటీ, నేహా, షర్మలా దేవి రెండో క్వార్టర్‌లో చక్కని సమన్వయంతో ఫార్వర్డ్ లైన్‌కు గోల్స్ అవకాశాలు సృష్టించారు.. కానీ జపాన్ రక్షణ పంక్తి అడ్డుకోగలిగింది. దీంతో దీపికి రెండో ప్రయత్నం కూడా విఫలమైంది. ఎట్టకేలకు మూడో క్వార్టర్‌లో భారత్ ఖాతా తెరచింది. వైస్‌కెప్టెన్ నవ్‌నీత్ కౌర్ రివర్స్ షాట్ కొట్టి ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆఖరి క్వార్టర్ మొదలవగానే దీపికి చెలరేగింది. ప్రత్యర్థి రక్షణ శ్రేణిని ఛేదించుకుని గోల్ పోస్టు లక్ష్యంగా దాడులు చేసింది. ఈ క్రమంలో వరుస పెనాల్టీ కార్నర్లను దీపిక గోల్స్‌గా మలిచి భారత్‌ను గెలిచే స్థితిలో నిలిపింది. చివరి వరకూ ఇదే ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత్ ప్రత్యర్థికి మాత్రం ఒక్క గోల్ కొట్టకుండా ఎక్కడికక్కడ కట్టడి చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో దీపిక దూకుడుకు ప్రత్యర్థి డిఫెండర్ల చేతులెత్తేస్తున్నారు. ఈ టోర్నీలోనే ఆమెది అసాధరాణ ప్రదర్శనగా నిలిచింది. నాకౌట్‌కు ముందే దీపిక 10 గోల్స్ సాధించగా, అందులో 4 ఫీల్డ్ గోల్స్, 5 పెనాల్టీ కార్నర్ గోల్స్ ఉన్నాయ. మరొకటి పెనాల్టీ స్ట్రోక్‌తో చేసింది. ఇక ఆడిన మూడు గెలిచిన భారత్ 15 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలువగా, పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, రజత పతక విజేత చైనా 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

# పాక్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవిచూపింది. టీ20లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో 3-0తో ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన మూడో టీ20లో ఆసీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో బాబర్ అఝమ్ 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, హసీబుల్లా ఖాన్ 24 పరుగులు, షాహిన్ అఫ్రిది 16 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. అరోన్ హార్టీ 3 వికెట్లుతో పాకిస్థాన్ నడ్డి విరచగా, ఆడమ్ జంపా 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్ 2 వికెట్లు, జేవియర్ బార్ట్‌లెట్, నాధన్ ఇల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 3 వికెట్లు కోల్పోయి కేవలం 11.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. మార్కెస్ స్టోయినిస్ 27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 61 పరుగులు చేసి పాక్ బౌలర్లను చీల్చిచెండాడు. జోష్ ఇంగ్లీస్ 24 బంతుల్లో 27 పరుగులు, జేక్ ఫ్రెజర్ 11 బంతుల్లో 18 పరుగులు, టీమ్ డేవిడ్ 3 బంతుల్లో 7 పరుగులు, మాథ్యూ షార్ట్ 4 బంతుల్లో 2 పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, జహాన్‌దాద్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా తొలి రెండు మ్యాచ్‌ల్లో కూడా గెలుపొంది సిరీస్‌ను దక్కించుకోగా, సోమవారం నాటి నామినల్ మ్యాచ్‌లో సైతం పాకిస్థాన్‌ను చిత్తు చిత్తు చేసి పూర్తి ఆధిక్యాన్ని సంపాదించింది.







## రెండో వన్డేలో శ్రీలంక విక్టరీ

### 3 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆధిక్య శ్రీలంక సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 45.1 ఓవర్లలో 209 పరుగులకే ఆలౌట్ అయింది. మార్క్ చాప్‌మన్ 81 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 76 పరుగులు, మిచెల్ హే 62 బంతుల్లో 4 ఫోర్లుతో 49 పరుగులు చేసి రాణించారు. లంకక బౌలర్లలో వాండర్సే, తీక్షణ చెరో 3 వికెట్లు తీయగా, అసిత ఫెర్నాండో 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 210 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు లంకేయులు తీవ్రంగా శ్రమించారు. చివరకు 46 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ మెండీస్ 102 బంతుల్లో 6 ఫోర్లు చేసి 74 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీ చేయగా, మిగిలిన వారిలో ఓపెనర్ నిసాంక 28 రుగులు, అవిష్క ఫెర్నాండో 5 పరుగులు, అలసంక 13 పరుగులు, సమరవిక్రమ 8 పరుగులు, కమిందు 0 పరుగులతో విఫమవడంతో లంక 163 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. 83 బంతుల్లో 47 పరుగులు చేయాల్సి ఉండగా, కుశాల్, మహీశ్ తీక్షణ 44 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27 పరుగులు చేయగా, అభేద్యమైన 8వ వికెట్‌కు అవసరమైన 47 పరుగులు జోడించి జట్టును గెలిపించారు. బ్రాస్‌వెల్ 4 వికెట్లు, సాంట్నర్, ఫిలిప్స్, స్మిత్ తలా ఒక వికెట్ తీశారు. ఈ నెల 19వ తేదీన ఇదే వేదికపై ఆఖరి వన్డే జరగనుంది. కాగా 2012 తర్వాత న్యూజిలాండ్‌పై శ్రీలంక వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి.

# హోండా కార్లపై డిస్కౌంట్ జాతర

**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం హోండాకార్స్ అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి కార్లపై భారీ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ జెడ్ఎక్స్ ట్రిమ్‌పై రూ.1.26 లక్షల వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఎస్ ట్రిమ్ రూ.96,000 తగ్గింపుతో లభిస్తుండగా, అమేజ్ రూ.86,000 తగ్గింపును అందిస్తున్నారు. హోండా సిటీకు సంబంధించిన జెడ్ఎక్స్ ట్రిమ్ రూ.1.07లక్షల తగ్గింపుతో లభిస్తుంది. అయితే ప్రీమియం సెడాన్ యొక్క ఇతర ట్రిమ్‌లు రూ.92,000 వరకు ప్రయోజనాలను అందిస్తాయి. సిటీ ఈ హెచ్ఈవీ కూడా రూ.65,000 వరకు ఇయర్ ఎండ్ తగ్గింపుతో అందుబాటులో ఉంది. భారత దేశంలో హోండాకు సంబంధించిన ఫ్లాగ్షిప్ ఉత్పత్తి అయిన ఎలివేట్ ఎస్‌యూవీ జెడ్ఎక్స్ ట్రిమ్‌పై రూ.86,000 తగ్గింపును అందిస్తుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీకు సంబంధించిన ఎస్‌వీ, వీ, జెడ్ ట్రిమ్స్‌పై రూ.76,000 వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ భారతదేశంలో రూ.7.19 లక్షల నుంచి రూ.9.95 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. హోండా సిటీ రూ.11.82 లక్షల నుండి రూ.16.35 లక్షల



(ఎక్స్ షోరూమ్), సిటీ ఈహెచ్‌వీ రూ.19 లక్షల నుండి రూ.20.55లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులోఉన్నాయి. హోండా ఎలివేట్ ధరలు రూ.11.69 లక్షల నుంచి ప్రారంభమై రూ.16.43 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉన్నాయి. హోండా అమేజ్‌ను భారతదేశంలో పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. బ్రాండ్ ఇటీవలే సబ్ కాంపాక్ట్ సెడాన్‌కు సంబంధించిన కొత్తవెర్షన్ డిజైన్‌స్కెచ్‌లను షేర్ చేసింది. కొత్త అకార్డ్, సివిక్, సిటీవంటి బిగ్ సెడాన్లు హోండా లైనప్‌లను కొత్తఅమేజ్ డిజైన్ తలపించేలా ఉంది. 2024 అమేజ్ ఇంటీరియర్ కూడా సవరించేఅవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కొత్త లేఅవుట్ ఉంటుంది. హోండాఅమేజ్ లేటెస్‌వెర్షన్ కొన్ని నెలల్లోనే భారత దేశంలో లాంచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ఇంకెంతకాలం ఈక్విటీ నష్టాలు?

**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీనష్టాలను చూస్తున్నాయి. గడచిన వారం రోజులుగా స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకులకు లోనయ్యాయి.ఈ క్రమంలో వరుస నష్టాలు దేశీయస్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్లను కుదేలు చేశాయి. ఇప్పుడు చాలా మందిలో ఉన్న అనుమానాలు ఏంటంటే ఇంకెన్నాళ్లు ఈ పతనం కొనసాగుతుంది అనేదే. ఈ యేడాది ప్రారంభం నుంచి సెప్టెంబర్ వరకు మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 20శాతం వరకు భారీ ర్యాలీని చూశాయి. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు నుంచి మార్కెట్లలో తీవ్ర ఒడుదడుకులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మార్కెట్లు ఇటీవలి కాలంలో 10 శాతం మేర కరెక్షన్ చూశాయి. వాస్తవానికి రెండవ త్రైమాసికంలో కార్పొరేట్‌కంపెనీల ఫలితాలు మార్కెట్లను ఇంప్రెస్ చేయలేకపోయాయి. ఇదే క్రమంలో భారతదేశం నుంచి పక్కనే ఉన్న చైనా మార్కెట్లకు విదేశీసంస్థాగత ఇన్వెస్టర్లు తమ డబ్బును తరలించటంతో మార్కెట్లుపతనాన్ని చూస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ట్రంప్ విక్టరీతో డాలర్ సైతం భారీగా బలపడటం మార్కెట్లలో సెంటిమెంట్లను పూర్తిగామార్చేశాయి. గతనెల చివర్లో అంటే సెప్టెంబర్ 29న బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ తన గరిష్ఠస్థాయి నుంచి ఇప్పటివరకు దాదాపు 10 శాతం అంటే 8,553.44 పాయింట్లు కోల్పోయింది. ఇదే క్రమంలో మరో సూచి నిఫ్టీ సైతం 10శాతానికిపైగా కరెక్షన్ చూసింది. ఈ క్రమంలో కొందరు మార్కెట్‌నిపుణులు మాత్రం ఓవర్ వాల్యుయే షన్లే దీనికి కారణంగా చెబుతున్నారు. 2024లో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ల నుంచి 2,413 మిలియన్ డాలర్లను వెనక్కితీసుకోగా, తైవాన్‌మార్కెట్ల నుంచి 14,122 మిలియన్ డాలర్లు, థాయ్‌లాండ్ మార్కెట్లనుంచి 3,606 మిలియన్ డాలర్లు వెనక్కి తీసుకున్నారు. అయితే కొరియన్ మార్కెట్లో 5,965 మిలియన్ డాలర్లు, ఇండోనేషియాలో 2,025 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. ప్రస్తుతం విదేశీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల మొత్తం పెట్టుబడులు భారతీయ మార్కెట్లలో ఏకంగా 12యేళ్ల కనిష్ఠానికి దిగజారాయి. రానున్న కొద్ది రోజుల పాటు ఇదే ధోరణి కొనసాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెలలో మొదటి 15 రోజుల కాలంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏకంగా రూ.22,420 కోట్ల మేర అమ్మకాలు చేపట్టారు. అదే గత నెలలో వీరి అమ్మకాలు రూ.94,017 కోట్లుగా ఉన్నాయి.



# చైనాలో 5.9% తగ్గిన ఇళ్ల ధరలు



**చైనా, నవంబరు 18:** చైనాలో కొత్త ఇళ్ల ధరలు భారీగా తగ్గుతున్నాయి. గతేడాది అక్టోబరు నెలతో పోలిస్తే ఈ సారి గృహాల ధరలు 5.9 శాతం పడిపోయాయి. అంతకుముందు సెప్టెంబరులో ఇది 5.8 శాతం పడిపోయింది. వరుసగా గత 16 నెలల నుంచి కొత్త ఇళ్లధరలు తగ్గుతుండడం విశేషం. 2015 అక్టోబరు నెలతో పోలిస్తే యేడాది ప్రాతిపదికన గత తొమ్మిదేళ్లుగా వీటి ధరలు భారీగా తగ్గిపోతున్నాయి. అయితే చైనా ప్రభుత్వం వీటి ధరలను స్థిరీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఒక నివేదిక ప్రకారం, చైనాలోని ప్రధాన నగరాలతోపాటు టైర్2, టైర్3 పట్టణాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా తగ్గిపోయింది. దాంతో కొత్త ఇళ్ల ధరలు క్షీణిస్తున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో ఇది మారనుంది. రానున్న రోజుల్లో గృహాల ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని 75.9శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇటీవల చేసిన సర్వేలో 70 నగరాల్లో కేవలం మూడింటిలో మాత్రమే అక్టోబరు నెలలో గృహాల ధరలు పెరిగాయి. చైనాలోనే అతిపెద్ద కంపెనీగా పేరున్న రియల్ ఎస్టేట్ సంస్థ ఎవర్‌గ్రాండ్ గ్రూప్ 2021లో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దాని ప్రభావం చైనాపై బలంగానే ఉంది. ఆ సంక్షోభం తర్వాత చైనా ప్రాపర్టీ సెక్టార్‌కు మద్దతుగా కొన్ని విధానాలు ప్రవేశపెట్టింది. ఈ విధానాల ప్రభావం త్వరలోచూడబోతున్నామని ప్రభుత్వం తెలిపింది. రానున్నరోజుల్లో ప్రాపర్టీ మార్కెట్ స్థిరీకరించబడుతుందని ధీమావ్యక్తం చేసింది.


# ఓపెన్‌ఎఐతో పోటీకి సరికొత్త ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ను అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా.. చైనాతో పోటీ పడేందుకు కావలసిన అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని ఓపెన్ఎఐ పిలుపునిచ్చింది. దీనికోసం యూఎస్ దాని మిత్రదేశాలు కలిసి పనిచేయాలని కోరింది. వాషింగ్టన్‌లో జరిగిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన ఓపెన్ ఎఐ కొత్త పాలసీ బ్లూప్రింట్‌లో ఈప్రతిపాదన. ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్‌లో అమెరికా తన అధిక్యాన్ని ఎలా కొనసాగించాలో ఓపెన్ఎఐ వివరించింది. ఇదే జరిగితే ఎస్ మిత్ర దేశాలు లేదా యూదులు గ్లోబల్ నెట్ వర్క్ కూడా పెరుగు తుంది. చైనానుంచి మనదేశాన్ని, మిత్ర దేశాలను రక్షించుకోవడానికి ఎఐ అవశ్యకతను కూడా ఓపెన్ఎఐ ఫ్లోర్. దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి ఎఐఐ అద్భుతమైన అవకాశం అని, ప్రజాస్వామ్య విలువలతో కూడిన ఎఐను అందించడం, ఇంకా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చడం కూడా ఎఐ ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేసింది. ఎఐను అభివృద్ధి చేయడానికి అవసరమైన చిప్పవర్, డేటా సెంటర్ల సరఫరాను విస్తరించేందుకు ఓపెన్ఎఐఐ గతంలో కూడా ప్రయత్నించింది.దీనికోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సామ్ ఆల్ట్మన్ యూఎస్ అధికారులతో సమావేశమైప్రణాళికను రూపొందించారు. ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎఐను అభివృద్ధి చేయడానికి సుముఖతచూపిస్తున్నారు.




# ఐపిఓకు సిఐఇఎల్ హెచ్ఆర్


**ముంబై, నవంబరు 18:** సిఐఇఎల్ హెచ్ఆర్ సర్వీసెస్ కంపెనీ ఐపీవోకు వస్తోంది. వాస్తవానికి ఇదొక హ్యూమన్ రిసోర్సెస్ కంపెనీ. ఈ ఇండస్ట్రీ నుంచి వస్తున్న రెండవ ఐపీవో కావటం దీని ప్రత్యేకత. దీనికి ముందు తొలుత హెచ్ఆర్ సొల్యూషన్ సంస్థ టీమ్‌లీజ్ సర్వీసెస్ మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా మార్కెట్ల నుంచి రూ.450 కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీమ్ లీజ్ కంపెనీ కేవలం రిక్రూట్మెంట్ సేవలను మాత్రమే అందిస్తుంది. అందుబాటులో ఉన్న ఐపీవో ఫైలింగ్స్ సమాచారం ప్రకారం కంపెనీ మొత్తం రూ.450 కోట్లను సమీకరించాలని చూస్తుండగా, ఇందులో దాదాపు రూ.350 కోట్లకు ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని తెలుస్తోంది. మిగిలిన భాగం ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐపీవోకి ముందు కంపెనీ తొలిసారిగా తన వార్షిక ఆదాయం రూ.1000కోట్ల మార్కును దాటడం గమనార్హం. అలాగే దాదాపు నెల కిందట కంపెనీ ముంబైకి చెందిన థామస్ ఎసెస్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కొనుగోలు చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా 3సంస్థలను కొనుగోలుచేయాలని చూస్తున్నట్లు వెల్లడైంది. పాండియరాజన్ కరుప్పసామి, హేమలత రాజన్, ఆదిత్య నారాయణ్ మిశ్రా, సంతోష్ కుమార్ నాయర్, దొరైస్వామి రాజీవ్ కృష్ణన్ కంపెనీ ప్రమోటర్లుగా ఉన్నారు. వాస్తవానికి 2015లో స్థాపించబడిన సిఐఇఎల్ కంపెనీ చెన్నై కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. కేవలం 9 ఏళ్ల కాలంలోనే కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి తన ఐపీవోను ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశ వ్యాప్తంగా 43 నగరాల్లో 92 కార్యాలయాలు ఉన్నాయి. జూన్ 30, 2024 నాటికి వివిధ రంగాల్లోని 3,958 కంపెనీలకు సేవలను అందించింది. కంపెనీ ఆదాయంలో 52 శాతం ప్రస్తుతం టాప్20 మంది కస్టమర్ల నుంచి పొందుతోంది. కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.1.12 కోట్లు, 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.4.14 కోట్ల రుణ చెల్లింపులను కలిగి ఉంది. తన అనుబంధ సంస్థల్లో మిగిలిన వాటాను కొనుగోలు చేయడానికి కంపెనీ 2527 ఆర్థిక సంవత్సరంలో మరో రూ.22 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఇక్రా పేర్కొంది.




# వాణిజ్యం

## ఎన్‌పిఎస్ స్కీమ్ కొత్త రూల్స్

**ముంబై, నవంబరు 18:** కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో భాగమైన వారందరికీ అలర్ట్. ఎన్‌పీఎస్ పథకానికి సంబంధించి కేంద్రం కొత్త రూల్స్ తీసుకొచ్చింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (ఎన్‌పీఎస్ అమలు)రూల్స్ 2021 పరిధిలోని రూల్ 10 కచ్చితంగా పాటించాలని సెంట్రల్ గవర్నమెంట్ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ విభాగం. ఈ ఆదేశాల ప్రకారం నేషనల్ పెన్షన్ సిస్టమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్క కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా పాత పెన్షన్ స్కీమ్ బెనిఫిట్స్ పొందాలంటే సూచించిన పనులను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. పెన్షన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఉద్యోగి రెండు




ఫామ్స్ సబ్మిట్‌చేయాల్సి ఉంటుందని డీఓపీపీడబ్ల్యూ స్పష్టం చేసింది. వాటి గురించి తెలుసుకుందాం. ఈ మేరకు అక్టోబర్ 25, 2024 రోజునే ఆఫీస్ మెమోరండం జారీ చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 2021లోని రూల్10 ప్రకారం, ఎన్‌పీఎస్ పథకంలోకి వచ్చే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో చేరే సమయంలోనే తమకు పెన్షన్ ఏ విధంగా రావాలనేదానిపై ఆప్షన్ ఎంచుకోవాలి. ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ ఎక్స్‌ట్రార్డినరీ పెన్షన్ రూల్స్ కింద పెన్షన్ అందుకునేందుకు ఫామ్1 సబ్మిట్ చేయాలి. విధుల్లో చేరేసమయంలోనే ఫామ్1 సబ్మిట్ చేయడం ద్వారా సర్వీసులో ఉండగ మరణించినా, రిటైర్మెంట్ సమయంలో రావాల్సినబెనిఫిట్స్, పెన్షన్ వస్తుందనిపేర్కొంది. మరోవైపు, కొత్తగా ఉద్యోగంలో చేరిన వారైనా లేదా ఇప్పటికే చాలాకాలంగా విధులు నిర్వర్తిస్తున్న వారైనా నేషనల్‌పెన్షన్‌సిస్టమ్‌లో ఉన్నట్లయితే వారు సైతం ఫామ్ 1 సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ విధుల్లో చేసేటప్పుడు పెన్షన్ బెనిఫిట్స్ ఆప్షన్ ఎంచుకునేందుకు ఈ ఫామ్ 1 అవకాశం కల్పిస్తుంది.ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల వివరాలు సైతం వేరే ఫామ్‌ద్వారా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అందుకు వారు ఫామ్2ను ఎంచుకోవాలి. ఫామ్1తో పాటు కుటుంబ సభ్యుల పేర్లతో ఫామ్ 2 హెడ్ ఆఫీసులో అందించాల్సి ఉంటుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.